ఈనాటి
# తెలుగోడు
PRGI-NO-APTEL/25/A2739
EENAATI TELUGODU... Telugu Daily
https://www.eenaatitelugodu.com
సంపుటి-1 | సంచిక - 98 | మంగళవారం 6 జనవరి 2026 | పేజీలు - 10 | వెల - రూ.. 5
Published From - Vijayawada, Anantapur, Sri Satyasai, Kurnool, Nandyala, Kadapa, Annamayya, Srikakulam, Nellore, chittoor, Tirupati

Ph:8368102842
నాశా క్లినిక్
డా.భానుప్రకాష్ MBBS
సంప్రదించు వేళలు: ఉ.7.30 నుంచి 8.30 వరకు
సా.4 గం.నుంచి రాత్రి.8.30 వరకు
డా.నిహారిక BHMS
సంప్రదించు వేళలు:
ఉ.9 గం. నుంచి సా.5 గం. వరకు
Ph:9704461510
మా మెడికల్స్
ఎమ్మార్వో ఆఫీస్ ఎదురుగా ఓ.డి.చెరువు




## ప్రపంచంలోనే తెలుగుజాతి
# నెంబర్ 1

- తెలుగు రాష్ట్రాల మధ్య విభేదాలు వద్దు..
- ఎన్టీఆర్ వచ్చాకే ఎస్ఎల్బీసీ, ప్రాజెక్టులు ..
- కాళేశ్వరం కట్టినా తాము అడ్డుచెప్పలేదు..
- వృథా జలాలను ఉపయోగిస్తే తప్పేంటి..
- కల్వకుర్తి లిఫ్ట్, ఏఎమ్మార్ ఎత్తిపోతల, నెట్టెంపాడు నేనే పూర్తి చేశా..
- ఆంధ్ర లో పలు లిఫ్ట్ ప్రాజెక్టులు
- ఆంధ్రప్రదేశ్ సిఎం చంద్రబాబు వెల్లడి

**గుంటూరు (తెలుగోడు), జనవరి 5 :**
తెలుగు రాష్ట్రాల మధ్య విద్వేషాలు ఉండకూడదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారు. ప్రపంచంలో తెలుగు జాతి నెంబర్ వన్‌గా ఉండాలని వ్యాఖ్యానించారు. దీనికి తాను కట్టుబడి ఉన్నానని పేర్కొన్నారు. తెలుగు జాతి నెంబర్ వన్‌గా ఉండాలంటే... మనలో ఐకమత్యంగా ఉండాలని చెప్పుకొచ్చారు. తెలుగు ప్రజలకు రెండు రాష్ట్రాలు ఉన్నా... తెలుగే మాతృభాష అని తెలిపారు. రెండు రాష్ట్రాలు కలిసి ఉంటే ఎన్నో సమస్యలకు పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు. ఎన్టీఆర్ సీఎం అయ్యాకే... సాగర్ జలాలను ఉపయోగించుకునేలా ఎస్ఎల్బీసీ, (మిగతా 2లో)

## భారత్‌పై మరోసారి
# ట్రంప్ అక్కసు
### మరిన్ని టారిఫ్‌లు విధిస్తానంటూ బెదిరింపులు



**వాషింగ్టన్ (తెలుగోడు), జనవరి 5 :**
అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి భారత్‌ను టార్గెట్ చేశారు. రష్యాతో భారత్ స్నేహంగా ఉండటాన్ని.. మరీ ముఖ్యంగా చమురు దిగుమతి చేసుకోవటాన్ని ట్రంప్ జీర్ణించుకోలేకపోతున్నారు. ఎలాగైనా రష్యా నుంచి భారత్‌ను దూరం చేయాలని భావిస్తున్నారు. అధిక సుంకాలు విధిస్తామంటూ బెదిరింపులకు దిగుతున్నారు. ఇప్పటికే భారత్‌నుంచి అమెరికాకు దిగుమతి అవుతున్న చాలా వస్తువులపై 50 శాతం టారిఫ్‌లు విధించారు. భారత వ్యాపారాన్ని దెబ్బ తీసేలా దారుణంగా వ్యవహరిస్తున్నారు. మరోసారి భారత్, రష్యా వాణిజ్య (మిగతా 2లో)

## దేవుణ్ని కూడా వదలకపోవడం
# దారుణం
## శబరిమల బంగారం మాయం కేసులో సుప్రీం వ్యాఖ్య



**న్యూ ఢిల్లీ (తెలుగోడు), జనవరి 5 :**
శబరిమల బంగారం తాపడాల కేసులో సోమవారం సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. దేవుడినీ వదిలిపెట్టలేదంటూ ట్రావెన్‌కోర్ దేవస్వమ్ బోర్డు మాజీ సభ్యుడు శంకర్‌దాస్ పిటిషన్‌ను కొట్టివేసింది. కనీసం దేవుడు, ఆలయం జోలికివెళ్లకుండా ఉండాల్సిందని ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ కేసులో శంకర్‌దాస్ కూడా బాధ్యులేనని పేర్కొంది. ప్రముఖ శబరిమల ఆలయంలో బంగారం అదృశ్యం వ్యవహారంపై దర్యాప్తు జరుగుతోంది. 2019లో బంగారం పూత పూసిన రాగి రేకులను ఎలక్ట్రో ప్లేటింగ్ కోసం స్మార్ట్ క్రియేషన్స్ సంస్థకు అప్పగించారని కేరళ హైకోర్టుకు సిట్ వెల్లడించింది. ఆ ప్లేట్ల మొత్తం బరువు 42.100 కేజీలు కాగా (మిగతా 2లో)

## గవర్నర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన
# మంత్రి లోకేష్



**అమరావతి (తెలుగోడు), జనవరి 5 :**
ఆంధ్రప్రదేశ్ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మంచి ఆరోగ్యం ఆరోగ్యంతో మరింత కాలం జీవించాలన్నారు. దేశానికి మరిన్నీ ఏళ్ల పాటు సేవా చేయాలన్నారు. గవర్నర్ జస్టిస్ నజీర్ మరింత కాలం ప్రజా సేవలో కొనసాగాలని ఆకాంక్షించారు. రాజ్యాంగంపై లోతైన అవగాహన, జ్యూడిషియరీలో విశేష అనుభవం ఆయనకు ఉందన్నారు. గవర్నర్ గారి స్థిరమైన నాయకత్వంలో రాష్ట్రంలో సాధికారతతోపాటు ప్రజాస్వామిక సంస్థలు బలోపేతం అవుతాయని మంత్రి నారా లోకేశ్ విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఎక్స్ ఖాతా వేదికగా గవర్నర్‌కు లోకేశ్ జన్మదినం శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రజాస్వామ్యం ఖూనీ



- ఎంపీపీ ఉప ఎన్నికల్లో కూటమి దౌర్జన్యం..
- రాష్ట్రాన్ని ఆటవిక, అరాచక రాజ్యంగా మారుస్తున్నారు..
- ఎన్నికలను ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా బలప్రదర్శన వేదికగా మారుస్తున్నారు..
- వైసీపీ ఎంపీటీసీలను నడిరోడ్డుపైనే అడ్డుకుని దాడులు...
- పోలీసులు కీలుబొమ్మల్లా వ్యవహరిస్తున్నారు..
- వైయస్ జగన్ ఆగ్రహం..

**తాడేపల్లి (తెలుగోడు), జనవరి 5 :**
ఏపీలో జరిగిన ఎంపీపీ ఉప ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం దౌర్జన్యంపై వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పట్టపగలే ప్రజాస్వామ్యం ఖూనీ అయ్యింది. దేశానికి ప్రజాస్వామ్యం గురించి నీతులు చెప్పే చంద్రబాబునాయుడు, రాష్ట్రాన్ని అరాచక, ఆటవిక రాజ్యంగా మార్చినందుకు సమాధానం చెప్పాలి అని డిమాండ్ చేశారు.వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ ట్విట్టర్ వేదికగా..ఃఎంపీపీ ఉప ఎన్నికల్లోనూ కూటమి ప్రభుత్వం దౌర్జన్యం. ఒక చిన్న ఎంపీపీ ఉప ఎన్నికలో కూడా ప్రజాస్వామ్యాన్ని ఇంత దారుణంగా ఖూనీ చేస్తున్న తీరు, ఎన్నికలను ప్రజాస్వామ్య ప్రక్రియకు బదులుగా బలప్రదర్శన వేదికగా మార్చిన చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వపు తీవ్ర దురహంకారాన్ని, ప్రమాదకరమైన స్వభావాన్ని బట్టబయలు చేస్తోంది.ఃఉదయగిరి నియోజకవర్గం, వింజమూరు మండలంలో, ఎంపీపీ ఉప ఎన్నికలో ఓటు వేయడానికి వెళ్తున్న మా వైఎస్సార్సీపీ ఎంపీటీసీలను నడిరోడ్డుపై అడ్డుకోవడమే కాకుండా, వారిపై దాడి (మిగతా 2లో)

## సామాజిక ఆర్థిక అభివృద్ధికి
# మరింత ఊతం

- ఆత్మనిర్భర్ భారత్ దిశగా ఏపీ కీలక మైలురాయి ..
- విశాఖపట్నం రిఫైనరీ అందుబాటులోకి కొత్త రెసిడ్యూ అప్‌గ్రెడేషన్..
- కేంద్రమంత్రి హర్దీపు సింగ్ పరి ట్వీట్‌కు సిఎం చంద్రబాబు రీ ట్వీట్..



**అమరావతి (తెలుగోడు), జనవరి 5 :**
ఆత్మనిర్భర్ భారత్ దిశగా ఏపీ కీలక మైలురాయి సాధించిందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. విశాఖపట్నం రిఫైనరీ ఆధునికీకరణ ప్రాజెక్టు లో కొత్త రెసిడ్యూ అప్‌గ్రెడేషన్ సదుపాయం అందుబాటులోకి వచ్చిందని పేర్కొన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద మూడు రియాక్టర్లలో ఒకటిగా ఏర్పాటు అయిందని వెల్లడించారు. ప్రాంతీయ ఇంధన అవసరాలకు ఇది సమగ్ర పరిష్కారమని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. సామాజిక, ఆర్థిక (మిగతా 2లో)

# ఓఎన్‌జిసి పైపులైన్‌లో గ్యాస్ లీక్

- భారీగా ఎగిసిపడ్డ మంటలు..
- గ్రామస్థులు ప్రాణ భయంతో పరుగులు...
- అప్రమత్తం ఐన అధికారులు..
- మంటలు ఆర్పే పనిలో ఓఎన్జీసీ టెక్నికల్ సిబ్బంది..
- గ్యాస్ లీకేజ్ విషయంపై మంత్రి సుభాష్ ఆరా..
- గత ఏడాది ఆగస్టులోనూ ఇదే గ్రామంలో ఓఎన్జీసీ గ్యాస్ పైప్ లీక్...



**అంబేద్కర్ కోనసీమ (తెలుగోడు), జనవరి 5 :**
మలికిపురం మండలం ఇరుసుమండలో ఓఎన్జీసీ పైపులైన్ నుంచి గ్యాస్ లీకై భారీగా మంటలు ఎగసిపడ్డాయి. గ్యాస్ గాలిలోకి ఎగజిమ్మడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. అది చూసి గ్రామస్థులు ప్రాణ భయంతో పరుగులు తీశారు. అధికారులకు సమాచారం ఇవ్వడంతో మండల తహశీల్దార్ సంఘటనా స్థలానికి చేరుకున్నారు. గ్యాస్ లీక్ అవుతున్న ప్రదేశాన్ని పరిశీలించి వెంటనే ఓఎన్జీసీ అధికారులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న ఓఎన్జీసీ టెక్నికల్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మంటలు ఆర్పే పని మొదలు పెట్టారు. మలికిపురం మండలంలో గ్యాస్ లీకేజ్ విషయంపై మంత్రి సుభాష్ ఆరా తీశారు. జిల్లా కలెక్టర్, కంపెనీ ప్రతినిధులతో మాట్లాడారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా వెంటనే మంటలను అదుపు చేయాలని ఆదేశించారు. గత ఏడాది ఆగస్టులోనూ ఇదే (మిగతా 2లో)

## ఇంటర్ స్టేట్ రూల్స్‌కు వ్యతిరేకంగా
# పోలవరం, నల్లమల్ల

- పోలవరం- నల్లమల్ల సాగర్ ప్రాజెక్టులను వ్యతిరేకిస్తున్నాం...
- స్టేట్ రూల్స్‌కు వ్యతిరేకమని జీఆర్ఎంబీకి లేఖ రాశాం..
- తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి..



**హైదరాబాద్ (తెలుగోడు), జనవరి 5 :**
పోలవరం- నల్లమల్ల సాగర్ ప్రాజెక్టులను తాము అన్ని ఫోరమ్‌లలో వ్యతిరేకిస్తున్నామని తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మాజీ మంత్రి హరీశ్‌రావు చూపిస్తున్న లేఖ ఈ ప్రాజెక్టులకు సంబంధించినది కాదని క్లారిటీ ఇచ్చారు. పోలవరం- నల్లమల్ల ఇంటర్ స్టేట్ రూల్స్‌కు వ్యతిరేకమని జీఆర్ఎంబీకి తామే లేఖ రాశామని ప్రస్తావించారు. తమ అభిప్రాయాన్ని జీఆర్ఎంబీ కూడా సమర్థించిందని గుర్తుచేశారు. సోమవారం అసెంబ్లీ మీడియా పాయింట్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడారు. పోలవరం- నల్లమల్ల ప్రాజెక్టును మహారాష్ట్ర, కర్ణాటక కూడా వ్యతిరేకిస్తున్నాయని తెలిపారు. సుప్రీంకోర్టులో తెలంగాణ వాదనలను బలంగా వినిపించాలని న్యాయవాది అభిషేక్ సింఘ్వీకి సూచించామని పేర్కొన్నారు. ఈ కేసును వచ్చే సోమవారానికి సుప్రీంకోర్టు వాయిదా వేసిందని తెలిపారు. రిట్ పిటిషన్‌లో కాదని.. సూట్ పిటిషన్‌లో రావాలని తమకు సుప్రీంకోర్టు సూచించిందని అన్నారు. ఈ కేసులో స్టే ఇవ్వాలని సుప్రీంకోర్టును వచ్చే (మిగతా 2లో)

# గ్యాస్ లీక్‌పై చంద్రబాబు ఆరా

- తక్షణ చర్యలకు అధికారులకు ఆదేశం..
- మంత్రులు అచ్చెన్నాయుడు, వాసంశెట్టి సుభాష్, అధికారులతో సిఎం ఆరా..
- గ్రామస్తులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా సురక్షిత ప్రాంతాలకు తరలించండి..
- తనకు ఎప్పటికప్పడు సమాచారం అందించాలి.. సిఎం చంద్రబాబు...




**అంబేద్కర్ కోనసీమ (తెలుగోడు), జనవరి 5 :**
అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు నియోజకవర్గం మలికిపురం మండలం ఇరుసుమండలో ఓఎన్జీసీ డ్రిల్ సైట్ నుంచి గ్యాస్ లీకేజీపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆరా తీశారు. ఈ విషయంపై మంత్రులు అచ్చెన్నాయుడు, వాసంశెట్టి సుభాష్, అధికారులతో ముఖ్యమంత్రి మాట్లాడారు. తాము ఇప్పటికే లీకేజీ ఘటనపై స్థానిక అధికారులతో మాట్లాడామని.. సహాయ చర్యలను ముమ్మరం చేయాలని సూచించినట్లు సీఎంకు మంత్రులు వివరించారు. గ్రామస్తులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా చూడాలని... సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. మంటలను వెంటనే అదుపులోకి తెచ్చేలా చూడాలన్నారు. జిల్లా అధికారులు,(మిగతా 2లో)

# భారత్‌పై ట్రంప్ మరోసారి అక్కసు

(మొదటి పేజి (తరువాయి)

ఒప్పందాలపై ఆయన ఫైర్ అయ్యారు. ఈ మేరకు వైట్ హౌస్.. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు సంబంధించిన ఆడియోను సోమవారం మీడియాకు విడుదల చేసింది. ఆ ఆడియోలో ఏముందంటే..' అమెరికాతో భారత్ వాణిజ్య లావాదేవీలు కొనసాగిస్తోంది. భారత్ వాణిజ్య లావాదేవీలపై త్వరలో సుంకాలు పెంచుతా. భారత్ నన్ను సంతోషపెట్టాలని కోరుకుంటోంది. ప్రధాని మోదీ చాలా మంచి వ్యక్తి. నేను సంతోషంగా లేనని ప్రధాని మోదీకి తెలుసు. నన్ను సంతోషపెట్టడం భారత్‌కు చాలా ముఖ్యం' అని చెప్పుకొచ్చారు. కాగా, గతంలో భారత్‌పై అమెరికా 50 శాతం టారిఫ్‌లు విధించింది. ఇందులో 25 శాతం టారిఫ్‌లు కేవలం రష్యాతో ఆయిల్ దిగుమతి చేసుకుంటున్న కారణంగా విధించింది. డొనాల్డ్ ట్రంప్ చెబుతున్న దాని ప్రకారం అమెరికా అత్యధిక టారిఫ్‌లు వేసిన దేశాల్లో భారత్ ముందు వరుసలో ఉంది. రెండు దేశాల మధ్య సంబంధాలు దెబ్బతింటున్న నేపథ్యంలో బైలటెరల్ ట్రేడ్ అగ్రిమెంట్స్ (బీటీఏ) చేసుకోవాలని ఇండియా చూస్తోంది. అతి త్వరలో ఇందుకు సంబంధించిన అప్‌డేట్ వచ్చే అవకాశం ఉంది. భారత్‌పై మరిన్ని టారిఫ్‌లు విధించనున్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు. రష్యా నుండి భారత్ చమురు కొనుగోళ్లు కొనసాగిస్తుండటంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. భారత్‌పై టారిఫ్‌లను మరింత పెంచనున్నట్లు తెలిపారు. ఫ్లోరిడా నుండి వాషింగ్టన్ డిసికి వెళ్లే మార్గంలో ఎయిర్‌ఫోర్స్ వన్ విమానంలో ఆదివారం మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. 'ప్రధాని మోదీ మంచి వ్యక్తి. నేను సంతోషంగా లేనని ఆయనకు తెలుసు. నన్ను సంతోషపెట్టడం ముఖ్యం. రష్యాతో వ్యాపారం కొనసాగిస్తే.. మేము మరిన్ని టారిఫ్‌లను విధిస్తాం' అని పేర్కొన్నారు. ట్రంప్ భారత్‌పై విధించిన టారిఫ్‌ల కారణంగానే భారత్ ఇప్పుడు రష్యన్ చమురు కొనుగోళ్లను గణనీయంగా తగ్గించిందని అమెరికా సెనెటర్ లిండ్సే గ్రాహం పేర్కొన్నారు. ఎయిర్‌ఫోర్స్ వన్‌లో ట్రంప్‌తో పాటు లిండ్సే గ్రాహం కూడా ఉన్నారు. రష్యన్ చమురు కొనుగోలు చేసే దేశాల దిగుమతులపై 500శాతం టారిఫ్‌లు విధించే టారిఫ్ బిల్లు గురించి గ్రాహం వెల్లడించారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించాలంటే, రష్యా భాగస్వామ్యులపై ఒత్తిడి తీసుకురావాలని గ్రాహం పేర్కొన్నారు. ఆంక్షలు రష్యాను తీవ్రంగా దెబ్బతీస్తాయని అన్నారు. రష్యా చమురును కొనుగోలు చేసినందుకే భారత్‌పై అమెరికా 25శాతం సుంకం విధించిందని అన్నారు.

# ఆర్థిక అభివృద్ధికి మరింత ఊతం

(మొదటి పేజి (తరువాయి)

అభివృద్ధికి మరింత ఊతమిస్తోందని తెలిపారు. దేశ ఇంధన భద్రత బలోపేతమే లక్ష్యంగా పని చేస్తోందని వివరించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ దూరదృష్టి, నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. తూర్పు తీర ప్రాంతం ప్రపంచస్థాయి ర్గి÷ల్గ÷నింగ్ హబ్‌గా అవతరించనుందని పేర్కొన్నారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం 'ఎక్స్'వేదికగా కేంద్రమంత్రి హర్దీప్ సింగ్ పూరి పెట్టిన ట్వీట్‌ను రీట్వీట్ పెట్టారు సీఎం చంద్రబాబు.
విశాఖపట్నం ర్గి÷నైరీలో రెసిడ్యూ అప్‌గ్రేడేషన్ ఫెసిలిటీ విజయవంతంగా ప్రారంభమైందని కేంద్రమంత్రి హర్దీప్ సింగ్ పూరి వ్యాఖ్యానించారు. దేశ ఇంధన భద్రత దిశగా భారత్ మరో కీలక మైలురాయి సాధించిందని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని ఈ కీలక మౌలిక వసతి ప్రాజెక్టు ఆత్మనిర్భర్ భారత్‌కు బలమైన అడుగని చెప్పుకొచ్చారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా స్పందించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, సీఎం నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి నాయకత్వంలో ఈ ప్రాజెక్టు అమలు అయిందని వివరించారు. పూర్తిగా దేశీయ సాంకేతికతతో నిర్మితమైన రెసిడ్యూ అప్‌గ్రేడేషన్ ఫెసిలిటీ అత్యాధునిక ఇంజినీరింగ్ అద్భుతమని హర్దీప్ సింగ్ పూరి చెప్పుకొచ్చారు. ప్రపంచంలోనే అత్యంత భారీ ఇంజినీరింగ్ బ్లాక్స్‌లో ఒకటని వెల్లడించారు. రియాక్టర్ల తయారీ, అసెంబ్లింగ్ పూర్తిగా
భారత్‌లోనే జరిగిందని వివరించారు. సంవత్సరానికి 3.55 మిలియన్ మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో పనిచేస్తుందని తెలిపారు. ఆధునిక రెసిడ్యూ హైడ్రోక్రాకింగ్ టెక్నాలజీ ద్వారా 93 శాతం దిగువ స్థాయి చమురును విలువైన ఉత్పత్తులుగా మారుస్తుందని అన్నారు. ప్రతి బ్యారెల్‌ను పూర్తిస్థాయిలో వినియోగించి దేశ అభివృద్ధికి ఇంధనంగా వినియోగించవచ్చని తెలిపారు. తూర్పు తీరాన్ని ప్రపంచ స్థాయి రిఫైనింగ్ హబ్‌గా నిలబెట్టే కీలక ప్రాజెక్టు ఇదని వెల్లడించారు..

# మాతృభాష మన శ్వాస కావాలి

## అమ్మ భాషను మరచిపోవడం సరికాదు
## తెలుగు మహాసభల్లో వెంకయ్యానాయుడు

**గుంటూరు (తెలుగోడు), జనవరి 5 :**

తెలుగు భాష సజీవంగా ఉంచేందుకు ఎంతో మంది కృషి చేశారని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయుడు కొనియాడారు. మనమంతా తెలుగువారమై ఉండికూడా తెలుగు మాట్లాడక పోవడం సరికాదన్నారు. తెలుగు అమ్మ భాషని అన్నారు. గుంటూరులో మూడో తెలుగు మహాసభల్లో ఆయన పాల్గొన్నారు. గొప్పవారంతా తమ మాతృభాషలో చదువుకొనే ఉన్నత స్థానాలకు చేరుకున్నారని వెంకయ్యానాయుడు తెలిపారు. రామాయణ కాలంలోనూ తెలుగు భాష ఉందని ఇటీవల కొన్ని ఆధారాలను గుర్తించారని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయుడు అన్నారు. 'నన్నయ్య, తిక్కన్న, వేమన, కందుకూరి వీరేశలింగం, గురజాడ అప్పారావు, గిడుగు రామ్మూర్తి, ఉన్నవ లక్ష్మీనారాయణ, సురవరం ప్రతాపరెడ్డి, ఎన్టీ రామారావు, రామోజీరావు.. ఇలా చాలా మందిమహనీయులు తెలుగు భాష ఉన్నతి కోసం శ్రమించారు. తెలుగువారు అయ్యుండి తెలుగు మాట్లాడకపోతే ఏదో లోపం ఉన్నట్లే లెక్క. అమ్మ అంటే అంతరాళం నుంచి వస్తుంది. అదే మమ్మీ అంటే నోటి నుంచి మాత్రమే వస్తుంది. మాతృభూమిని, మాతృదేశాన్ని, మాతృమూర్తిని మరచినవారు పరిపూర్ణ మానవుడు కాదు. ఈతరంలో తెలుగు భాష నేర్చుకోవాల్సిన అవసరం లేదని తల్లిదండ్రులు భావిస్తున్నారు. గుడి, బడి, అమ్మ ఒడిలో మాతృభాషనే మాట్లాడాలన్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ కూడా మాతృభాషలోనే చదువుకున్నారు.




మాతృభాషను మరిచిపోతే శ్వాస పోయినట్టే. తెలుగు భాషను కాపాడుకోవాలంటే తెలుగులో మాట్లాడితే చాలు. తెలుగు భాషాభిమానులు, కవులు, రచయితలు, కళాకారులు చేసిన త్యాగాన్ని గుర్తించాలి. ఇతర దేశాల్లో సాంకేతిక విద్య, ఇతర విద్యా కోర్సులు వారి మాతృభాషలోనే ఉంటున్నాయి. మన దేశంలోనూ ప్రధాని మోదీ మాతృభాషలోనే సాంకేతిక కోర్సులు అందుబాటులోకి తీసుకురానున్నారు. స్థానిక ప్రభుత్వాలు కూడా మాతృభాషలోనే ఉత్తర్వులు ఇవ్వాలి. తెలుగు రాష్ట్రాల్లో పరిపాలనా భాషగా తెలుగు అమలు చేయాలి. న్యాయస్థానాల్లో తెలుగు భాషను అమలు చేస్తే చాలా బాగుంటుందని వెంకయ్య నాయుడు తెలిపారు.

# పరకామణిపై హైకోర్టుకు టీటిడి నివేదిక

## అన్నీ పరిశీలించాకే ఉత్తర్వులిస్తామన్న కోర్టు



**అమరావతి (తెలుగోడు), జనవరి 5 :**

తిరుమల శ్రీవారి పరకామణిలో వెంటనే చేపట్టనున్న సంస్కరణల నివేదికను పరిశీలించిన తరవాతనే ఉత్తర్వులు జారీ చేస్తామని ఏపీ హైకోర్టు స్పష్టం చేసింది. పరకామణిలో వెంటనే చేపట్టాల్సిన సంస్కరణలపై ఏపీ హైకోర్టుకు టీటీడీ సోమవారం నివేదిక అందజేసింది. ఈ సందర్భంగా ఏపీ హైకోర్టు పై విధంగా స్పందించింది. ఇక ఈ పరకామణి వ్యవహారంలో కేసుల నమోదు విషయంలో సుప్రీంకోర్టు తీర్పులను పరిశీలించి రావాలని సీఐడీ, ఏసీబీ డీజీలను హైకోర్టు ఆదేశించింది. శ్రీవారి పరకామణిలో హుండీ సీలింగ్, రవాణా, లెక్కింపు విషయంలో తక్షణం చేపట్టనున్న సంస్కరణలపై హైకోర్టుకు టీటీడీ నివేదిక అందజేసింది. ఈ కేసు విచారణను మంగళవారానికి వాయిదా వేసింది.
వైసీపీ ప్రభుత్వ హయాంలో తిరుమల పరకామణిలో నగదు చోరీ వ్యవహారానికి సంబంధించిన వీడియోలు వైరల్ అయినాయి. ఈ వ్యవహారంపై కూటమి ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. అలాంటి వేళ.. ఈ కేసులో కీలకమైన టీటీడీ మాజీ ఎస్‌వీఓ అధికారి.. విచారణకు వస్తూ అనుమానాస్పద రీతిలో మరణించాడు. ఈ వ్యవహారంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఇక పరకామణిలో సంస్కరణలు తీసుకు రావడం కోసం టీటీడీ పటిష్టమైన చర్యలు చేపట్టింది. అందుకు సంబంధించిన నివేదికను హైకోర్టుకు సమర్పించింది. దీనిపై హైకోర్టు పైవిధంగా స్పందించింది.

# ప్రపంచంలోనే తెలుగుజాతి నెంబర్ 1




(మొదటి పేజి (తరువాయి)

ప్రాజెక్టులు తెచ్చారని ప్రస్తావించారు. సోమవారం గుంటూరు జిల్లాలో జరిగిన తెలుగు మహాసభ లో పాల్గొని ప్రసంగించారు సీఎం చంద్రబాబు. కల్వకుర్తి లిఫ్ట్, ఏఎమ్మార్ ఎత్తిపోతల, నెట్టెంపాడు వంటి ప్రాజెక్టులను తాను పూర్తి చేశానని స్పష్టం చేశారు. కృష్ణా డెల్టా మోడరైజేషన్ పేరుతో నీటిని పొదుపు చేసి... ఆ నీటిని తెలంగాణకు కేటాయించి బీమా లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తి చేశామని వెల్లడించారు. గోదావరి నదిపై గుత్ప, అలీసాగర్, దేవాదుల ఎత్తిపోతల వంటి పథకాలను చేపట్టామని వివరించారు. ఆంధ్ర ప్రాంతంలో చాగల్‌నాడు, పుష్కర, తాటిపూడి వంటి లిఫ్ట్ ప్రాజెక్టులు తీసుకువచ్చామని తెలిపారు. పట్టిసీమ ప్రాజెక్టుతో కృష్ణా డెల్టాకు నీరిచ్చామని అన్నారు. విభజన తర్వాత కేంద్ర ప్రభుత్వం పోలవరానికి ప్రత్యేక నిధులు ఇచ్చిందని వివరించారు, ప్రత్యేక చట్టం రూపొందించిందని స్పష్టం చేశారు సీఎం చంద్రబాబు. గతేడాది సుమారు కృష్ణా, గోదావరి నదుల నుంచి 6,282 టీఎంసీల నీరు సముద్రంలోకి వెళ్లాయని ఆవేదన వ్యక్తం చేశారు. గోదావరి నీళ్లు పుష్కలంగా ఉన్నాయని అన్నారు. గోదావరి నీళ్లను తెలంగాణ వాడుకున్నా తాను ఏనాడు అడ్డు చెప్పలేదని స్పష్టం చేశారు. విభజన తర్వాత కాళేశ్వరం ప్రాజెక్టు కట్టినా అభ్యంతరం చెప్పలేదని అన్నారు. ప్రతి ఏడాది గోదావరి నుంచి సముద్రంలోకి మూడువేల టీఎంసీల నీళ్లు వృథాగా పోతున్నాయని చెప్పుకొచ్చారు. కృష్ణా-గోదావరి నదులు అనుసంధానం జరుగుతుందని వెల్లడించారు. ఏపీలోని నదులన్నింటినీ అనుసంధానించాలని సూచించారు. తెలుగు రాష్ట్రాల మధ్య విద్వేషాలు ఉండకూడదని అన్నారు. ఇది రాజకీయ వేదిక కాదు కాబట్టి... అన్ని మాట్లాడటం లేదని అన్నారు..ఐక్యత గురించే తాను మాట్లాడతానని చెప్పుకొచ్చారు. నీటి విషయంలోనైనా, సహకారం విషయంలోనైనా తెలుగువారంతా కలిసి ఉండాలని సీఎం చంద్రబాబు సూచించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ కట్టినప్పుడు తాను అడ్డుపడలేదని అన్నారు. తెలుగు రాష్ట్రాల మధ్య విద్వేషాలు కాదు.. సమైక్యత అవసరమని చెప్పుకొచ్చారు. నీటి విషయంతో పాటు ఇతర అంశాల్లో తెలుగువారు కలిసే ఉండాలని సూచించారు. గంగా-కావేరి కలవాలని.. దేశంలో నీటి సమస్య పూర్తిగా తీరాలని.. అదే తన కోరిక అని చెప్పుకొచ్చారు. గోదావరి-పెన్నా నదుల అనుసంధానం కావాలని అన్నారు. గోదావరి నీటిని తెలంగాణ వాడుకుంటే ఎప్పుడూ అడ్డుచెప్పలేదని వ్యాఖ్యానించారు. కృష్ణా డెల్టా అభివృద్ధి పేరుతో నీటిని తెలంగాణకు అందించామని వివరించారు. ఉమ్మడి రాష్ట్రంలో తన హయాంలో.. తెలంగాణలో ఎన్నో సాగునీటి ప్రాజెక్టులు చేపట్టామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# మద్దతు ధరతో ధాన్యం కొనుగోలు

**38 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు... రైతుల ఖాతాల్లో 9 వేల 300 కోట్ల జమ**

**వైసీపీ దళారీ వ్యవస్థతో రైతులకు అనేక ఇబ్బందులు.. మంత్రి నాదెండ్ల మనోహర్**




**అమరావతి (తెలుగోడు), జనవరి 5 :**

రాష్ట్ర వ్యాప్తంగా ఎవరూ ఊహించని విధంగా ఈరోజు కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో భారీ ఎత్తున ధాన్యం కొనుగోలు జరుగుతోందని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. సోమవారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు అన్నది ఓ చరిత్ర అని చెప్పుకొచ్చారు. రాష్ట్ర చరిత్రలో ఇలాంటిది ఏనాడూ జరగలేదని తెలిపారు. ఈరోజు వరకు రాష్ట్ర వ్యాప్తంగా 38 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని వెల్లడించారు. క్షేత్రస్థాయిలో వైసీపీ ప్రభుత్వం దళారీ వ్యవస్థను పెట్టి రైతులను అనేక ఇబ్బందులు పెట్టిందని ఈరోజుకీ రైతులు చెబుతున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి జగన్మోహన్ రెడ్డి నేర్చుకోవాలని హితవుపలికారు. గత వైసీపీ ప్రభుత్వంలో రైతాంగం సంక్రాంతి, ఉగాది కూడా జరుపుకోలేని పరిస్థితి ఏర్పడిందని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం వచ్చాక అన్ని పండగలను రాష్ట్రంలో రైతులు సంతోషంగా జరుపుకుంటున్నారన్నారు. గతంలో 6 నెలలు, 9 నెలల వరకు రైతులకు పేమెంట్లు చేసేవారు కాదని.. రైతుల ప్రభుత్వం మాదని అబద్దాలు చెప్పుకుంటూ పరిపాలించారని వ్యాఖ్యలు చేశారు. పరిపాలన చేతకాక వ్యవస్థను దుర్మార్గంగా వారి స్వలాభం కోసం ఉపయోగించు కున్నారని మంత్రి నాదెండ్ల మనోహర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ ఖరీఫ్‌లో 9 వేల 300 కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో 24 గంటల్లోపే జమచేశామని చెప్పారు. ఇది ఎవరు ఊహించిన విధంగా చేశామని మంత్రి అన్నారు. క్షేత్రస్థాయిలో రైతులకు ఒక భద్రత ఒక నమ్మకాన్ని కూటమి ప్రభుత్వం కలిగించిందన్నారు. రైతులు ధైర్యంగా ప్రభుత్వానికి ధాన్యాన్ని అమ్ముకోగలం అనే నమ్మకాన్ని కూటమి ప్రభుత్వంలో కల్పించామని తెలిపారు. రైస్ మిల్లర్స్ ఎవరైనా పొరపాట్లు చేస్తే ఖచ్చితంగా వారి పైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి ఎప్పుడైనా ఆరు నెలలలోపు రైతాంగానికి డబ్బులు వేశారా అని ప్రశ్నించారు. ధాన్యం కొనుగోలు చేసి బకాయిలు వదిలేసి వెళ్ళిపోయే వారని విమర్శించారు. జగన్మోహన్ రెడ్డి చేసిన బకాయిలు 16 వందల 74 కోట్ల రూపాయలను కూటమి ప్రభుత్వం వచ్చాక రైతాంగానికి బకాయిలు తీర్చిందని తెలిపారు.

# ప్రజలకు ఆర్థిక భరోసా

**భీమవరం (తెలుగోడు), జనవరి 5 :**

ప్రజారోగ్యానికి ఆర్థిక భరోసానిచ్చి, ఆరోగ్యకరమైన సమాజమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి కందుల దుర్గేశ్ అన్నారు. ఆరోగ్యకోసం పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేస్తున్నామని అన్నారు. సోమవారం నిడదవోలు క్యాంపు కార్యాలయంలో అనారోగ్యం బారిన పడిన 61 మంది బాధితులకు రూ.44,80,458 విలువైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు, ఎల్‌వోసీ పత్రాలు పంపిణీ చేశారు. దీనిలో భాగంగా 57 మందికి రూ.31,80,458 విలువైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు, రూ.3 లక్షల చొప్పున ముగ్గురికి రూ.9 లక్షల ఆర్థిక సాయం, అదే విధంగా రూ. 4 లక్షల విలువైన ఎల్‌వోసీ పత్రాలను అందించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేశ్ మాట్లాడుతూ.. సీఎంఆర్‌ఎఫ్ పేదలకు వరమన్నారు. ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యం అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. నిడదవోలు నియోజకవర్గంలో ఇంతవరకు సీఎం సహాయ నిధి కింద 556 మందికి రూ.4 ,09,17,825 లబ్ధి చేకూర్చామని వెల్లడించారు. పేదరికం, అనారోగ్యం




ఉంటే మనిషి బలహీనపడతాడని, ఇలాంటి సందర్భంలో వారికి కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రభుత్వం అందించిన డబ్బును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆర్థికంగా ఇబ్బందులుండి వైద్యం చేయించుకోలేని స్థితిలో ఉన్నవారికి ప్రభుత్వం తోడుంటుందని భరోసా నిచ్చారు.

# ప్రజాస్వామ్యం ఖూనీ

(మొదటి పేజి (తరువాయి)

దీంతో ఒక మహిళా ఎంపీటీసీ తీవ్రంగా గాయపడ్డారు. ఒక సభ్యుడిని కిడ్నాప్ చేశారు. మరొకరిని పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు. వీటన్నింటి వెనుక ఉన్న ఏకైక ఉద్దేశం, ఆ ఎంపీపీ ఉప ఎన్నికలో వారు ఓటు వేయకుండా ఆపడమే. అలా ఒక భయాందోళన పరిస్థితి సృష్టించి, బల ప్రయోగంతో వారి ఓటు హక్కును అడ్డుకోవడమే. తద్వారా ప్రజల గొంతును అణచి వేసి, ప్రజాస్వామ్య స్ఫూర్తిని పాతరేయడానికి ఒక పథకం ప్రకారం చేసిన ప్రయత్నం ఇది. ఇలాంటి అప్రజాస్వామిక సంఘటనల సమయంలో, పోలీసులు టీడీపీ చేతిలో కీలుబొమ్మల్లా వ్యవహరిస్తూ, అధికార పార్టీకి బహిరంగంగా మద్దతు ఇస్తూ, ప్రజాస్వామ్య ప్రక్రియను కాపాడటంలో విఫలమవుతున్నారుః.
ఃరాయదుర్గం నియోజకవర్గం, బొమ్మనహాల్ మండలంలో కూడా అదే పరిస్థితి చోటు చేసుకుంది. మా వైఎస్సార్సీపీ ఎంపీటీసీలను నిర్బంధించి దూరంగా ఉంచారు. ఇంత జరుగుతున్నా.. పోలీసులు, ఎన్నికల అధికారులు మూగ ప్రేక్షకుల్లా చూస్తూ ఉండిపోయారు. అలా ప్రజాస్వామ్య వ్యతిరేక చర్యలకు బాసటగా నిల్చి, అక్కడ ఎంపీపీ ఉప ఎన్నికను బలవంతంగా పూర్తి చేశారుః.
ఃప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికైన ప్రజా ప్రతినిధులను కిడ్నాప్ చేయడం, వారిపై బహిరంగంగా దాడి చేయడం, పోలీసు వ్యవస్థను దుర్వినియోగం చేయడం.. ఇంకా ఎన్నికల ప్రక్రియను పూర్తిగా తమకు అనుకూలంగా మార్చుకోవడం టీడీపీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వంలో సర్వసాధారణమైపోయింది. దేశానికి ప్రజాస్వామ్యం గురించి నీతులు చెప్పే చంద్రబాబునాయుడు, రాష్ట్రాన్ని అరాచక, ఆటవిక రాజ్యంగా మార్చినందుకు సమాధానం చెప్పాలి. ఒక చిన్న స్థానిక సంస్థ పరోక్ష ఉప ఎన్నికలోనే ప్రజాస్వామ్యం పరిస్థితి ఇలా ఉందంటే, ఈ ప్రభుత్వం ఎంత అధికార దుర్వినియోగం చేస్తోంది.. ఎంత ప్రజాస్వామ్య వ్యతిరేకంగా మారింది.. అన్న విషయాలను తేటతెల్లం చేస్తోందిః అని వ్యాఖ్యానించారు.

# పైప్‌లైన్‌లో గ్యాస్ లీక్

(మొదటి పేజి (తరువాయి)

గ్రామంలో ఓఎన్జీసీ గ్యాస్ పైప్ లీక్ అయ్యింది. ఇక్కడ తరుచూ గ్యాస్ లీక్ అవుతున్న సంఘటనలు జరుగుతుండడంతో గ్రామస్థులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎప్పటికైనా దీని వల్ల తీవ్ర ప్రమాదం జరగొచ్చని, తగిన భద్రతా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. లీకేజీలు కాకుండా చర్యలు తీసుకోవాలని.. లేదంటే గ్రామ ప్రజల ప్రాణాలకు ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్యాస్ లీక్ ఘటనపై మంత్రి అచ్చెన్నాయుడు స్పందించారు. జిల్లా కలెక్టర్, ఎస్పీలతో ఫోన్‌లో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామస్థులను వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని జిల్లా కలెక్టర్‌కి ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం ఓఎన్‌జీసీ సిబ్బంది, ÷ర్ ఇంజన్లతో మంటలు కంట్రోల్ చేస్తున్నారు.

# గ్యాస్ లీక్ పై చంద్రబాబు ఆరా

(మొదటి పేజి (తరువాయి)

ఓఎన్జీసీ ప్రతినిధులతో నిరంతరం సమన్వయం చేసుకోవాలని మంత్రులకు, అధికారులకు సీఎం సూచించారు. పరిస్థితిపై తనకు ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. కాగా.. అంబేద్కర్ కోనసీమ జిల్లా మలికిపురం మండలం ఇరుసుమండలో ఓఎన్జీసీ గ్యాస్ లీకేజ్ అవడంతో పెద్దఎత్తున మంటలు చెలరేగాయి. విషయం తెలిసిన వెంటనే జిల్లా కలెక్టర్ డా.ఆర్.మహేశ్ కుమార్ సంఘటనా స్థలానికి చేరుకుని ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. పరిస్థితిపై అధికారులతో కలిసి సమీక్ష జరిపారు. భద్రతా చర్యలపై అధికారులకు ఆదేశాలు జారీ చేసిన కలెక్టర్.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచనలు చేశారు. అలాగే సహాయక చర్యలు వేగవంతం చేయాలని అధికారులను కలెక్టర్ మహేశ్ కుమార్ ఆదేశించారు.

# పోలవరం, నల్లమల్ల

(మొదటి పేజి (తరువాయి)

సుప్రీంకోర్టును వచ్చే సోమవారం కోరుతామని తెలిపారు. వచ్చే విచారణకు తాను కూడా ప్రత్యక్ష్యంగా హాజరవుతానని స్పష్టం చేశారు. ఒకటి, రెండు రోజుల్లో మరోసారి న్యాయవాదులతో సమావేశం అవుతామని వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే రాయలసీమ ఎత్తిపోతల పథకం నిలిపివేశారని స్పష్టం చేశారు. గతంలో ఈ పథకం ఆగిపోయి ఉంటే బీఆర్ఎస్ ప్రభుత్వం ఎందుకు చెప్పలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. తమ ఒత్తిడి వల్లే ఏపీ ప్రభుత్వం రాయలసీమ ఎత్తిపోతల పథకం పనులు ఆపేసిందని తేల్చిచెప్పారు. బీఆర్ఎస్ హయాంలో కృష్ణ- గోదావరి జలాల్లో తెలివి ఎక్కువ.. పని తక్కువ అని చెప్పుకొచ్చారు. అతి తెలివితో బీఆర్ఎస్ తెలంగాణకు భారీ నష్టం చేసిందని ధ్వజమెత్తారు. కేసీఆర్ హయాంలో పాలమూరు - రంగారెడ్డిని జూరాల నుంచి శ్రీశైలానికి మార్చి, తుమ్మిడిహెట్టి నుంచి మేడిగడ్డకు కాళేశ్వరాన్ని మార్చి భారీ నష్టం చేశారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# దేవుణ్ని కూడా వదలకపోవడం దారుణం

(మొదటి పేజి (తరువాయి)

ఎలక్ట్రోప్లేట్రింగ్ పక్రియ పూర్తయిన తర్వాత వాటిపై ఉండే బంగారంలో కొంత అదృశ్యమైంది. ఈ కేసులో ప్రధాన నిందితుడు ఉన్నికృష్ణన్ పొట్టి దానిని ప్రైవేటుగా మళ్లించాడని ఆరోపించింది. ఎలక్ట్రోప్లేట్రింగ్ అనంతరం ఉన్నికృష్ణన్ తనకు 474.90 గ్రాముల బంగారం ఇచ్చాడని గోవర్ధన్ అనే మరో నిందితుడు తెలియజేసి ఆమేరకు సిట్‌కు ఇప్పటికే బంగారం అప్పగించాడు. ఈ కేసు విచారణలో భాగంగా గతంలో బోర్డు మాజీ సభ్యుడు శంకర్‌దాస్‌పై కేరళ హైకోర్టు తీవ్రవ్యాఖ్యలు చేసింది. నేరపూరిత కుట్ర ఆరోపణల నుంచి తప్పించుకోలేరని మండిపడింది. హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వుల్లో తనకు వ్యతిరేకంగా ఉన్న తీవ్ర వ్యాఖ్యలను తొలగించాలని కోరుతూ తాజాగా అతడు సుప్రీంకోర్టు (÷ూబూస।ప। అనీబీసబి)ను ఆశ్రయించారు. అయితే న్యాయస్థానం ఆ పిటిషన్‌ను తోసిపుచ్చింది. ఇక ఈ కేసులో దర్యాప్తు పూర్తిచేయడానికి సిట్‌కు కేరళ హైకోర్టు మరో ఆరువారాల గడువు ఇచ్చింది. జనవరి 19న ప్రత్యేక దర్యాప్తు బృందం మధ్యంతర నివేదికను న్యాయస్థానానికి సమర్పించనుంది.

# పార్టీ కోసం పనిచేసిన వారికి అవకాశాలు

**అమరావతి (తెలుగోడు), జనవరి 5 :**

జనసేన పార్టీ కోసం పని చేసిన ప్రతి ఒక్కరికీ అవకాశాలు వస్తాయని ఎమ్మెల్సీ, ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి నాగబాబు స్పష్టం చేశారు. సోమవారం రాజధాని అమరావతిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఎన్ఆర్ఐ జనసేన శ్రేణులతో నాగబాబు వర్చువల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగబాబు మాట్లాడుతూ.. గ్రామీణ, ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రత్యేక దృష్టి పెట్టిన గొప్ప నాయకుడు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అని అభివర్ణించారు. ఏపీలో 24వ స్థానంలో ఉన్న పంచాయతీరాజ్ శాఖను పవన్ కల్యాణ్.. మొదటి స్థానంలోకి తీసుకువచ్చారని ప్రశంసించారు. కూటమి కలకాలం కలిసి ఉండాలని ప్రజలు భావిస్తున్నారని తెలిపారు. అందరం కలిసిమెలిసి రాష్ట్రాభివృద్ధి కోసం పని చేద్దామంటూ పార్టీ శ్రేణులకు ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నాగబాబు పిలుపునిచ్చారు.



ఈనాటి తెలుగోడు దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న డిప్యూటీ ఎంపీడీవో శశికళ

## ఈనాటి తెలుగోడు దినపత్రిక క్యాలెండర్లు ఆవిష్కరణ

**యాడికి (తెలుగోడు), జనవరి 5:**
ప్రజల సమస్యలను ప్రతిబింబించేలా వార్తలను ప్రచురిస్తూ ఈనాటి తెలుగోడుః దినపత్రిక మరింతగా ప్రజామన్ననలు పొందాలని డిప్యూటీ ఎంపీడీవో శశికళ తెలిపారు. యాడికి మండల కేంద్రంలోని పంచాయితీ కార్యాలయంలో సోమవారం ఈనాటి తెలుగోడుః దినపత్రిక 2026 సంవత్సరం కాలమానిని (క్యాలెండర్) ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు అధికారులు, ప్రభుత్వం దృష్టికి తీసుకొనిపోయి పరిష్కారానికి కృషి చేస్తున్న ఈనాటి తెలుగోడు దినవృతిక యాజమాన్యానికి, సిబ్బందికి, పాఠకులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజాభిప్రాయాలకు ప్రతి రూపంగా ఈనాటి తెలుగోడు పత్రికలు నిలుస్తోందన్నారు. నిజాలను నిక్కచ్చిగా, నిజాయితీగా ప్రచురిస్తూ ప్రజల పక్షాన నిలుస్తున్నందునే ప్రసార సాధనాలకు సమాజంలో ఇంకా గౌరవం దక్కుతోందని అభిప్రాయవడ్డారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పందు అనురాధ. యాడికి ఇంచార్జ్ ఈవో అరుణ్ కుమార్. సచివాలయ సిబ్బంది శ్రీకాంత్ గౌడ్. ఈనాటి తెలుగోడు దినపత్రిక విలేఖరి షేక్షావలి తదితరులు పాల్గొన్నారు.



2వ ఓపెన్ తైక్వాండో పోటీల్లో సత్తా చాటిన రాయలచెరువు విద్యార్థులు


## 2వ ఓపెన్ తైక్వాండో పోటీల్లో సత్తా చాటినరాయలచెరువు విద్యార్థులు

### శ్రీ తైక్వాండో అకాడమీ మూడవ ఛాంపియన్‌షిప్ విజయం

**యాడికి (తెలుగోడు), జనవరి 5 :**
2వ ఓపెన్ తైక్వాండో పోటీల్లో రాయలచెరువు విద్యార్థులు సత్తా చాటారు. తాడిపత్రి పట్టణంలోని బాలాజీ ఫంక్షన్ హాల్లో ఆదివారం నిర్వహించిన 2వ ఓపెన్ తైక్వాండో పోటీల్లో యాడికి మండలం రాయలచెరువు గ్రామానికి చెందిన శ్రీ తైక్వాండో అకాడమీ క్రీడాకారులు అద్భుతమైన ప్రతిభతో పోటీపడి మూడవ ఛాంపియన్ షిప్ సాధించి జిల్లా స్థాయిలో ఘనత చాటారు. ఈ పోటీల్లో అకాడమీ క్రీడాకారులు వివిధ వయస్సు, బరువు కేటగిరీల్లో పతకాలు సాధించారు. బాలికల విభాగంలో జసితా గోల్డ్ మెడల్, రక్షత గోల్డ్ మెడల్, క్లోజింగ్ సిల్వర్ మెడల్, షాహీద సిల్వర్ మెడల్, ఇనార సిల్వర్ మెడల్, కస్తూరి గోల్డ్ మెడల్, నందు గోల్డ్ మెడల్, జూనియర్ బాలుర విభాగంలో జస్వంత్ సిల్వర్ మెడల్, మనీష్ గోల్డ్ మెడల్, తాజుద్దీన్ గోల్డ్ మెడల్, టాన్విన్ రెడ్డి సిల్వర్ మెడల్ సాధించారు. బాలికల విభాగంలో శరణ్య గోల్డ్ మెడల్, బాలుర విభాగంలో హేమంత్ రెడ్డి సిల్వర్ మెడల్ సాధించారు. ఈ సందర్భంగా స్పోర్ట్స్ తైక్వాండో అసోసియేషన్ ఆఫ్ అనంతపురం జిల్లా కార్యదర్శి సాయి మాట్లాడుతూ రాయలచెరువు క్రీడాకారులు కఠినమైన శిక్షణతో ఈ స్థాయి విజయాలు సాధించడం గర్వకారణమని కొనియాడారు. విజేతలైన క్రీడాకారులను, శిక్షకులను, తల్లిదండ్రులను ఆయన అభినందించారు. భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## మధుసూదన్ రావుకు "ధార్మిక కార్య నిర్వహణ జీవన" పురస్కారం

**అనంతపురం కల్చరల్ (తెలుగోడు), జనవరి 5:**
అనంత బ్రాహ్మణ సేవ సంఘం,అఖిల భారతీయ బ్రాహ్మణ మహాసంఘం శ్రీజ్ఞానపీఠం స్థాపకులు, అధ్యక్షులు, సనాతన పాఠశాలల స్థాపకులు హెచ్.ఓ. మధుసూదన్ రావుకు "ధార్మిక కార్య నిర్వహణ జీవన" పురస్కారాన్ని ప్రదానం చేశారు. వివిధ రంగాలలో విశిష్ట కృషి చేసిన వారికి బిరుదులు కూడా ప్రదానం చేశారు. సనాతన ధర్మ పరిరక్షణలో ఆయన చేసిన నిరంతర కృషికి, యువతను ఆధ్యాత్మికత మరియు నిస్వార్థ సేవ వైపు ప్రేరేపించిన సేవలకు, అలాగే యజ్ఞఉయాగాది కృతువులు, విశేషమైన గోసేవ, అన్నదానము మరియు విస్తృతమైన సేవా కార్యక్రమాలు నిర్వహించినందుకు గుర్తింపుగా ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారం అందజేశారు.



2వ ఓపెన్ తైక్వాండో పోటీల్లో సత్తా చాటిన రాయలచెరువు విద్యార్థులు

## కానిస్టేబుల్ విష్టు భగవాన్‌కు సన్మానం

**యాడికి (తెలుగోడు), జనవరి 5:**
గుంటూరులో జరుగుతున్న 3వ ప్రపంచ తెలుగు మహాసభల్లో చారిత్రక వైభవాన్ని ప్రతిబింబించే పురాతన నాణేలు ప్రదర్శించిన కానిస్టేబుల్ విష్ణు భగవాన్‌ను మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాణేల సేకరణ సంఘం కార్యదర్శిగా ఉంటూ సొసైటీకి తనవంతు సహాహారాన్ని అందిస్తూ భారతీయ చారిత్రక ఆధారాలను పరిరక్షిస్తూ పోలీస్ ఉద్యోగం చేసుకుంటూ పురాతన నాణెముల సేకరణలో దాదాపుగా 23 సంవత్సరాల నుండి చేస్తున్న కృషిని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు అభినందించారు.



కానిస్టేబుల్ విష్ణు భగవాన్‌ను సన్మానిస్తున్న మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు

# ప్రజాసంక్షేమం, అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం

### డిప్యూటీ ఎంపిడిఓ శశికళ..

**యాడికి (తెలుగోడు), జనవరి 5:**
ప్రజాసంక్షమం అభివృద్దే లక్ష్యంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షమ పథకాలను అమలు చేస్తున్నాయని వాటిని సద్వినియోగం చేసుకుని అభివృద్ధి సాధించాలని డిప్యూటీ ఎంపిడిఓ శశికళ పిలుపునిచ్చారు. అభివృద్ధిని ఆకాంక్షస్తూ ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న పథకాలు వాటి అమలు కోసం ప్రజలతో చర్చించటంలో భాగంగా సోమవారం మండలంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో అధికారులు గ్రామసభ నిర్వహించారు. గ్రామసభలో డిప్యూటీ ఎంపిడిఓ శశికళ మాట్లాడుతూ గ్రామాల్లో చెత్త సేకరణ స్వచ్చరథం నిర్వాహణ, ఘన వ్యర్థాల సంపద సృష్టి కేంద్రం పూర్తిస్థాయి వినియోగం, ప్రత్యేక పరిశుద్ధ్య కార్యక్రమాల నిర్వాహణ, గ్రామ పంచాయతీలను చెత్త రహిత పంచాయతీలుగా ప్రకటించుకోవటం, బహిరంగ మల విసర్జన రహిత ఆదర్శ గ్రామంగా ప్రకటన, దృవీకరణ ప్రక్రియ, డ్రోన్ సర్వే ఆస్థి హక్కుల పత్రాల జారీ, గ్రామపంచాయతీలకు రావాల్సిన పన్నులు ఇతర బకాయిల వసూళ్ళు, వికసిత్ భారత్ జి రామ్ జి పథకం ద్వార గ్రామాల్లో ఉపాధి అవకాశాలు జీవనోపాధి మెరుగుపరచటం అంశాలను వివరిస్తూ ప్రజలతో చర్చించారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని వికసిత్ భారత్ జి రామ్ జి పథకంగా ప్రకటించిన ప్రభుత్వం 100 రోజుల పని దినాలను 125 రోజులకు పెంచుతూ ప్రస్తుతం ఉన్నటువంటి జాబ్ కార్డులను యాక్టివేట్ చేసి కొత్త జాబ్ కార్డులను మంజూరు చేస్తుందని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వ్యాపారులు తమ షాపులకు లైసెన్సులు, ప్రజలు ఇంటి పన్నులను చెల్లించి అభివృద్ధిలో బాగాస్వాములు కావాల్సిన అవసరం ఎంతైనావుందన్నారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో శశికళ, యాడికి సర్పంచ్ పందు అనురాధ. యాడికి పంచాయితీ ఇంచార్జ ఈవో అరుణ్ కుమార్.ఏపిఓ మద్దిలేటి, కోన ఉప్పలపాడు సర్పంచ్ నాగలక్ష్మమ్మ. కార్యదర్శి రామ్ రెడ్డి. నాయకుడు రామాంజనేయులు మేజర్ పంచాయతీ, సచివాలయాల ఉద్యోగులు, టిడిపి నాయకులు గ్రామస్థులు ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.



గ్రామ సభలో మాట్లాడుతున్న డిప్యూటీ ఎంపీటీవో శశికళ



కోన ఉప్పలపాడు గ్రామసభలో మాట్లాడుతున్న నాయకుడు రామాంజనేయులు . ప్రభుత్వ పథకాల పత్రాలు విడుదల చేస్తున్న దృశ్యం

# రాయలసీమ ఉద్యోగుల దూదేకుల సంక్షేమ సంఘం ఏర్పాటు చేద్దాం

**తాడిపత్రి (తెలుగోడు), జనవరి 5:**
రాయలసీమ జోన్ పరంగా రాయలసీమ ఉద్యోగుల దూదేకుల సంక్షేమ సంఘం ఏర్పాటు చేద్దామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉద్యోగుల నూర్ బాషా సంఘం అధ్యక్షులు పగిడాల సిద్దయ్య పిలుపునిచ్చారు. స్థానిక పుట్లూరు రోడ్డులోని నూర్ బాషా దూదేకుల సేవా సంఘం కార్యాలయం నందు తాడిపత్రి నూర్ భాషా దూదేకుల సేవా సంఘం అధ్యక్షులు డీకే హుస్సేన్ పీరా అధ్యక్షతన సోమవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉద్యోగుల నూర్ బాషా సంఘం అధ్యక్షులు పగిడాల సిద్దయ్య, గౌరవ అధ్యక్షులు సుంకేసుల ఖాదర్ బాషా. వైయస్సార్ కడప జిల్లా నూర్ భాషా సంక్షమ సంఘం ఉపాధ్యక్షులు అహ్మద్ వలి, రహంతుల్లా, రసూల్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వక్తలు మాట్లాడుతూ మన నూర్ బాషా దూదేకుల సామాజికవర్గం ఎదుర్కొంటున్న పలు సమస్యలను ప్రస్తావించారు. మన సామాజికవర్గం విద్యార్థులు విద్యాసంస్థలలో చేరినప్పుడు కుల ధృవీకరణ పత్రాల్లో ఇండియన్ హిందూ దూదేకులయని కాకుండా, ఇండియన్ ముస్లిం దూదేకులని రాయించవలెనని కోరారు. రాయలసీమ జోన్ పరంగా రాయలసీమ సంక్షమ సంఘంగా ఓ సంఘానికి స్థాపించి, మనమందరం పటిష్టంగా మన దూదేకుల సామాజికవర్గం సమస్యలను ప్రభుత్వానికి తెలియజేసి మనమంతా అభివృద్ధి చెందాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తాడిపత్రి నూర్ బాషా దూదేకుల సేవా సంఘం సభ్యులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న వక్తలు



తాడిపత్రి సంఘం సభ్యులను సత్కరించిన దృశ్యం

# ప్రజాసంక్షేమం అభివృద్ధే ప్రభుత్వాల లక్ష్యం

### గ్రామసభలో ఎంపిడిఓ తేజోష్ణ..

**పామిడి (తెలుగోడు), జనవరి 5:**
ప్రజాసంక్షమం అభివృద్దే లక్ష్యంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షమ పథకాలను అమలు చేస్తున్నాయని వాటిని సద్వినియోగం చేసుకుని అభివృద్ధి సాధించాలని ఎంపిడిఓ తేజోష్ణ పిలుపునిచ్చారు. అభివృద్ధిని ఆకాంక్షస్తూ ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న పథకాలు వాటి అమలు కోసం ప్రజలతో చర్చించటంలో బాగంగా సోమవారం మండలంలోని గ్రామపంచాయతీల్లో అధికారులు గ్రామసభలను నిర్వహించారు. ఈమేరకు పామిడి మేజర్ పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటైన గ్రామసభలో ఎంపిడిఓ తేజోష్ణ మాట్లాడుతూ గ్రామాల్లో చెత్త సేకరణ స్వచ్చరథం నిర్వాహణ, ఘన వ్యర్థాల సంపద సృష్టి కేంద్రం పూర్తిస్థాయి వినియోగం, ప్రత్యేక పరిశుద్ధ్య కార్యక్రమాల నిర్వాహణ, గ్రామ పంచాయతీలను చెత్త రహిత పంచాయతీలుగా ప్రకటించుకోవటం, బహిరంగ మల విసర్జన రహిత ఆదర్శ గ్రామంగా ప్రకటన, దృవీకరణ ప్రక్రియ, డ్రోన్ సర్వే ఆస్థి హక్కుల పత్రాల జారీ, గ్రామపంచాయతీలకు రావాల్సిన పన్నులు ఇతర బకాయిల వసూళ్ళు, వికసిత్ భారత్ జి రామ్ జి పథకం ద్వార గ్రామాల్లో ఉపాధి అవకాశాలు జీవనోపాధి మెరుగుపరచటం అంశాలను వివరిస్తూ ప్రజలతో చర్చించారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని వికసిత్ భారత్ జి రామ్ జి పథకంగా ప్రకటించిన ప్రభుత్వం 100 రోజుల పని దినాలను 125 రోజులకు పెంచుతూ ప్రస్తుతం ఉన్నటువంటి జాబ్ కార్డులను యాక్టివేట్ చేసి కొత్త జాబ్ కార్డులను మంజూరు చేస్తుందని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వ్యాపారులు తమ షాపులకు లైసెన్సులు, ప్రజలు ఇంటి పన్నులను చెల్లించి అభివృద్దిలో బాగాస్వాములు కావాల్సిన అవసరం ఎంతైనావుందన్నారు. ఈకార్యక్రమంలో ఏపిడి ఆయిషా, ఏపిఓ ఆదినారాయణమ్మ, ఈసి జిగిని, టిడిపి సీనియర్ నాయకులు కత్రిమల ప్రభాకరచౌదరీ, గుత్తి మార్కెటుయార్డు వైస్ చైర్మెన్ కొట్టం మాలిక్, జనసేనపార్టీ, బిజేపి అధ్యక్షులు ధనుంజయ, ఆంజినాయక్, మేజర్ పంచాయతీ, సచివాలయాల ఉద్యోగులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



గ్రామసభలో మాట్లాడుతున్న ఏపిడి ఆయిషా

# గ్రామీణ ప్రాంతాల్లో అంగన్వాడీల సేవలు చాలా కీలకం

### ఆరోగ్యం, పరిశుభ్రత, పోషకాహారంపై ప్రజలకు అవగాహన కల్పించాలి.. ఆశా, మినీ అంగన్వాడీ వర్కర్లకి నియామక పత్రాలు అందజేత.. ఎమ్మెల్యే పరిటాల సునీత..

**ఆత్మకూరు (తెలుగోడు), జనవరి 5:**
గ్రామీణ ప్రాంతాల్లో అంగన్వాడీల సేవలు చాలా కీలకమని ఎక్కడా నిర్లక్ష్యం వహించకుండా పని చేయాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత నూతన ఆశావర్కర్లకు, అంగన్వాడీ కార్యకర్తలకు సూచించారు. అనంతపురం రూరల్, ఆత్మకూరు మండలాల పరిధిలో నూతనంగా ఎంపికైన ఆశా వర్కర్లకు ఆమె అనంతపురంలోని క్యాంప్ కార్యాలయంలో నియామకపత్రాలు అందజేశారు. అలాగే అంగన్వాడీ మినీ వర్కర్లకు మెయిన్ వర్కర్లుగా పదోన్నతి కల్పించిన నియామక పత్రాలు అందజేశారు. అనంతపురం రూరల్ మండలంలోని ఏ.నారాయణపురం - 5కి ఈడిగ లావణ్య, ఉప్పరపల్లికి హరిత, కొడిమికి నాగలక్ష్మ, మన్నీలకి విజయ, కందుకూరు -2కి అనురాధమ్మ, ఆత్మకూరు మండలంలో ఆత్మకూరు-1 సచివాలయం పరిధిలో, మారెమ్మ గుడి ఏరియాకి లక్ష్మ, రంగంపేట గ్రామానికి శాంతి ఆశా వర్కర్లుగా నియామక పత్రాలు అందజేశారు. అనంతపురం రూరల్ మండల పరిధిలో ఇంద్రజిత్ నగర్‌కు చెందిన నాగలక్ష్మి, సజ్జలకాలువ-వరలక్ష్మ, పి.కొత్తపల్లి-మహాలక్ష్మి, సోములదొడ్డి-కళావతికి, వడ్డుపల్లి-లక్ష్మదేవిమెయిన్ వర్కర్లుగా పదోన్నతి కల్పించి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే సునీత శుభాకాంక్షలు తెలిపారు.
గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సేవలను అందజేయడంలో ఆశావర్కర్ల పాత్ర చాలా కీలకమైందని.. వైద్య ఆరోగ్య సేవలందించేందుకు ఆశాలు మూల స్తంభాలుగా నిలుస్తున్నారన్నారు. ప్రస్తుతం జరుగుతున్న వైద్య ఆరోగ్య కార్యక్రమాలపై ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తూ ఉండాలన్నారు. తల్లి-శిశు సంరక్షణ, టీకాల వంటి వాటిలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అంగన్వాడీ కార్యకర్తలు పిల్లలు, గర్భిణీలు, బాలింతలకు నాణ్యమైన పోషకాహారం అందించాలని ఎమ్మెల్యే సునీత సూచించారు.



నూతనంగా ఎంపికైన అంగన్వాడీ వర్కర్లకు నియామక పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే పరిటాల సునీత



అనంత వెంకట రెడ్డికి నివాళులు అర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

## అనంత వెంకటరెడ్డికి నివాళులు

### మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ..

**తాడిపత్రి (తెలుగోడు), జనవరి 5:**
అనంతపురం జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అనంత వెంకటరామి రెడ్డి తండ్రి దివంగత నేత అనంత వెంకట రెడ్డి వర్ధంతిని పునస్కరించుకొని సోమవారం తాడిపత్రి మాజీ శాసనసభ్యులు కేతిరెడ్డి పెద్దారెడ్డి నివాళులు అర్పించారు. బుక్కరాయ సముద్రం మండలం రోటరీపురం గ్రామం సమీపంలోని అనంత వెంకట రెడ్డి ఘాట్‌కు మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి వెళ్లి అనంత వెంకట రెడ్డి సమాధిపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.



ఓబుల్ రెడ్డిని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

## వైకాపా నేత పెద్ద ఓబుల్ రెడ్డికి పరామర్శ

### మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

**తాడిపత్రి (తెలుగోడు), జనవరి 5:**
ప్రమాదవశాత్తు కిందపడి గాయపడిన పెద్దవడుగూరు మండలం లక్షంపల్లి గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు పెద్ద ఓబుల్ రెడ్డిని సోమవారం మాజీ శాసనసభ్యులు కేతిరెడ్డి పెద్దారెడ్డి పరామర్శించారు. అనంతపురంలోని ప్రైవేట్ హాస్పిటల్‌లో పెద్ద ఓబుల్ రెడ్డి చికిత్స పొందుతున్నాడనే విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి హాస్పిటల్‌కు వెళ్లి పరామర్శించి, ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు.

## నేడు జేసీ కైట్ టోర్నమెంట్ సీజన్-4 ప్రారంభం

**తాడిపత్రి (తెలుగోడు), జనవరి 5:**
తాడిపత్రి శాసనసభ్యులు జేసీ అస్మిత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జేసీ కైట్ టోర్నమెంట్ సీజన్-4 జూనియర్ కళాశాల క్రీడా ప్రాంగణంలో ఈనెల 6న ఉదయం 8.30 గంటలకు అట్టహాసంగా ప్రారంభం కానుంది. యువత కోసం అతి పెద్ద కైట్ టోర్నమెంట్‌ను జేసీ ఫ్యామిలీ నిర్వహిస్తోంది. జనవరి 6 నుండి 14వ తేదీ వరకు కైట్ పండుగ తాడిపత్రిలో సందడి చేయనుంది. టోర్నమెంట్‌లో విజేతలుగా నిలిచిన మూడు కైట్ జట్లకు మొదటి బహుమతిగా రూ. 1,00,000, రెండవ బహుమతిగా రూ. 60,000, మూడవ బహుమతిగా రూ. 40,000 నగదును అందజేయనున్నారు. జేసీ కైట్ టోర్నమెంట్ సీజన్-4 ప్రారంభవోత్సవ వేడుకలకు తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ, భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు, తాడిపత్రి పట్టణ ప్రజలు, కైట్ అభిమానులు, మునిసిపల్ కౌన్సిల్ సభ్యులు హాజరుకావాలని కోరారు.



## జాతీయస్థాయి తైక్వాండో పోటీలకు భవేశ్ ఎంపిక

**అనంతపురం కల్చరల్ (తెలుగోడు), జనవరి 5:**
స్థానిక సాయి నగర్‌కి చెందిన భవేశ్ జాతీయస్థాయి తైక్వాండో పోటీలకు ఎంపికయ్యాడు. ఈనెల 4, 5 తేదీలలో శ్రీకాకుళంలో జరిగిన రాష్ట్రస్థాయి 39వ సబ్ జూనియర్ తైక్వాండో ఛాంపియన్షిప్ 2025-26 పోటీల్లో అండర్-11 విభాగంలో బంగారు పతకం సాధించాడు. ఈ నెల 13 నుండి 15 వరకు ఢిల్లీలో జరిగే జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధించాడు. గత నాలుగు సంవత్సరాల నుండి మనీంద్ర మాస్టర్ ఆధ్వర్యంలో ఎంబి తైక్వాండో అకాడమీలో శిక్షణ పొందుతున్నాడు. రాష్ట్రస్థాయి పోటీలలో బంగారు పతకాన్ని సాధించడంతోపాటు జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధించడంతో తల్లిదండ్రులు డాక్టర్ టీ. లక్ష్మీ నరసప్ప మమతా దంపతులు సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏడు సంవత్సరాల వయసులోనే తైక్వాండో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (టి ఎఫ్ ఐ), ఆంధ్రప్రదేశ్ తైక్వాండో అసోసియేషన్, స్పోర్ట్స్ అథరిటీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ ఎల్లో బెల్ట్, గ్రీన్ బెల్ట్‌తో గుర్తింపు పొందాడన్నారు. గత సంవత్సరంలో ప్రకాశం, బాపట్ల జిల్లాలలో జరిగిన రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీల్లో వివిధ రకాల పతకాలు సాధించాడన్నారు.. ఢిల్లీలో జరగబోయే జాతీయ స్థాయి పోటీలకు జిల్లా, రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం మహించడం గర్వంగా ఉందన్నారు.




అవార్డు అందుకుంటున్న భవేశ్



బాధితుడు రవికుమార్‌తో మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ఎంఆర్ శివరాములు

## ఆపదలో ఉన్నవారికి ఆపన్న హస్తం..

*మార్కెట్ యార్డ్ డైరెక్టర్ శివరాములు*

**అగళి (తెలుగోడు) జనవరి 5:**
ఆపదలో ఉన్న పేదలకు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ శివరాములు ఆపన్న హస్తంలా నిలుస్తున్నారని గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. స్థానికంగా ఉన్న రవికుమార్ అనే వ్యక్తికి పక్షపాతం సోకి ఆపన్న హస్తం కోసం ఎదురు చూస్తున్న అతనికి మడకశిర మార్కెట్ యార్డ్ డైరెక్టర్ శివరాములు సహాయంగా నిలిచారు. అగళి గ్రామానికి చెందిన హనుమంతరాయప్ప కుమారుడు రవికుమార్ కు పక్షవాత వ్యాధితో బాధపడుతుండగా మార్కెట్ డైరెక్టర్ శివరాములు తన సొంత కారులో చిత్తూరు జిల్లా పలమనేరులోని విరుపాక్షపురంకు తిస్కుళ్ళి వైద్య సేవలు చేయించి తిరిగి తన సొంత కారులో అగళికి తీసుకుని వచ్చి తన ఉదారత్వాన్ని చాటుకున్నారు. ఆపదలో ఉన్న వారికి శివరాములు బాసటగా నిలుస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా ఆయనకు బాధిత కుటుంబీకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.


మాట్లాడుతున్న కన్వీనర్ తిప్పేస్వామి

## వికసిత్ భరత్ గ్యారెంటీ పర్ రోజ్ గార్ అజీవిక మిషన్‌పై అవగాహన

**అగళి(తెలుగోడు), జనవరి 05:**
విజయవాడ కమీషనర్ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆదేశాల మేరకు వికసిత్ భరత్ గ్యారెంటీ పర్ రోజ్ గార్ అజీవిక మిషన్ 2025 యాక్ట్ పై 05 న సోమవారం అన్ని గ్రామ పంచాయతీ లలో అవగహన గ్రామ సభ ఏర్పాటు చేసినట్లు కన్వీనర్ తిప్పేస్వామి తెలిపారు.మధూడి గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామ సభ కు గ్రామ పంచాయతీ ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు, ఉపాధి కూలీలు, అన్ని శాఖల మండల,గ్రామ స్థాయి అధికారులు హాజరైనారు.

## అగళి ఆదర్శ పాఠశాలకు అతిథి అధ్యాపకులు కావాలి

*ప్రిన్సిపాల్ విజయ్ కుమారి..*

**అగళి (తెలుగోడు), జనవరి 5 :**

స్థానిక ఆదర్శ పాఠశాలలో గంటల ప్రాతిపదికన పనిచేసేందుకు ఫిజిక్స్, కెమిస్ట్రీ, ఎకనామిక్స్ సబ్జెక్ట్ లకు అతిథి అధ్యాపకులు కావాలని ప్రిన్సిపాల్ విజయ కుమారి తెలియజేశారు. ఆసక్తి, అర్హత కలవారు మిగతా వివరాలకు స్థానిక ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ లేదా సిబ్బందిని నేరుగా సంప్రదించవచ్చని అన్నారు.

## డిటిఎఫ్ నూతన రథసారధులుగా మారుతి ప్రసాద్, కట్టుబడి గౌస్ లాజమ్

**రోళ్ల (తెలుగోడు), జనవరి 5 :**
డెమొక్రటిక్ టీచర్ ఫెడరేషన్ నాలుగోవ వార్షిక కౌన్సిల్ సమావేశం (అనంతపురం ఉపాధ్యాయ భవన్) నూతన జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల పరిశీలకులు/ రాష్ట్ర కార్యదర్శి జార్జ్ ఒక ప్రకటనలు తెలిపారు. నూతన జిల్లా అధ్యక్షుడిగా హెచ్ఎం మారుతి ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా కట్టుబడి గౌస్ లాజమ్, జిల్లా కోశాధికారిగా నూరు బాషా,జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనాథ్ రెడ్డి వినోద్ కుమార్ వెంకట చలమయ్య త్రివేణి కార్యదర్శులుగా కేబి రామకృష్ణ, రవి నాయక్ నరేంద్ర రియాజ్ భాష ఆడిట్ కమిటీ సభ్యులు గా లలిత, నాయక్ రాష్ట్ర కౌన్సిలర్ గా షేక్ షర్ఫుద్దీన్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు. నూతన ఈ సందర్భంగా నూతన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ 30శాతం ప్రకటించాలని పిఆర్సి కమిటీని నియమించాలని ఈనెల 10వ తేదీన విజయవాడ కేంద్రంగా తలపెట్టిన ధర్నాలో ఉపాధ్యాయులందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ అవకాశం కల్పించిన డిటిఎఫ్ నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఎన్నికల అనంతరం జిల్లా ఉత్తమ అవార్డు గ్రహీత కట్టుబడి గౌస్ లాజమ్ ను ఉమ్మడి డిటిఎఫ్ జిల్లా పక్షాన ఘనంగా సన్మానించారు


డీటీఎఫ్ నూతన సారథులు

# ప్రచార ఆర్భాటాల్లో ఉన్న శ్రద్ధ కార్మికుల ఆకలి కేకలపై లేదా..

**పారిశుద్ధ్య కార్మికుల హక్కులను కాలరాస్తున్నారు..**
**ఆరోగ్య భద్రత అలవెన్స్ జీతంగా చూపిస్తున్న వైనం..**
**ప్రతి పారిశుద్ధ్య కార్మికుడికి రూ. 12000 కనీసం వేతనం ఇవ్వాలి..**
**రూ. 6000 ఆరోగ్య అలవెన్స్ చెల్లించాలి..**
**బిఎస్‌పి ధర్మవరం నియోజకవర్గం ఇన్చార్జి సాకే వినయ్ కుమార్..**


పారిశుద్ధ్య కార్మికుల సమస్యలపై ఎంపీడీవో నరసింహనాయుడుకు వినతి పత్రం అందిస్తున్న బీఎస్పి నాయకులు

**బత్తలపల్లి (తెలుగోడు), జనవరి 5:**
ప్రభుత్వ ప్రచారాలకు ఉన్న ప్రాధాన్యత, ప్రాణాలకు తెగించి పనిచేసే పారిశుద్ధ్య కార్మికుల కడుపు నింపడంలో లేదా అంటూ బహుజన సమాజ్


పారిశుద్ధ్య కార్మికులతో బీఎస్పీ నియోజవర్గం ఇన్చార్జ్ సాకే వినయ్ కుమార్

పార్టీ నాయకులు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పారిశుద్ధ్య కార్మికులు పడుతున్న ఇబ్బందులపై సోమవారం బత్తలపల్లిలో పారిశుద్ధ్య కార్మికులతో కలిసి బీఎస్పీ నాయకులు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బీఎస్పీ ధర్మవరం నియోజకవర్గ ఇన్చార్జి సాకే వినయ్ కుమార్ మాట్లాడుతూ, పారిశుద్ధ్య కార్మికుల వేతనాల విషయంలో ప్రభుత్వం జీవోలను తుంగలో తొక్కిందని మండిపడ్డారు. జీవో ఎంఎస్ నెం. 151(28.09.2018), జీవో ఎంఎస్ నెం. 57(13.02.2024) ప్రకారం పెరిగిన కనీస వేతనాలను అమల్లోకి వచ్చినప్పటికీ, బత్తలపల్లి మండలంలో వాటిని అమలు చేయకపోవడం దారుణమన్నారు. ప్రస్తుతం కార్మికులకు కేవలం రూ.6000 ఇచ్చి సరిపెడుతున్నారని, ఇది వారి శ్రమకు అవమానించడమేనని అన్నారు. కార్మికుల ఆరోగ్య రక్షణ కోసం ఇచ్చే రూ. 6000 ఆరోగ్య భద్రత అలవెన్సును జీతంగా చూపడం చట్టవిరుద్ధం అన్నారు. ప్రతి పారిశుద్ధ్య కార్మికుడికి రూ. 12000 కనీస వేతనంతో పాటు, రూ. 6000 ఆరోగ్య అలవెన్స్ కలిపి మొత్తం రూ. 18000 చెల్లించాలని, కానీ ప్రభుత్వం అలవెన్స్ ని వేతనంగా చూపిస్తూ కార్మికుల పొట్ట కొడుతుందని మండిపడ్డారు. బత్తలపల్లి గ్రామం జాతీయ రహదారి పరిధిలో ఉండడం వల్ల ప్రమాదాలు పొంచి ఉన్నాయని, కార్మికులకు తక్షణమే భద్రత జాకెట్లు, హెల్మెట్లు, గ్లౌజులు, బూట్లు ప్రతిబింబించే పరికరాలను అందించాలని డిమాండ్ చేశారు. 6000 కుటుంబాలు ఉన్న ఈ మేజర్ పంచాయతీలో పనిభారం విపరీతంగా పెరిగిందని, విశ్రాంతి లేకుండా పని చేస్తున్న ఫలితం దక్కడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ధర్మవరం నియోజకవర్గం ఎమ్మెల్యే, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ వెంటనే స్పందించి, జీవోల అమలకు చొరవ చూపాలని బిఎస్పి నాయకులు డిమాండ్ చేశారు. ప్రభుత్వం నిర్లక్ష్యం వీడకుంటే ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి కార్యదర్శి సాకే హరి, రామాంజనేయులు, నాయకులు చంద్రశేఖర్, గురు స్వామి పెద్ద సంఖ్యలో పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

# మా భూమిలో మాకు రక్షణ లేదా..

**అనుమతి లేకుండా ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు..**
**పట్టా భూమిలో విద్యుత్ దిమ్మె నిర్మాణం ..**
**రైతుల ఆందోళన..**
**ఉన్నతాధికారులు స్పందించాలి..**
**రైతుల వేడుకోలు..**

**బత్తలపల్లి (తెలుగోడు), జనవరి 5:**
తమ పట్టా భూమిలో నిబంధనలకు విరుద్ధంగా, ఇలాంటి ముందస్తు సమాచారం లేకుండా విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ దిమ్మెను నిర్మించారంటూ బత్తలపల్లి మండలం వెంకటగారిపల్లికి చెందిన రైతులు షరాబ్ శ్రీనివాస, షరాబ్, యోగానంద ఆచారి ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం వారు విలేకరులతో మాట్లాడుతూ తమకు జరిగిన అన్యాయాన్ని వివరించారు. వెంకటగారిపల్లి గ్రామంలోని సర్వే నెంబరు 510,511 లలో వీరికి పూర్వీకుల నుండి వారసత్వంగా వచ్చిన పట్టాభూమి ఉంది. రెండు సంవత్సరాల క్రితం ఒక సర్వేయర్ తీసుకున్న అనాలోచిత నిర్ణయం వల్ల రాస్తా వివాదం తలెత్తిందని, ప్రస్తుతం ఈ వివాదం హైకోర్టు పరిధిలో ఉందని వారు తెలిపారు. కోర్టులో కేసు పెండింగ్లో ఉండగానే, తమ సొంత భూమిలో అక్రమంగా విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటుకు దిమ్మెను నిర్మించడంపై వారు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. మొదటినుంచి స్థానిక రెవెన్యూ గ్రామ వీఆర్వో, విద్యుత్ శాఖ అధికారులు కుమ్మక్కై గ్రామంలో లేనిపోని సమస్యలు సృష్టిస్తున్నారని బాధితులు ఆరోపించారు.


పట్టా భూమిలో అక్రమంగా నిర్మించిన విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్

గత 20 రోజులుగా కాలయాపన చేస్తూ మమ్మల్ని మభ్యపరుస్తున్నారన్నారు. ఈ సమస్యను పరిష్కరించమని కోరితే, వీఆర్వో, విద్యుత్ శాఖ అధికారి తమను బెదిరిస్తున్నారని, ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని రైతులు వాపోయారు. మా పట్టా భూమిలో దౌర్జన్యంగా నిర్మించిన దిమ్మెను తక్షణమే తొలగించాలని, బాధ్యులైన అధికారులపై ఉన్నతాధికారులు విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. మాకు న్యాయం జరగని పక్షంలో ఆత్మహత్య శరణ్యం అని బాధిత రైతులు కన్నీటి పర్యాంతమయ్యారు. అన్నదాతల ఆవేదనను పరిగణలోకి తీసుకొని జిల్లా ఉన్నతాధికారులు వెంటనే ఈ విషయంలో జోక్యం చేసుకోవాలని గ్రామస్తులు కోరారు.

# బ్యాంకు సేవలపై అవగాహన సదస్సు

**తనకల్లు (తెలుగోడు), జనవరి 5:**
తనకల్లు మండలం టీ సదుం గ్రామంలో ఆదర్శ రూరల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ అండ్ సొసైటీ ఆధ్వర్యంలో రైతులకు బ్యాంకు సేవలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు జేశారు. ఈ కార్యక్రమానికి టీ సదుము గ్రామ పంచాయతీలోని రైతులు అధిక సంఖ్యలో హాజరై బ్యాంకు సేవల యొక్క



రైతులకు బ్యాంకు సేవలపై అవగాహన కల్పిస్తున్న అధికారులు


హాజరైన రైతులు

ఉపయోగాలతో పాటు బీమా ప్రాముఖ్యత సైబర్ నేరాల పట్ల అవగాహన కార్యక్రమాలు గురించి తెలిపారు. బ్యాంకు సేవలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని బ్యాంకులలో ఉన్న అన్ని సంక్షమ పథకాలు అందరూ కూడా సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. బ్యాంకు ఖాతా కలిగిన ప్రతి ఖాతాదారుడు కచ్చితంగా ఇన్సూరెన్స్ చేసుకోవాలని తెలియజేశారు. సైబర్ నేరాలు జరిగిన వెంటనే 1930కి కాల్ చేయాలని అన్నారు.

# పంచాయతీల్లో వికసిత్ భారత్ గ్రామసభలు

**ఏపీవో మంజునాథ్..**

**అగళి (తెలుగోడు), జనవరి 5:**
మండలంలోని పంచాయతీలలో సోమవారం ఎంజిఎన్ఆర్ఇజిఎస్ ఏపీ ఓ మంజునాథ్ ఆధ్వర్యంలో వికసిత్ భారత్ గ్రామ సభలు ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథులుగా స్థానిక నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏపీవో మంజునాథ్ మాట్లాడుతూ ప్రజాసంక్షమం అభివృద్దే లక్ష్యంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షమ పథకాలను అమలు చేస్తున్నాయని వాటిని సద్వినియోగం చేసుకుని అభివృద్ధి సాధించాలని పిలుపునిచ్చారు. అభివృద్ధిని ఆకాంక్షస్తూ ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న పథకాలు వాటి అమలు కోసం ప్రజలతో చర్చించటంలో బాగంగా సోమవారం మండలంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో అధికారులు గ్రామసభలను నిర్వహించామన్నారు. ఈమేరకు ఇరిగేపల్లి పంచాయతీ కార్యాలయ


పాల్గొన్న గ్రామప్రజలు



సమావేశంలో మాట్లాడుతున్న ఏపీవో మంజునాథ్

ఆవరణలో ఏర్పాటైన గ్రామసభలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని వికసిత్ భారత్ జి రామ్ జి పథకంగా ప్రకటించిన ప్రభుత్వం 100 రోజుల పని దినాలను 125 రోజులకు పెంచుతూ ప్రస్తుతం ఉన్నటువంటి జాబ్ కార్డులను యాక్టివేట్ చేసి కొత్త జాబ్ కార్డులను మంజూరు చేస్తుందని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వ్యాపారులు తమ షాపులకు లైసెన్సులు, ప్రజలు ఇంటి పన్నులను చెల్లించి అభివృద్ధిలో బాగాస్వాములు కావాల్సిన అవసరం ఎంతైనావుందన్నారు. ఈకార్యక్రమంలో ఏపిఓ మంజునాథ్,పార్లమెంటరీ జనరల్ సెక్రటరీ శ్రీనివాస్, మాజీ సర్పంచ్ నింగన్న, సర్పంచ్ లక్ష్మమ్మ లింగరాజు, యువ నాయకుడు మంజునాథ్, కార్యదర్శి మహేశ్, నాయకులు వైస్ ఎంపీపీ గాయత్రి హేమంత్ రాజు, మాజీ ఎంపీపీ మల్లేష్, ఇరిగేపల్లి పంచాయతీ కమిటీ అధ్యక్షుడు రెడ్డి, సచివాలయాల ఉద్యోగులు,అంగన్వాడి కార్యకర్తలు,టిడిపి నాయకులు గ్రామస్థులు ఉపాధి కూలీలు, గ్రామ ప్రజలు రైతులు తదితరులు పాల్గొన్నారు.


కందిలో పంట కోత ప్రయోగాలు నిర్వహిస్తున్న అధికారులు, రైతులు

## కందిలో పంటకోత ప్రయోగాలు

**బత్తలపల్లి (తెలుగోడు), జనవరి 5:**
ఖరీఫ్ సీజన్‌లో సాగుచేసిన కంది పంట దిగుబడిన శాస్త్రీయంగా అంచనా వేసేందుకు మండలంలో పంట కోత ప్రయోగాలు నిర్వహించారు. మండల సహాయ గణాంకాధికారి కే.ఎస్. లక్ష్మనరసింహ శర్మ పర్యవేక్షణలో మండలంలోని ఈదుల ముష్టూరు గ్రామంలో సర్వే నెంబర్ 225-20 రామానాయుడు, సర్వే నెంబరు 79-1ఎ కోనమ్మ, అదేవిధంగా మాల్యవంతం గ్రామంలో సర్వే నెంబరు 483 రామాంజనేయులు పొలంలో 10-10మీటర్లలో పంటను కోసి వచ్చిన దిగుబడిని లెక్కించారు.ఈ పంట కోత ప్రయోగాలను సంజీవపురం విహెచ్ఏ సాయిగురుచరిత్, గీతాంజలి ఆధ్వర్యంలో నిర్వహించగా ఇన్సూరెన్స్ అధికారి చాంద్బాషా, చంద్ర, ఎంపీఈవో నాగజ్యోతి గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.



భాగ్యలక్ష్మికి బహుమతి ప్రధానం చేస్తున్న విశ్వం ఎడ్యుకేషన్ యాజమాన్యం

## అబాకస్ పరీక్షల్లో విద్యాధరి పాఠశాల విద్యార్థినికి జిల్లాస్థాయి బహుమతి

**బత్తలపల్లి (తెలుగోడు), జనవరి 5:**
విశ్వం ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి అబాకస్ పోటీ పరీక్షలలో తొలి అడుగులోనే విద్యాధరి పాఠశాల తొలి విజయం సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ లక్ష్మ, హెచ్ఎం శ్రీకాంత్ తెలిపారు. సోమవారం వారు బత్తలపల్లిలో విలేకర్లతో మాట్లాడుతూ ఆదివారం ధర్మవరం పట్టణంలోని కాకతీయ విద్యానికేతన్‌లో జరిగిన జిల్లా స్థాయి అబాకస్ పోటీ పరీక్షలలో జిల్లా స్థాయిలో రైజింగ్ స్టార్ బహుమతిని తమ పాఠశాలకు చెందిన 3వ తరగతి విద్యార్థిని బి. భాగ్యలక్ష్మి సాధించినట్లు వివరించారు. భవిష్యత్తులో ఇంకా ఎన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విశ్వం ఎడ్యుకేషన్ సీఈఓ అభినందించినట్లు తెలిపారు.భాగ్యలక్ష్మని పాఠశాల యాజమాన్యంతో పాటు విద్యార్థినీవిద్యార్థులు. సిరీంది. అభినందించినట్లు తెలిపారు.



మాట్లాడుతున్న మండల పార్టీ కన్వీనర్ నాగరాజు

## వికసిత్ భారత్ జి రామ్ జి గ్రామసభ

*కన్వీనర్ నాగరాజు ..*

**రోళ్ల, (తెలుగోడు )జనవరి 5 :**
మడకశిర మండలం కల్లుమర్రి గ్రామ సచివాలయం లోవికసిత్ భారత్ జి రామ్ జి గ్రామసభ నిర్వహించారు.గ్రామ సభలో మండల కన్వీనర్ నాగరాజు గారు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం 100 రోజుల నుంచి 125 రోజులకు పెంచారని తెలిపారు.నిరుద్యోగ భృతి కోసం మెరుగైన ఏర్పాటు సమయానికి కూలి చెల్లింపు ఆలస్య చెల్లింపుకు పరిహారం గ్రామ సభ ద్వారా వికసిత్ గ్రామపంచాయతీ ప్రణాళిక 125 పని దినాలు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఫీల్డ్ అసిస్టెంట్లు డీలర్లు గ్రామ కమిటీ నెంబర్లు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు

## పదిలో 100 శాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా కృషి

*దొరిగల్లు పదవ తరగతి విద్యార్థులకు ప్రోత్సాహం*
*ఎంపీడీవో శకుంతల..*

**ముదిగుబ్బ, జనవరి 5:**
గ్రామ అభివృద్ధితో పాటు విద్యా ప్రమాణాల మెరుగుదలకే ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని ముదిగుబ్బ మండల ఎంపీడీవో శకుంతల అన్నారు. సోమవారం దొరిగల్లు గ్రామంలో కొనసాగుతున్న ఉపాధి హామీ పథకం పనులను ఆమె పరిశీలించిన అనంతరం, గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులతో ముఖాముఖీ సమావేశం నిర్వహించి, చదువు పట్ల శ్రద్ధ వహిస్తూ క్రమశిక్షణతో అభ్యాసం చేయాలని సూచించారు. రాబోయే బోర్డు పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించి గ్రామానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులను ఉత్సాహపరిచారు. విద్యే జీవితానికి బలమైన పునాది అని, కష్టపడితే ఏ లక్ష్యన్నైనా సాధించవచ్చని ఆమె విద్యార్థులకు హితవు పలికారు.అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మనారాయణతో సమావేశమై, పదవ తరగతి విద్యార్థుల కోసం అమలు చేస్తున్న 100 రోజుల ప్రత్యేక ప్రణాళిక వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల హాజరు, అధ్యయన స్థాయి, ప్రత్యేక శ్రద్ధ అవసరమైన విద్యార్థులపై తీసుకుంటున్న చర్యలపై సమగ్రంగా చర్చించారు. ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేస్తూ ఫలితాలు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం సభ్యులు నారపరెడ్డి గోపాల్, వివిఎన్ ప్రసాద్‌తో పాటు పాఠశాల ఇతర సిబ్బంది పాల్గొన్నారు. ఎంపీడీవో పర్యటనతో విద్యార్థుల్లో కొత్త ఉత్సాహం నెలకొనగా, ఉపాధ్యాయుల్లో మరింత బాధ్యతాభావం పెరిగిందని స్థానికులు అభిప్రాయపడ్డారు.


పదో తరగతి విద్యార్థులతో మాట్లాడుతున్న ఎంపీడీవో శకుంతల



కారు అద్దాలు ధ్వంసం చేసిన దృశ్యం

## పట్టపగలు రూ. ఐదు లక్షల చోరీ

**ఆదోనిలో సంచలనం..**

**ఆదోని (తెలుగోడు), జనవరి 5 :**
ఆదోని పట్టణంలో సినిమాను తలపించేలా ఓ భారీ దొంగతనం జరిగింది. 3వ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రిలయన్స్ ట్రెండ్స్ వద్ద గుర్తుతెలియని దుండగులు కారు అద్దాలను పగలగొట్టి ఐదు లక్షల రూపాయలను అపహరించారు. అనంతపురం జిల్లా ఉరవకొండ నియోజకవర్గం గడేకల్ గ్రామానికి చెందిన రమేష్, రఘు (తండ్రీకొడుకులు) బ్యాంక్ ఆఫ్ బరోడాలో నగదు విత్ డ్రా చేశారు. బ్యాంక్ ఆఫ్ ఇండియాలో క్రాప్ లోన్ కట్టడానికి వెళ్లగా, అక్కడ 50 వేల రూపాయలు తక్కువ ఉండటంతో రిలయన్స్ ట్రెండ్స్ వద్ద కారు ఆపి, మరో 50 వేలు తీసుకుందామని వెళ్లారు. వారు తిరిగి వచ్చేలోపు దొంగలు కారు అద్దాలు పగలగొట్టి బ్యాగులో ఉన్న రూ. 5 లక్షల నగదు ఎత్తుకెళ్లారు. ఈ ఘటనతో బాధితులు షాక్‌కు గురయ్యారు. పట్టపగలే అందరూ చూస్తుండగానే దొంగలు ఇంత సాహసానికి ఒడిగట్టడం స్థానికంగా కలకలం రేపింది. త్రీ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



మాట్లాడుతున్న బాధితుడు రఘు

## ప్రాథమిక పాఠశాల వద్ద గదుల నిర్మాణానికి ప్రణాళిక

**పెద్దకడబూరు (తెలుగోడు), జనవరి 5 :**
పెద్దకడబూరు గ్రామంలోని ప్రాథమిక పాఠశాల (మెయిన్) వద్ద మండల విద్యాశాఖ అధికారి – 1 ఉస్మాన్ బాషా ఆధ్వర్యంలో సోమవారం టీడీపీ మండల ప్రధానకార్యదర్శి మొట్రు రామాంజనేయులు, యూనిట్ ఇంచార్జీ తలారి అంజి సమక్షంలో అదనపు గదుల నిర్మాణానికి మార్కింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి – 1 ఉస్మాన్ బాషా మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా మరో రెండు అదనపు గదుల మంజూరయ్యాయని తెలిపారు. అదనపు నిర్మాణానికి ప్రణాళిక వేశామన్నారు. త్వరలోనే గదుల నిర్మాణం ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీరేష్, టీడీపీ నాయకులు పంగ హనుమంతు, పంగ రామాంజినేయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంఈవో – 1 ఉస్మాన్ బాషా

## శివసేవకుల స్వచ్ఛందసేవకు మరింత ప్రోత్సాహం

**భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడండి..**
**శివసేవకులతో సమావేశం,,**
**శ్రీశైలం దేవస్థానం ఈవో శ్రీనివాసరావు**

**శ్రీశైలం (తెలుగోడు) జనవరి 5 :**
రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు శివసేవకుల స్వచ్ఛందసేవను దేవస్థానం మరింత విస్తృతంగా వినియోగించుకుంటుందని శ్రీశైలం దేవస్థానం కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు తెలిపారు. శ్రీశైల దేవస్థానంలో స్వచ్ఛంద సేవ అందిస్తున్న శివసేవకుల బృందాలతో కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సమావేశంలో స్వచ్ఛందసేవకు సంబంధించి పలు సూచనలను చేశారు. ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారి మాట్లాడుతూ స్వచ్ఛందసేవకు ఆసక్తిగల వారు ఆన్‌లైన్ ద్వారా కూడా నమోదు చేసుకోవచ్చునన్నారు. ఈ ఆన్‌లైన్ విధానంలో బృందాలుగా లేదా వ్యక్తిగతంగా కూడా స్వచ్ఛందసేవకు నమోదు చేసుకునే అవకాశం ఉందన్నారు. శివసేవకులు సేవను నిర్వహించు సమయంలో దేవస్థానమే తాత్కాలిక గుర్తింపుకార్డులను అందజేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా సేవాసమయంలో శివసేవకులకు గుర్తింపు కోసమై దేవస్థానం అధికార చిహ్నం (లోగో) తో స్కార్ఫ్‌ను అందజేస్తుందన్నారు. శివసేవకులలో తగు అవగాహన పొందేందుకుగాను దేవస్థానం కరదీపి కూడా అందజేస్తుందన్నారు. అదేవిధంగా సమయానుకూలంగా శివసేవకులకు దేవస్థానం అవగాహన కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తుందన్నారు శివసేవకులు క్యూకాంప్లెక్సు, క్యూలైన్ల నిర్వహణ, ఆలయ ప్రాంగణం, అన్నప్రసాదవితరణ, కల్యాణకట్ట మొదలైనచోట్ల స్వచ్ఛందసేవను అందించాలన్నారుస్వచ్ఛందసేవకులందరు కూడా అంకితభావంతో భక్తులకు సేవలు అందించాలన్నారు. ముఖ్యంగా యాత్రికులతో మర్యాదపూర్వకంగా మెలగాలన్నారు. ప్రతి యాత్రికుడిని కూడా దేవస్థానానికి వచ్చిన అతిథిగా భావించాలన్నారుశివసేవకులు వారికి కేటాయించిన ప్రదేశాలలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా సేవలను అందజేయాలన్నారు. శివసేవకులందరు కూడా సమయపాలన పాటించడం ఎంతైనా అవసరమన్నారు సేవా సమయంలో భక్తులు అడిగే సమాచారాన్ని కూడా సేవకులు ఓపికతో తెలియజేయాలన్నారు. ఈ సాధారణ సమాచారాన్ని దేవస్థానమే శివసేవకులకు సమకూరుస్తుందన్నారు. దేవస్థాన అధికారులు, సిబ్బంది అందరు కూడా శివసేవకులకు పూర్తి సహయ సహకారాలు అందిస్తారన్నారు దేవస్థానం అధికారులతో తగు సమన్వయం చేసుకుంటూ స్వచ్ఛందసేవకులు స్వచ్ఛందసేవలు అందించాలన్నారు సమావేశంలో శివసేవకుల విభాగపు సహాయ కార్యనిర్వహణాధికారి ్. వెంకటేశ్వరరావు, పర్యవేక్షకురాలు టి. హిమబిందు తదితర సిబ్బంది, స్వచ్ఛందసేవా సంస్థల నిర్వాహకులు పాల్గొన్నారు.





సమావేశంలో శివసేవకులకు సూచనలు ఇస్తున్న ఈవో శీనివాసరావు
సమావేశానికి హాజరైన శివసేవకులప్రతినిధులు ఆలయ అధికారులు

# గ్రామీణ ఉపాధికి మెరుగైన హామీ

**పెద్దకడబూరు (తెలుగోడు), జనవరి 5 :**
కేంద్రంలోని ఎన్డీఏ, రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం గ్రామీణ ఉపాధికి మెరుగైన భరోసా కల్పిస్తుందని ఈఓఆర్డీ జయరాముడు, ఏపీవో చంద్రశేఖర్ స్పష్టం చేశారు. సోమవారం పెద్దకడబూరు మండల పరిధిలోని కల్లుకుంట, కంబళదిన్నె, జాలవాడి, చిన్నతుంబళం, ముచ్చిగిరి, కంబదహాల్ తదితర గ్రామాల్లో వికసిత్ భారత్ జీ రామ్ జీ, స్వచ్ఛ సంక్రాంతిపై గ్రామ సర్పంచుల అధ్యక్షతన గ్రామసభలు నిర్వహించారు. జాలవాడిలో సర్పంచ్ మల్లమ్మ, కంబళదిన్నెలో సర్పంచ్ తిమ్మక్క, కంబదహాల్ లో గ్రామ సర్పంచ్ దస్తగిరి, కల్లుకుంటలో సర్పంచ్ ఇస్మాయిల్, చిన్నతుంబళంలో సర్పంచ్ బసమ్మ, ముచ్చిగిరిలో సర్పంచ్ హనుమంతు అధ్యక్షతన గ్రామసభలు జరిగాయి. ఈ సందర్భంగా ఈఓఆర్డీ జయరాముడు, ఏపీవో చంద్రశేఖర్ మాట్లాడుతూ వికసిత్ భారత్ జీ రామ్ జీ ద్వారా గ్రామీణ ప్రాంతాలలో ఏడాదిలో కూలీలకు 125 రోజులు కూలీలకు పని దినాలు కల్పిస్తామని తెలిపారు. గ్రామాల్లోని కూలీలు వలసలు వెళ్లకుండా ఉపాధి పనులకు హాజరు కావాలని హితవు. ప్రభుత్వం నిర్ణయించిన ఖచ్చితమైన కొలతల్లో పనులు చేస్తే మంచి వేతనం లభిస్తుందన్నారు. ఈ అవకాశాన్ని కూలీలందరూ సద్వినియోగం చేసుకోవాలని హితవు పలికారు. అలాగే ఆయా గ్రామాలలో చేపట్టే పనులకు సంబంధించి గ్రామసభలలో చదివి వినిపించారు. ఉపాధి హామీ పనులపై ఏకగ్రీవ తీర్మాణం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల ఆర్గనైజింగ్ సెక్రటరీలు ముక్కన్న, మునెప్ప, టీడీపీ గ్రామ అధ్యక్షులు బోయ యంకన్న, మాజీ ఎంపీటీసీ కేపీ యల్లప్ప, టీడీపీ నాయకులు వీరేష్ గౌడ్, మాల శివ, నాగేంద్ర, మాల శివ, బెల్లం ఈరన్న, వెంకటేష్, పంచాయతీ సెక్రటరీలు దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.





జాలవాడిలో గ్రామసభ నిర్వహిస్తున్న దృశ్యం. కరపత్రాలను విడుదల చేస్తున్న ఈఓఆర్డీ జయరాముడు



చిన్నతుంబళంలో గ్రామసభ జరుగుతుందన్న దృశ్యం



ముచ్చిగిరిలో గ్రామ సర్పంచ్ హనుమంతు అధ్యక్షతన గ్రామసభ జరుగుతున్న దృశ్యం. కంబదహాల్ గ్రామసభలో మాట్లాడుతున్న గ్రామ సర్పంచ్ దస్తగిరి.
కంబళదిన్నె గ్రామసభలో మాట్లాడుతున్న ఏపీఓ చంద్రశేఖర్

# జగన్మోహన్ రెడ్డే రాయలసీమ ద్రోహి

**టీడీపీ నేతలు నరవ దంపతులు ..**

**పెద్దకడబూరు (తెలుగోడు), జనవరి 5 :**
మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డే అసలైన రాయలసీమ ద్రోహి అనే విషయాన్ని మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి తెలుసుకోవాలని టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి, టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి నరవ శశిరేఖ విమర్శించారు. సోమవారం పెద్దకడబూరులో వారు విలేకరులతో మాట్లాడుతూ రాయలసీమ ఎత్తిపోతల పథకం 2020 సంవత్సరంలోనే ప్రారంభించిన రెండు వారాలకే వైయస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలనలోనే ఆగిపోయిందన్నారు. ప్రాజెక్టు నిర్మాణానికి సరైన అనుమతులు తీసుకోవాలని ఆగస్టు 2020లోనే జాతీయ జలశక్తి మంత్రిత్వ శాఖ ఆదేశించిందని, కృష్ణా జలాల యాజమాన్యం బోర్డు కూడా అపెక్స్ కౌన్సిల్ అనుమతి తీసుకుని నిర్మాణం చేపట్టాలని ఆదేశించిందని తెలిపారు .ఇదే విషయాన్ని జాతీయ హరిత ట్రిబ్యునల్ కూడా ఆదేశించిందన్నారు. 2024లో కూడా మరొకసారి పర్యావరణ అనుమతులు తీసుకోవాలని హెచ్చరించడం జరిగిందని చెప్పినా వైసీపి ప్రభుత్వం అనుమతులు తీసుకోలేదని వారు ఆరోపించారు. కనీసం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కోర్టులో కౌంటర్ కూడా వేయలేదన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత న్యాయ నిపుణులతో చర్చించి, కోర్టులో కౌంటర్ వేసి 2025 మార్చిలో వాదనలను బలంగా వినిపించడం జరిగిందని గుర్తు చేశారు. ఈ నెల 22న విచారణ ఉందన్నారు. రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేయడానికి ఎన్డీఏ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని తెలిపారు. వీటిపై అవగాహన లేకుండా రాయలసీమ ప్రజలను తప్పుదారి పట్టించడానికి వైసీపి నాయకులు కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. వైసీపీ హయాంలో ఐదు సంవత్సరాల్లో రాయలసీమలోని నీటి ప్రాజెక్టులకు కేవలం రెండు వేల కోట్లు మాత్రమే ఖర్చుపెట్టారని తెలిపారు. కానీ కూటమి ప్రభుత్వ హయాంలో 18 నెలల్లోనే 8000 కోట్లు ఖర్చు చేసి నిర్లక్ష్యానికి గురై అసంపూర్తిగా ఉన్న హంద్రీనీవా సుజల స్రవంతి లాంటి ప్రాజెక్టులను పూర్తి చేయడం జరిగిందన్నారు . తెలంగాణ అసెంబ్లీలో రేవంత్ రెడ్డి రెండు తెలుగు రాష్ట్రాలు కలిసి కృష్ణానదిపై కర్ణాటకలో నిర్మిస్తున్న ఆల్మట్టి డ్యాం ఎత్తు పెంచే కార్యక్రమాన్ని అడ్డుకోవాలని సూచించిన మాటలను వక్రీకరించి చంద్రబాబుపై బురద చల్లడం కేవలం వైసీపీ ఉనికిని చాటుకోవడానికి చేస్తున్న పని మాత్రమే అని మీ మాటలకు మోసపోయే పరిస్థితిలో ప్రజలు లేరన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి రాయలసీమ ద్రోహి ఎవరో తెలుకొని మాట్లాడితే బాగుంటుందని హితవు పలికారు.



సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ నేతలు నరవ దంపతులు


# వికసిత్ భారత్ జీ రామ్ జీ రద్దు చేయాలి

**వ్యవసాయ కార్మిక సంఘం ఆందోళన..**

**పెద్దకడబూరు (తెలుగోడు), జనవరి 5 :**
వికసిత భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్ గార్ అజీవికా మిషన్ గ్రామీణ స్కీమ్ రద్దుచేసి, మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కేవీ నారాయణ డిమాండ్ చేశారు. పెద్దకడబూరు మండల పరిధిలోని కల్లుకుంట గ్రామంలో సోమవారం జరిగిన గ్రామసభలో వ్యవసాయ కార్మిక సంఘం సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వీకే నారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు ఈ. తిక్కన్న, గ్రామ కార్యకర్తలు గ్రామ పంచాయతీ కార్యదర్శికి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టం గ్రామీణ పేదలకు హక్కుగా ఉందని, అలాంటి చట్టాన్ని బీజేపీ ప్రభుత్వం స్కీమ్ గా మార్చిందని ఆరోపించారు. అదేవిధంగా 125 రోజులు పని దినాలు కల్పిస్తున్నామని ఆర్భాటంగా ప్రచారం చేస్తూ కేవలం 60 శాతం నిధులు కేంద్రం ఇస్తుందని మిగిలిన 40 శాతం నిధులు రాష్ట్ర ప్రభుత్వాలు ఖర్చు పెట్టాలని దొడ్డిదారిన జీవోలు తెచ్చి రాష్ట్ర ప్రభుత్వంపైన భారం వేసిందన్నారు. రాష్ట్రాలు ఖర్చు చేయలేకపోతే ఉపాధి హామీ చట్టాన్ని ఎత్తివేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అన్ స్కిల్డ్ లేబర్ ఉండేటవంటి చట్టంలో ఖర్చు మొత్తం కేంద్రమే భరించాలని ఉపాధి హామీ చట్టంలో స్పష్టంగా ఉందని, కానీ పని దినాలు పెంచి డబ్బులు మీరు ఇచ్చుకోండి అనే పద్ధతిలో చెప్పడం సరికాదని వారన్నారు. ఏ పని చేయాలనేది పేదలు గ్రామసభలో నిర్ణయించుకునే హక్కును తొలగించి మేము చెప్పిన పనులు చేయాలనే డిమాండ్ పెట్టడం సరికాదని తెలిపారు. పనులు కూడా సంవత్సరంలో ఎప్పుడు అడిగితే అప్పుడు పెట్టేదని, మేము నిర్ణయించిన తేదీల్లో మాత్రమే పనులు చేయాలని చెప్పడం దుర్మార్గమన్నారు. ఇప్పటికే దక్షిణ భారతదేశంలో ఉన్న రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ మినహా అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు వికసిత్ భారత్ జీ రామ్ జీ స్కీమ్ ను అమలు చేయమని తీర్మానం చేశాయన్నారు. పంజాబ్, పశ్చిమ బెంగాల్ లాంటి రాష్ట్రాలు సైతం వ్యతిరేకిస్తున్నాయని, ఏపీలోని కూటమి ప్రభుత్వం గ్రామసభలు పెడుతుందంటే స్కీమ్ ను నడుపుతామని అంగీకరించినట్లేనన్నారు. ఇలాంటి దుర్మార్గకరమైన స్కీమును రద్దు చేయకుండా గ్రామసభలు జరపడం దుర్మార్గమని, కేంద్రాన్ని గట్టిగా నిలదీయలేని దౌర్భాగ్య పరిస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని వారు విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని, ఉపాధి హామీ చట్టాన్ని కాపాడుకునేందుకు కలిసే శక్తులను, సంఘాలను, మేధావులను కలుపుకొని ముందుకు పోతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు శ్రీనివాసులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వ్యవసాయ కార్మిక సంఘం
జిల్లా ప్రధాన కార్యదర్శి కేవీ నారాయణ



అయోధ్య బాలరాముని సన్నిధిలో వాల్మీకి మహర్షి విగ్రహం వద్ద పుస్తకావిష్కరణ చేస్తున్న దృశ్యం

## అయోధ్య బాలరాముని సన్నిధిలో సుందరకాండం పుస్తకావిష్కరణ

**పెద్దకడబూరు (తెలుగోడు), జనవరి 5 :**
పెద్దకడబూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భాషోపాధ్యాయురాలుగా పనిచేస్తున్న సువర్ణ జోషి రచించిన శ్రీమద్వాల్మికి రామాయణంలోని ఃసుందరకాండం పుస్తకావిష్కరణ అయోధ్యలోని బాలరాముని సన్నిధిలో కుటుంబ సమేతంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శ్రీ రామ చరితలోని అత్యంత సుందరమైన సుందరకాండమును ఎంచుకొని రాయడం జరిగిందన్నారు. రామ నామము మరియు రామకథ శ్రవణము ఆద్యంతం కడు రమణీయమైనదని, అందుకని నా తొలి పుస్తకంగా శ్రీమద్వాల్మీకీ విరచిత రామాయణములోని సుందరకాండమును వచన కావ్యంగా మలచడం జరిగిందని తెలిపారు. అయోధ్య బాలరాముని సన్నిధిలో కవికోకిల, ఆదికవి బిరుదాంకితులు వాల్మీకి మహర్షి వారి విగ్రహం ఎదుట సుందరకాండము పుస్తకమును కుటుంబ సభ్యులతో కలిసి ఆవిష్కరించడం జరిగిందని సూచించారు. ఈ పుస్తకానికి ముందుమాట అందించిన మల్లినాథసూరి కళాపీఠం ఏడుపాయల సంస్థాన్ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు డా.దృశ్యకవి అమరకుల చక్రవర్తికి, జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షులు బి.వెంకట్ కవికి, కర్నూలు జిల్లా నవ్యాంధ్ర రాష్ట్ర రచయిత్రుల సంఘం ప్రధాన కార్యదర్శి దండెబోయిన పార్వతీకి ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



సుందరకాండం పుస్తకావిష్కరణ చేస్తున్న
భాషోపాధ్యాయురాలు సువర్ణ జోషి

## దర్గా సయ్యద్ కాసింబి రెండవ ఉరుసు

**వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత దేశాయ్ ప్రహల్లాద ఆచారి**

**కౌతాళం (తెలుగోడు), జనవరి 5 :**
కౌతాళం ఉరుకుంద రహదారిలో ఈసనాలు దగ్గర వెలసిన దర్గా సయ్యద్ ఖాదర్ భాషా సాహెబ్ ఉరుసు దర్గా సయ్యద్ కాసింబి రెండవ ఉరుసు సందర్భంగా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన దర్శించుకున్న సందర్భంగా పాల్గొన్న టిడిపి నాయకులు అనంతరం దర్గా సయ్యద్ షా ఖాజా పీర్ సాహెబ్ (చిన్న తాత) ప్రత్యేక ఫాతేలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కౌతాళం మండలం అధ్యక్షులు దేశాయ్ ప్రహల్లాద ఆచారి సర్పంచ్ పాల్ దినకర్ ఎంపీపీ బుజ్జి స్వామి మాజీ సర్పంచ్ అవతారం వద్దే రామ్ చ్చర తిక్కయ్య సమద్ వద్దే ఉశేని వద్దే అంజి నాగరాజ్ పూజారి లింగన్న వైఎస్ఆర్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



చిన్న తాతను సన్మానించిన దేశాయ్ ప్రహల్లాద ఆచారి



నూతనంగా ఎన్నికైన మహిళా సమాఖ్య మండల కార్యవర్గ సభ్యులు

# మహిళా సమాఖ్య మండల కార్యవర్గం ఎన్నిక

### మండల ఏపీఎం సురేష్ బాబు..

**అట్లూరు (తెలుగోడు), జనవరి 5:**
అట్లూరు మండల కేంద్రంలోనీ శ్రీ శక్తి కార్యాలయంలో సోమవారం మహిళ సమాఖ్య మండల నూతన కార్యవర్గాన్ని మహిళా సమాఖ్య మండల అధ్యక్షరాలుగా జ్యోతి, మండల ఉపాధ్యక్షరాలుగా, విజయలక్ష్మ , కార్యదర్శి గా లక్ష్మదేవి, సంయుక్త కార్యదర్శిగా సుబ్బలక్షమ్మ , కోశాధికారిగా బుజ్జమ్మ లను ఎన్నుకోవడం జరిగింది. అనంతరం అట్లూరు మండల ఏపీఎం సురేష్ బాబు, అశోక్ రెడ్డి, వెంకట రాధిక, నరసింహులు ఎన్నికైన సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో వెలుగు సీసీలు సిబ్బంది కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



నెల్లూరు జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్

# జిల్లా కలెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్యే డా.పాశం సునీల్ కుమార్

**గూడూరు(తెలుగోడు), డిసెంబర్ 5**
నెల్లూరు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లాను గూడూరు ఎమ్మెల్యే డా.పాశం సునీల్ కుమార్ మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. జిల్లా అధ్యక్షులు బీద రవిచంద్ర, వెంకటగిరి శాసన సభ్యులు కురుగొండ్ల రామకృష్ణతో కలసి శాలువాతో సత్కరించి పుష్ప గుచ్చం అందించారు.



నెల్లూరు జిల్లా ఎస్పీని సత్కరించిన గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్

# జిల్లా ఎస్పీని సత్కరించిన ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్

**గూడూరు(తెలుగోడు), డిసెంబర్ 5**
నెల్లూరు జిల్లా ఎస్పీ అజిత వేజెండ్లని ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా అధ్యక్షుడు బీద రవిచంద్రతో కలసి శాలువాతో సత్కరించి పుష్ప గుచ్చం అందించారు.

# ఆర్‌డిఓ ఆనంద్ కుమార్‌ను కలిసిన జనసేన నాయకులు

**రోళ్ల (తెలుగోడు), జనవరి 5 :**
మడకశిర ఆర్‌డిఓ కార్యాలయంలో ఆనంద్ కుమార్‌ని సోమవారం నియోజకవర్గం జనసేనపార్టీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమానికి మడకశిర నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త టి.రంగస్వామి మడకశిర టౌన్ అధ్యక్షులు యశ్వంత్ రొళ్ళ మండలం ఉపాధ్యక్షులు గోపి, జనసేన రాఘవేంద్ర,టౌన్ ఉపాధ్యక్షులు పవన్ కళ్యాణ్, సినీయర్ నాయకులు రాధాక్రిష్ణ, వీరమహిళ భాగ్యలక్ష్మ, నాయకులు ఎచ్.ఆర్.పాళ్యం రామాంజనేయులు పాల్గొన్నారు.ఈసందర్భంగా ఆర్ డి ఓ ఆనంద్ కుమార్ ని జనసేన నాయకులు ఘనంగా సన్మానించారు.



ఆర్డీవో ఆనంద్ కుమార్‌ని సన్మానిస్తున్న జనసేన నాయకులు

# విద్యుత్ సంస్కరణలతో ప్రజలకు ఊరట

**విజయవాడ (తెలుగోడు), డిసెంబర్ 5**
ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్‌గా ముందుకు సాగుతున్నాయని టిడిపి నాయకురాలు అనురాధ అన్నారు. మేనిఫెస్టోలో పేర్కొనకపోయినా, ప్రజలపై భారం తగ్గించాలనే ఉద్దేశంతో సీఎం చంద్రబాబు విద్యుత్ చార్జీలను తగ్గించి గొప్ప నిర్ణయం తీసుకున్నారని ఆమె కొనియాడారు. 2019లో వైఎస్ జగన్ అధికారం చేపట్టే నాటికి ఆంధ్రప్రదేశ్‌ను మిగులు విద్యుత్ రాష్ట్రంగా నిలిపిన ఘనత చంద్రబాబుదేనని గుర్తుచేశారు. అయితే, వైఎస్ జగన్ తన అవివేకపూరిత నిర్ణయాలతో విద్యుత్ రంగాన్ని పూర్తిగా అప్పులపాలు చేశారని విమర్శించారు.

# దిగుబడుల అంచనాకే పంటకోత ప్రయోగాలు

### ఉన్నతాధికారులకు నివేదిక.. మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకటకృష్ణారెడ్డి..

**ముద్దనూరు (తెలుగోడు), జనవరి 5:**
పంటల కోతల దిగుబడిని అంచనా వేస్తూ ఉన్నతాధికారులకు సమాచారం ఇస్తామని మండల వ్యవసాయ అధికారి మా రెడ్డి వెంకటకృష్ణారెడ్డి పేర్కొన్నారు. మండల ప్రజలుచింతకుంట గ్రామంలో వరి పంట కోత ప్రయోగాన్ని సోమవారం వ్యవసాయ అధికారి ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ లో సాగు చేసిన వరి పంటలో ఎంపిక కాబడిన ప్లాట్ లల్లో 5ఠి5మీటర్ల దూరంలో పంట కోత ప్రయోగంను ప్రాథమిక కార్యకర్త సుధాకర్ ఆధ్వర్యంలో ప్రయోగం నిర్వహించారు.ఇందులో భాగంగానే గ్రామంలోని రైతు వంగల ఎల్లారెడ్డి రైతు పొలంలో 5ఠి5 మీటర్ల దూరంలో ప్రయోగం చేయగా 9.950 కిలోలు దిగుబడి వచ్చింది అని తెలిపారు.సరాసరి ఎకరానికి 22 బస్తాలు దిగుబడి వస్తుంది అన్నారు.అలాగే పంజ గాళ్ల శ్రీదేవి అనే రైతు పొలంలో 5ఠి5 మీటర్ల దూరంలో పంట కోత ప్రయోగము చేయగా 11.250కిలోల దిగుబడి వచ్చింది అన్నారు.సరాసరి ఎకరానికి 24 బస్తాలు దిగుబడి వస్తుంది అన్నారు.ప్రతి సంవత్సరం పంట కోత ప్రయోగాలను ఉన్నతాధికారులు ఇచ్చిన ఆదేశాల ప్రకారం ,ఇచ్చిన రాండం నెంబర్ల ప్రకారం ,ప్లాట్స్ ను ఎంపిక చేసి ,ప్రయోగాలను నిర్వహిస్తారని తెలిపారు.పంట కోత ప్రయోగాలు చేయడం వలన ప్లాట్ లో దిగుబడి ఎంత మేరకు వచ్చింది, గ్రామంలో దిగుబడులు ఏ మేరకు ఉన్నాయి, మండలం లో ,డివిజన్ లో,జిల్లా స్థాయిలో ఏ మేరకు దిగుబడులు వస్తున్నాయి అనే విషయాలను తెలుసుకోవడం జరుగుతుంది అన్నారు.రాష్ట్ర స్థాయిలో దిగుబడులు అంచనా వేసి కావాల్సిన ఆహార ధాన్యాల ఉత్పత్తులు సరిపడా ఉన్నాయా లేదా లేకపోతే దిగుమతి చేసుకోవడం,ఎక్కువ ఉన్నట్లయితే ఎగుమతి చేయడం మొదలగు అంశాలను ఈ ప్రయోగాల ద్వారా అంచనా వేసి ఉన్నతాధికారులు ప్రభుత్వానికి నివేదికలు అందిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతులు, వి ఏ ఏ సి.సుధాకర్ ,గ్రామ నౌకర్ ఓబులేసు పాల్గొన్నారు.



పంటను పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకటకృష్ణారెడ్డి



వ్యవసాయ అధికారి సమక్షంలో ధాన్యాన్ని తూకం వేస్తున్న రైతు

# స్వచ్ఛతా పంచాయతీలుగా చేద్దాం

### ఎంపీడీవో రాధాకృష్ణవేణి..

**ముద్దనూరు (తెలుగోడు), జనవరి 5:**
మండలంలోని ప్రతి పంచాయతీలో ఉన్న ప్రతి గ్రామాన్ని అధికారులు, ప్రజా ప్రతినిధులు, పారిశుద్ధ్య కార్మికులు, ప్రజలు, సంయుక్తంగా కలసి స్వచ్ఛ మండలంగా చేయాలని ఎంపీడీవో రాధాకృష్ణ వేణి పేర్కొన్నారు. స్థానిక మండల అభివృద్ధి కార్యాలయంలో సోమవారం ప్రభుత్వ ఆదేశానుసారం జరుగుతున్న గ్రామ సభలకు డివిజన్ మండల, గ్రామం స్థాయి అధికారులు పారిశుద్ధ కార్మికులు సమావేశానికి హాజరయ్యారు. గ్రామాలు పరిశుభ్రంగా ఉండాలంటే పారిశుద్ధ్య కార్మికులకు, ప్రజలు సహకరించాలని అన్నారు. అలాగే ఏపీవో గంగయ్య మాట్లాడుతూ, జాతీయ మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి పథకం, పేరును కేంద్ర ప్రభుత్వం మార్పులు చేస్తూ మరిన్ని ప్రజలకు రైతులకు అందుబాటులో మరికొన్ని పథకాలను అనుసంధానం చేస్తూ, ఆ పథకం పేరును వి.బి.జి.ఆర్.ఏ.ఎం.జి. గా నామకరణం చేసిందన్నారు. అనంతరం మేజర్ పంచాయతీలోని పారిశుద్ధ్య కార్మికులను, ఏపీడి రామలింగారెడ్డి, ఎంపీడీవో రాధాకృష్ణ వేణి, ఏపీ ఓ గంగయ్య, డిప్యూటీ ఎంపీడీవో వీరభద్రుడు తదితర మండల అధికారులు కార్మికుల సేవలను గుర్తించి సన్మానించారు.



మాట్లాడుతున్న ఎంపీడీవో రాధాకృష్ణ వేణి



పారిశుద్ధ్య కార్మికులను సన్మానించిన దృశ్యం

# కూటమి ప్రభుత్వంలో విద్యుత్ చార్జీలు తగ్గించాం

### ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి..

**ఇందుకూరుపేట (తెలుగోడు), డిసెంబర్ 5**
ఇందుకూరు పేట మండలం కొత్తూరు గ్రామంలో రోడ్లు, డ్రైన్లు తదితర అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు మరియు పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణి కార్యక్రమంలో పాల్గొనేందుకు విచ్చేసిన ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డిల కు టిడిపి కార్యకర్తలు, విపిఆర్ అభిమానులు పూల వర్షం కురిపిస్తూ మేళతాళాలతో ఘన స్వాగతం పలికారు. జై విపిఆర్, విపిఆర్ దంపతులు అభివృద్ధి ప్రదాతలంటూ నినాదాలు చేస్తూ యువత బైక్ ర్యాలీ నిర్వహించారు. వేమిరెడ్డి దంపతుల రాకతో కొత్తూరు గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా వేమిరెడ్డి దంపతులు రోడ్లు, డ్రైన్లు మరియు విలేజ్ హెల్త్ సెంటర్ కు సంబంధించిన ప్రారంభోత్సవ శిలా ఫలకాలు ఆవిష్కరించారు. అనంతరం ఇందుకూరు పేట మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులకు 4,819 పట్టాదార్ పాస్ పుస్తకాలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ సంక్షమం అభివృద్ధి సమపాళ్లలో అమలు చేయగల సత్తా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే ఉందన్నారు. 2 కోట్ల 50 లక్షల రూపాయలు కొత్తూరు గ్రామ అభివృద్ధికి వెచ్చించడం సంతోషంగా ఉందన్నారు. ఆర్థిక పరిస్థితి అనుకూలించక పోయినా ఎన్నికల సందర్భంగా ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేసి సీఎం చంద్రబాబు తన పరిపాలనా దక్షత చాటి చెప్పారన్నారు. రాష్టాభివృద్ధే లక్ష్యంగా సుపరిపాలన అందిస్తున్న చంద్రబాబు నాయుడుకి ప్రజలు అండగా నిలవాలని పిలుపునిచ్చారు.
ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ గత ఐదేళ్లలో తట్టెడు మట్టికి నోచుకోని గ్రామాలను అభివృద్ధికి చిరునామాగా మార్చాలన్నదే తన లక్ష్యమన్నారు. ఆడపడుచుగా ప్రజలు తన పట్ల చూపిస్తున్న ఆదరాభిమానాలకు ఆమె ధన్యవాదాలు తెలియ చేశారు. తాను ఎమ్మెల్యేగా ఎన్నికయ్యాక కొత్తూరు పంచాయతీ పరిధిలో జరిగిన అభివృద్ధి పనులను వివరించారు. 65 లక్షల 90 వేలతో డ్రైన్లు, 86 లక్షలతో విలేజ్ హెల్త్ సెంటర్స్ మరియు స్కూల్ కాంపౌండ్ వాల్ నిర్మాణం పూర్తి చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. కొత్తూరు పంచాయతీ పరిధిలో సిమెంట్ రోడ్ల కోసం దాదాపు 1 కోటి రూపాయలు కేటాయించామని అందులో పూర్తి పూర్తయినవి ప్రారంభోత్సవాలు, కొత్తవి శంఖుస్థాపనలు చేస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన గత 19 నెలల్లో కొత్తూరు గ్రామాభివృద్ధికి 2 కోట్ల 50 లక్షలు కేటాయించడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తీసుకొచ్చి రైతులకు మనశ్శాంతి లేకుండా చేస్తే కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రభుత్వ రాజముద్రతో రైతులకు పట్టాదార్ పాస్ పుస్తకాలు అందచే స్తుంద న్నారు.ట్రూ అప్ పేరుతొ గత ప్రభుత్వం 9 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి రాష్ట్ర ప్రజలపై పెనుభారం మోపితే.. ట్రూ డౌన్ అమలు ద్వారా విద్యుత్ ఛార్జీల్లో యూనిట్ కు 13 పైసలు తగ్గించి అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తామన్న మాట నిలబెట్టుకున్నారు సిఎం చంద్రబాబు నాయుడుకి ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 4 వేల 498 కోట్ల రూపాయల ట్రూఅప్ భారాన్ని ప్రభుత్వమే భరించేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుచెప్పడం ఒక చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారన్నారు. గత ప్రభుత్వ పాలనలో అక్వా రైతులకు యూనిట్ కు 3 రూపాయల 50 పైసలు వసూలు చేస్తే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చంద్రబాబు గ్గారు 1 రూపాయ 50 పైసలకు తగ్గించిన విషయాన్ని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఇందుకూరు పేట మండల తహసీల్దార్ మురళి, మండల పార్టీ అధ్యక్షులు ఏకొల్లు పవన్ కుమార్ రెడ్డి, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి చెంచు కిషోర్ యాదవ్, సాగునీటి సంఘ అధ్యక్షులు దేవిరెడ్డి రవీంద్ర రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు పిఎల్ రావు, కోడూరు కమలాకర్ రెడ్డి, బెజవాడ వంశీకృష్ణారెడ్డి, తెలుగుయువత అధ్యక్షులు కదురు చంద్రారెడ్డి, స్థానిక నాయకులు ముంగర గోపాల్ లతో పాటు టిడిపి యూనిట్, క్లస్టర్, బూత్ కమిటీ కన్వీనర్లు మరియు జనసేన బిజెపి నాయకులు పాల్గొన్నారు.



కొత్తూరు గ్రామంలో పర్యటించిన వేమిరెడ్డి దంపతులు

# బెస్త కార్పొరేషన్‌కు న్యాయం చేస్తాం

### ఘనంగా బెస్త కార్పొరేషన్ పాలకమండలి ప్రమాణస్వీకారం.. మంత్రి సవిత..

**విజయవాడ (తెలుగోడు), డిసెంబర్ 5**
విజయవాడలోని గొల్లపూడి బీసీ భవన్ లో ఏపీ బెస్త సంక్షమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ పాలక మండలి ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీసీ సంక్షమ శాఖ మంత్రి సవిత హాజరయ్యారు. బెస్త కార్పొరేషన్ కు న్యాయం చేస్తామని మంత్రి సవిత స్పష్టం చేశారు. నిధులను కూడా త్వరలో విడుదల చేస్తామని చెప్పారు. అనంతరం బెస్త కార్పొరేషన్ పాలక మండలి ప్రమాణస్వీకారం సందర్భంగా చైర్మన్, డైరెక్టర్లతో మంత్రి సవిత ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బెస్త సామాజిక వర్గానికి చెందిన ప్రతినిధులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. బెస్త సంక్షమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ బొమ్మన్ శ్రీధర్, డైరెక్టర్లుగా ప్రమాణ స్వీకారం చేసిన వారందరికీ బెస్త సామాజిక వర్గానికి చెందిన ప్రతినిధులు బొకేలు అందజేసి శాలువాలు కప్పి అభినందించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల ఎమ్మెల్యే వేగేశ్న నరేంద్రవర్మ, పూతలపట్టు ఎమ్మెల్యే కలికిరి మురళీ మోహన్, ఏపీ బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు జి. చంద్రమౌళి, ఏపీ బెస్త సంక్షమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ బొమ్మన్ శ్రీధర్, డైరెక్టర్లు పవన్ కుమార్, శ్రీనివాస్, మనోహర్, పళని, తిరుమగళ్ , అమరావతి, మానా చంద్రశేఖర్, భాస్కర్, సోమయ్య, శ్రీధర్, రామాంజనేయులు, సుబ్బయ్య, మల్లికార్జున, పలు కార్పొరేషన్ల చైర్మన్లు పేరెపి ఈశ్వరరావు, కొల్లు పెద్దిరాజు, సీహెచ్.పాపారావు, పలువురు డైరెక్టర్లు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





ఆటో డ్రైవర్లకు కంటి పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్లు

# ఆటో డ్రైవర్లకు కంటి పరీక్షలు

### ఎస్ఐ ధనుంజయుడు..

**దువ్వూరు (తెలుగోడు), జనవరి 5 :**
దువ్వూరు మండల కేంద్రంలో 37వ జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా సోమవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆటో డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ సురేష్ బాబు మరియు అప్తాల్మిక్ ఆఫీసర్ చంద్రమౌళి ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు కంటి పరీక్షలు నిర్వహించి, తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ ధనుంజయుడు మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల నివారణలో డ్రైవర్ల కంటి చూపు కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. డ్రైవర్లు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని, ముఖ్యంగా కంటి చూపు సరిగ్గా ఉన్నప్పుడే సురక్షత ప్రయాణం సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో డ్రైవర్ల క్షమం కోరి ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఆరోగ్య శాఖ సిబ్బంది ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.




గ్రామ సభలో పాల్గొన్న అధికారులు

# దువ్వూరులో స్వచ్ఛ సంక్రాంతి ఉపాధి హామీ పథకం పేరు మార్పు

### యంపిడీవో సుబ్బారెడ్డి ..

**దువ్వూరు (తెలుగోడు), జనవరి 5:**
దువ్వూరులో ඃస్వచ్ఛ సంక్రాంతిඃ కార్యక్రమంలో భాగంగా సోమవారం దువ్వూరు గ్రామ పంచాయతీ పరిధిలో విస్తృత పారిశుధ్య పనులు (శానిటేషన్ డ్రైవ్) నిర్వహించారు. సర్పంచ్ దండు చెన్నారాయుడు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జె. సుబ్బారెడ్డి, తహసిల్దార్ సంజీవరెడ్డి పాల్గొన్నారు. చెత్త రహిత గ్రామాలే లక్ష్యం అన్నారు. తడి-పొడి చెత్తను వేరు చేసి గ్రామాలను క్లీన్ అండ్ గ్రీన్ గా ఉంచాలని కోరారు. ఉపాధి హామీ పథకం పేరు ఇకపై ඃవి.పి.జి. రాంజీඃ గా మారింది. ఏప్రిల్ 1 నుండి ఇది అమలులోకి రానుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవోలు హరికృష్ణ యాదవ్, వెంకట రమణారెడ్డి, ఏపీఓ లక్ష్మనారాయణ, పంచాయతీ కార్యదర్శి సంధ్య, టీడీపీ నాయకులు వెంకటసుబ్బయ్య నాయుడు, శెట్టి నాగరాజు యాదవ్, బందే ఖాన్, ఉపాధి హామీ సిబ్బంది, కూలీలు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి

### రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ఆగిపోవడానికి కారణం జగన్ రెడ్డే కారణం.. రాయలసీమ గురించి మాట్లాడే నైతిక హక్కు జగన్, వైసీపీ నేతలకు లేదు... మడకశిర ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు

**మడకశిర, (తెలుగోడు), డిసెంబర్ 5**
రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్‌పై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూటమి ప్రభుత్వానికి, చంద్రబాబుకి వ్యతిరేకంగా అసెంబ్లీ సాక్షిగా చేసిన వ్యాఖ్యలను తక్షణమే వెనక్కి తీసుకోవాలని మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు, శ్రీ సత్యసాయిజిల్లా టీడీపీ అధ్యక్షులు ఎం.ఎస్.రాజు డిమాండ్ చేశారు. రాయలసీమలో ప్రతి ఎకరానికి నీళ్లు ఇవ్వాలనే సంకల్పంతో అనునిత్యం తపించేటువంటి విజనరీ లీడర్, రాయలసీమ అభివృద్ధి ప్రధాత, ముఖ్యమంత్రి చంద్రబాబుకి వ్యతిరేకంగా రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర ప్రజలను తప్పుదోవ పట్టించేలా ఉన్నాయని అభిప్రాయపడ్డారు. ఈ మేరకు ఎం.ఎస్.రాజు ఆదివారం మీడియాతో మాట్లాడారు.




రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు ఆగిపోవడానికి, ముఖ్యమంత్రి చంద్రబాబుగారికి ఎలాంటి సంబంధం లేదన్నారు. జగన్మోహన్ రెడ్డి అధికారంలో ఉండగా ఈ లిఫ్ట్ ఇరిగేషన్ నిర్మాణానికి అవసరమైన అనుమతులను తీసుకోలేదన్నారు. దీంతో తెలంగాణ ప్రభుత్వం నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్(ఎన్జీటీ) మరియు కేంద్ర ప్రభుత్వాన్ని ఆశ్రయించిందన్నారు. ఈ కేసులను విచారించిన ఎన్జీటీ మరియు కేంద్ర ప్రభుత్వం రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనులను నిలిపివేసింది. ఈ విషయాన్ని రేవంత్ రెడ్డి తన రాజకీయ స్వలాభం కోసం, తన గొప్పతనాన్ని చెప్పుకోవడం కోసం చేసిన ప్రయత్నం పూర్తిగా చంద్రబాబుగారి ప్రతిష్టను దెబ్బతీసేలా ఉన్నాయన్నారు. ఇది ఏమాత్రం సమంజసం కాదన్నారు. రాయలసీమలోని చివరి భాగం వరకు కృష్ణా జలాలను తీసుకొచ్చిన ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈరోజు రాయలసీమ సస్యశ్యామలంగా ఉందంటే దానికి కారణం తెలుగుదేశం ప్రభుత్వం అన్నారు. అన్న ఎన్టీఆర్, చంద్రబాబుగారు రాయలసీమ కోసం హంద్రీనీవా, సుజల స్రవంతిని తీసుకొచ్చారు. అలాగే రాయలసీమకు తాగు, సాగు నీటి ప్రాజెక్టులు తెచ్చిన ఘనత చంద్రబాబుగారిది. జగన్మోహన్ రెడ్డి తన ఐదేళ్ల పాలనలో రాయలసీమ నీటి ప్రాజెక్టులకు చేసింది శూన్యం. జగన్మోహన్ రెడ్డి రాయలసీమ ద్రోహిగా చరిత్ర హీనుడిగా మిగిలిపోతారన్నారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు తన అహంకారం వల్లే ఆగిపోయిందని తెలిసినా జగన్మోహన్ రెడ్డి ఆ నింద తనపైకి రాకుండా ఉండాలనే దురుద్దేశంతో సాక్ష మీడియాలో చంద్రబాబుపై, కూటమి ప్రభుత్వంపై విష ప్రచారం చేస్తున్నాయన్నారు. దీన్ని తెలుగుదేశంపార్టీ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి s వాస్తవాలు తెలుసుకోవాలని, చంద్రబాబుగారికి వ్యతిరేకంగా చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నానమని ఎం.ఎస్.రాజు అన్నారు.

# మారిషస్ అధ్యక్షుడితో సీఎం చంద్రబాబు భేటీ

**గుంటూరు (తెలుగోడు), జనవరి 5 :**
మారిషస్ అధ్యక్షుడు ధరమ్ బీర్ గోకుల్ తో సీఎం చంద్రబాబు మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. 3వ ప్రపంచ తెలుగు మహాసభలకు హాజరైన ముఖ్యమంత్రి... ఆ కార్యక్రమం అనంతరం మారిషస్ అధ్యక్షుడితో భేటీ అయ్యారు. సీఎం చంద్రబాబు, మారిషస్ అధ్యక్షుడు వివిధ అంశాలపై చర్చించుకున్నారు. ఏపీలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను సీఎం చంద్రబాబు మారిషస్ అధ్యక్షుడు ధరమ్ బీర్ గోకుల్ కు వివరించారు. ఈ సందర్భంగా మారిషస్ లో నివసిస్తున్న తెలుగు వారి యోగక్షమాలను ముఖ్యమంత్రి చంద్రబాబు అడిగి తెలుసుకున్నారు.





మాట్లాడుతున్న ఎస్ఐ శోభారాణి

## అగలి జడ్ పి హెచ్ ఎస్‌లో వందరోజుల కార్యాచరణ ప్రణాళిక

### ఎంఇఓ -2 సి ఎస్ నాయుడు..

**అగళి (తెలుగోడు), జనవరి 5 :**
స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వందరోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమం లో జరుగుతున్న విధానాన్ని సోమవారం ఎం ఇ ఓ -2 చంద్రశేఖర్ నాయుడు పరిశీలించారు. క్లాసులోని విద్యార్థులు అందరూ హాజరైనారు. ఇలాగే ప్రతిరోజు హాజరై శ్రద్ధగా చదివి 100 శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా కృషి చేయాలని తెలియజేసారు. సోమవారం నుంచి ప్రారంభమైన ఎఫ్ ఎ 3 పరీక్షలు పరిశీలించారు. ఎఫ్ ఎ 3 పరీక్షలో ఓఎంఆర్ నందు పార్ట్ ఈ లో వీటికి జవాబులు ఆ విభాగం నందు రాసి వచ్చిన మార్కులను పార్ట్ ఈ లో టూల్ 1 నందు మార్కులు నమోదు చేయాలన్నారు. టూల్ 2లో ఎఫ్ఏ 3 (టిఎఆర్ ఎల్ మిడ్లిన్ ఎగ్జామ్స్)వాటికి సంబంధించిన ఏ స్థాయిలో ఉన్నారో నిర్ధారణ చేసి వాటిని టూల్ 2 రాసి మార్కులను ఓఎంఆర్ నందు విభాగం ఈ లో టూల్ 2 కింద నమోదు చేయాలని ఎఫ్ ఎ 2 పరీక్ష సమయంలో ఇచ్చిన ప్రశ్నాపత్రాలు నందు శాంపుల్ మూడు,నాలుగు ను ఉపయోగించాలని ఒక విద్యార్థికి మూడవ శాంపిల్ ఇస్తే, మరొక విద్యార్థికి నాలుగవ శాంపిల్ ఇవ్వాలి. ఇలా 3,4 శాంపిల్ లో ఉన్న వాటికి రాయించాలన్నారు. టూల్ 3బీ ప్రాజెక్టు పని ఈ విభాగం నందు పిల్లలు రాసి వచ్చిన మార్కులను ఓఎంఆర్ లో విభాగం ఈ నందు టూల్ 3 కింద నమోదు చేయాలి. అలాగే ప్రధానోపాధ్యాయులు గుడ్లు,చిక్కిలు మీరు ఎన్ని తీసుకున్నారో గుడ్లు చిక్కిలను అంతే తీసుకున్నట్లుగానే నమోదు చేయాలని డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం రుచి చూసారు. ఈ సమావేశంలో స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్ ఐ పాల్గొని మహిళల భద్రత హక్కులు తదితర అంశాలపై ప్రసంగిం స్తూ విద్యార్థులకు సలహాలు సూచనలిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మస్తాన్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## సోషియల్ ఆడిట్ గ్రామసభల షెడ్యూల్ విడుదల

**రోళ్ల (తెలుగోడు), జనవరి 5 :**
మండలంలో ఉపాధిహామి పథకం 2024 ఏప్రిల్ 1 నుంచి 2025 మార్చి 31 వరకు జరిగిన పనులపై భగవాన్, హనుమంతరాయప్ప, రాజేష్ చేసిన సోషియల్ ఆడిట్ నివేదికను చదివి వినిపించడానికి గ్రామసచివాలయ వారిగా షెడ్యూల్ ప్రకటించినట్లు ఎంపీడీఓ నాగేశ్వరావు శాస్త్రి, ఎపిఓ ఓబుళప్ప తెలిపారు. రత్నగిరి గ్రామసచివాలయంలో 5న మధ్యాహ్నం 12 గంటలకు గ్రామసభ ఉంటుందన్నారు. అలాగే బిజి హళ్లి గ్రామసచివాలయంలో 7న మధ్యాహ్నం 2 గంటలకు,మల్లినమడుగు గ్రామసచివాలయంలో 8న ఉదయం 10 గంటలకు గ్రామసభ ఉంటుందన్నారు. కాకి గ్రామసచివాలయంలో 9న మధ్యాహ్నం 3 గంటలకు గ్రామసభ ఉంటుందని,హొట్టేబెట్టా గ్రామసచివాలయంలో ఈనెల 12న మధ్యాహ్నం 4 గంటలకు గ్రామసభ ఉంటుందని తెలిపారు. ఈనెల 13న ఎం. రాయపురం, దొడ్డేరి గ్రామసచివాలయాల్లో ఉదయం 11 గంటలకు గ్రామసభలు ఉంటాయాని 2 న రోళ్ల గ్రామసచివాలయంలో మధ్యాహ్నం 2 గంటలకు, అదే రోజు మధ్యాహ్నం 4 గంటలకు గుడ్డుగురికి గ్రామసచివాలయం లో గ్రామసభ ఉంటుందన్నారు. హులికుంట గ్రామసచివాలయం లో ఈనెల 26 న మధ్యాహ్నం 4 గంటలకు గ్రామసభ ఉంటుందన్నారు. కూలీలు పాల్గొని గ్రామసభ లు విజయవంతం చేయాలని వారు కోరారు.

## ఎవరు భగీరథుడు.. ఎవరు రాయలసీమ ద్రోహి

### మంత్రి సవిత సమాధానం చెప్పాలి..

ఎడారిగా మారుతున్న అనంతపురం జిల్లాకు జీవనాడి అయిన హంద్రీ-నీవాను 6500 క్యూసెక్కులకు పెంచుతూ టెండర్లు పిలిచిన దానిని రద్దుచేసి,3850 క్యూసెక్కులు తీసుకురావడానికి 3850 కోట్లు ఖర్చు పెట్టారు, ప్రతిరోజు 3850 క్యూసెక్కులు నీరు వచ్చి ఉంటే మూడు రోజులకు ఒక టీఎంసీ ప్రకారం నెలకు పది టీఎంసీలు,ఐదున్నర నెలలకు 55 టీఎంసీలు వచ్చి ఉండాలి కదా. అధికారిక లెక్కల ప్రకారం 32 టీఎంసీలే ఎందుకు వచ్చాయి.



11500 క్యూసెక్కులు నీటి ప్రవాహం ఉంటే రోజుకు ఒక టీఎంసీ నీళు వస్తాయి,కృష్ణ నది వరద గ్యారెంటీ రోజులు 40,హంద్రీ-నీవా లక్ష్యం ప్రకారం 40 టీఎంసీలు రావాలంటే రోజుకు ఒక టీఎంసీ ప్రకారం 40 టీఎంసీలు రావాలి. మరి నేడు అయిదున్నర నెలలుగా పంపింగ్ జరుగుతున్నా 32 టీఎంసీలు మించి రాలేదంటే, హంద్రీ-నీవా పథకం పట్ల మీకు చిత్తశుద్ధి ఉన్నట్లా, లేనట్లా..

కుప్పం వరకు నీరు ఈరోజే వెళ్లిందా? గతంలో కూడా 40 టీఎంసీలు వచ్చాయి కదా అలాంటప్పుడు మీరు ఖర్చు చేసిన 3850 కోట్లు డబ్బు వల్ల అదనంగా నీరు వచ్చిందని చెప్పగలరా. చెప్పలేకపోతే ఆ డబ్బు ఎవరి జేబులోకి వెళ్ళినట్టు. గత ప్రభుత్వం ఒక్క పిల్ల కాలువైనా తీసిందా అని ప్రశ్నిస్తున్న మీరు, 2012లోనే నీరు వచ్చిన హంద్రీ-నీవాకు రాష్ట్రం విడిపోయిన తర్వాత రెండు సార్లు ముఖ్యమంత్రి అయిన మీరు ఒక్క పిల్లకాలువ అయిన తీశారా? ఒక్క ఎకరాకు అదనంగా నీరు ఇచ్చారా.

గాలేరు-నగరిని హంద్రీ-నీవాకు అనుసంధానం చేయడం వల్ల కడప,చిత్తూరు జిల్లాలలో లక్ష ఎకరాల ఆయకట్టు పెరగడంతో పాటు హంద్రీ-నీవా నీళ్లు కర్నూలు, అనంతపురం జిల్లాలకే పరిమితం చేయడంలో భాగంగా గత వైసీపీ ప్రభుత్వం మూడు వేల కోట్ల రూపాయలు టెండర్లు పిలిచి 1500 కోట్లు ఖర్చుచేసిన,రాయలసీమకు ఎంతో ప్రాముఖ్యత కలిగిన స్కీమును ఎందుకు ఆపేశారు.

రాయలసీమ ఎత్తిపోతల పథకం ద్వారా రోజుకు మూడు టీఎంసీలు ఎత్తిపోసి రాయలసీమను సస్యశ్యామలం చేయడానికి ప్రయత్నిస్తే,మద్రాసు గ్రీన్ ట్రిబ్యునల్ కు వెళ్లి అడ్డుకున్నది ఎవరు.

రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని ఆపేస్తున్నట్లు చంద్రబాబు మాట ఇచ్చినాడని తెలంగాణ అసెంబ్లీలో రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలు నిజం కాదా. ఇది లిరాయలసీమ ద్రోహం గాక రాయలసీమకు బంగారు బాట అవుతుందా.

శ్రీశైలం నీటిమట్టం 854 అడుగులు ఉంటే తప్ప రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులకు నీరు అందదని వైయస్సార్ జీవో చేస్తే, కృష్ణా డెల్టా బీడుగా మారిపోతుందని ఆ జీవోకు వ్యతిరేకంగా మీ పార్టీ నాయకుడు దేవినేని ఉమామహేశ్వరరావు గారి నాయకత్వంలో ప్రకాశం బ్యారేజీ వద్ద ధర్నా చేసింది నిజం కాదా.

పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ సామర్థ్యాన్ని 44వేల క్యూసెక్కుల నుండి 80 వేల క్యూసెక్కులకు పెంచడానికి ప్రయత్నం చేస్తే, దానికి వ్యతిరేకంగా మీ పార్టీ ప్రకాశం జిల్లా నాయకులు, పోతిరెడ్డిపాడు సామర్థ్యం పెంచకూడదని పోరాటం చేసింది నిజం కాదా.

1996లో చంద్రబాబు ప్రారంభించిన వెలుగోడు ప్రాజెక్టు 30 సంవత్సరములలో మూడుసార్లు ముఖ్యమంత్రి అయినా ఎందుకు పూర్తి చేయలేదు. విభజన చట్టంలో పొందుపరిచిన మేరకు కేంద్రమే నిర్మించాల్సిన పోలవరం ప్రాజెక్టు 11 సంవత్సరములుగా పూర్తి కాకుండా నత్తనడకన సాగడానికి,కేంద్రం నిర్మించాల్సిన ప్రాజెక్టును తామే నిర్మిస్తామని ఒప్పుకోవడం కాదా. విభజన చట్టంలో పొందుపరిచిన కడప ఉక్కును ప్రారంభించకుండా పోవడానికి కారణం విభజనా నంతరం మొదట అధికారాన్ని చేపట్టిన మీరు కాదా.

తెలంగాణ,ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలను కలపడంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం శ్రీశైలంమీద,సిద్దేశ్వరం-అలుగు దగ్గర నిర్మించ తలపెట్టిన తీగల వంతెన జాతీయ రహదారి ని రోడ్డు కం బ్రిడ్జి గా మార్చడం వల్ల ఒక్క రూపాయి ఖర్చు లేకుండా 50 టీఎంసీల నీటిని నిలుపుకొని కరువు సీమకు మళ్లించవచ్చు, అలాంటప్పుడు కేంద్రంలో భాగస్వాములుగా ఉన్న మీరు ఎందుకు ఒప్పించలేక పోతున్నారు.

రాయలసీమకు నీళ్లు ఇచ్చింది ఎన్టీఆర్ అని చెప్పగలుగుతున్నారే గాని చంద్రబాబు పేరు ఎందుకు చెప్పలేక పోతున్నారు. అన్నమయ్య డ్యాం కొట్టుకుపోయింది గత ప్రభుత్వం ఏమి చేయలేదని చెప్తున్నారు,మరి ఈ రెండు సంవత్సరముల కాలంలో మీరు చేసింది ఏమిటో చెప్పగలరా. విభజన చట్టంలో పొందుపరిచిన వెనుకబడిన ప్రాంతాలకు బుందేల్‌ఖండ్ తరహా ప్యాకేజీ, ప్రత్యేక హోదా వద్దని ప్రత్యేక ప్యాకేజీ తీసుకొని రాయలసీమ కడుపు కొట్టింది ఎవరు,

కరువు సీమ ఆదాయాన్ని అమరావతిలో అప్పనంగా ఖర్చు చేస్తుంటే కళ్లప్పగించి చూస్తున్న మీరు రాయలసీమ ద్రోహులు కాదంటారా. ఈ రాష్ట్రాన్ని16 సంవత్సరములు మీరే పాలించారు. అయినా రాయలసీమ,ఉత్తరాంధ్ర ప్రాంతాలు ఎందుకు వెనుకబడి ఉన్నాయి. మీరు కారణం కాదంటారా. ఈ ప్రశ్నలు వేసుకున్న తర్వాత కూడా మీకు ఎవరు భగీరథుడు. ఎవరు రాయలసీమ ద్రోహి అన్నది స్ఫురణకు రాకపోతే నిజంగా మీరు సీమ బిడ్డ కాదని సీమ పౌరుషం లేదని, మంత్రి పదవులు శాశ్వతం కాదని,నిజాలు మాట్లాడకపోతే చరిత్రలో చిత్తు కాగితాలుగా మిగిలిపోతారని చెప్పక తప్పదు.

**- వి రమణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు,**
**వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక, అనంతపురం.**

# ఉపాధి పనులు సద్వినియోగం చేసుకోండి

### వికసిత్ భారత్ జీ రామ్ జి గ్రామసభ మండల పార్టీ అధ్యక్షులు జి. ఈరన్న రాష్ట్ర ఏపీఐఐసి డైరెక్టర్ రామక్రిష్ణ ..

**రోళ్ల,(తెలుగోడు )జనవరి 5 :**
వికసిత భారత్ జీ రామ్ జి ద్వారా కల్పించే ఉపాధి పనులను కూలీలు సద్వినియోగం చేసుకోవాలని మండల పార్టీ అధ్యక్షులు జి. ఈరన్న,రాష్ట్ర ఏపీఐఐసి డైరెక్టర్ రామక్రిష్ణ తెలిపారు. మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీలో వికసీత్ భారత్ జి రామ్ జి గ్రామసభ నిర్వచించారు. ఇందులో భాగంగా రోళ్ల సచివాలయం లో జరిగిన ఉపాధి హామీ గ్రామ సభ పంచాయతీ డిప్యూటీ ఎంపీడీవో



సమావేశంలో మాట్లాడుతున్న మండల పార్టీ అధ్యక్షులు జీకే ఈరన్న, ఏపీఐఐసి రాష్ట్ర డైరెక్టర్ రామకృష్ణ



గుడ్డుగురికి గ్రామసభలో మాట్లాడుతున్న టెక్నికల్ అసిస్టెంట్ నగేష్

సుధాకర్, ఎ పి ఓ ఓబుళప్ప, పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పనులకు కార్మికులను పెంచాలని ప్రజలకు సూచించారు. తద్వారని గ్రామపంచాయతీకి బడ్జెట్ నిధులు కేటాయించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. గతంలో మహాత్మా గాంధీ రూరల్ డెవలప్మెంట్ ఉపాధి హామీగా ఉన్నటువంటి పేరును మార్పు చేస్తూ వికాసిత్ భారత్ జి రామ్ జి గ కొత్త పేరును కేంద్ర ప్రభుత్వం కొత్త ఉత్తర్వులు జారీ చేసింది ఆయన సూచించారు. వచ్చే ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి ఈ పేరు



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న దృశ్యం

కొనసాగుతుందని ఆయన తెలియజేశారు.

ఉపాధి హామీ గ్రామసభలో భాగంగా మండల పరిధిలో రోళ్ల గ్రామపంచాయతీలో జరిగిన గ్రామసభకు మండల పార్టీ అధ్యక్షులు జీకే ఈరన్న రాష్ట్ర ఏపీఐఐసీ డైరెక్టర్ రామకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ ఉపాధి హామీ పేరును కేంద్ర ప్రభుత్వం మార్పు చేసిందని ప్రజలకు గుర్తు చేశారు. తద్వారా జల వనరులు సంరక్షణ గురించి, గ్రామీణ అభివృద్ధి, వ్యవసాయకు అనుబంధంగా, తదితర అభివృద్ధి ల గురించి నూతనంగా వికాసిత్ భారత్ జి రామ్ జి పతాకం కింద కొనసాగుతాయని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఉగ్రేగౌడ్, యూనిట్ ఇంచార్జ్ వెంకటేష్,మండల బిసి సెల్ అధ్యక్షులు నాగరాజు, పంచాయతీ అధ్యక్షులు నాగేంద్ర, నారాయణ,బూత్ ఇంచార్జ్ నాగరాజు,టెక్నికల్ అసిస్టెంట్లు స్వాతి, అనిల్, నగేష్, పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న టెక్నికల్ అసిస్టెంట్ నాగేష్, ఏపీవో ఓబులప్ప

## కాకిలో వందరోజుల కార్యాచరణ ప్రణాళిక

**రోళ్ల (తెలుగోడు), జనవరి 5 :**
కాకి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వందరోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమం లో జరుగుతున్న విధానాన్ని సోమవారం ఎం ఇ ఓ శ్రీధర్ పరిశీలించారు. 20 మంది విద్యార్థులకు 20 మంది విద్యార్థులు హాజరైనారు. ప్రతిరోజు హాజరై శ్రద్ధగా చదివి 100 శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా కృషి చేయాలని తెలియజేసారు. సోమవారం నుంచి ప్రారంభమైన ఎఫ్ ఎ 3 పరీక్షలు పరిశీలించారు. ఎఫ్ ఎ 3 పరీక్షలో ఓఎంఆర్ పార్ట్ ఈలో వీటికి జవాబులు ఆ విభాగం నందు రాసి వచ్చిన మార్కులను పార్ట్ ఈ లో టూల్ 1లో మార్కులు నమోదు చేయాలన్నారు.



కోడిగుడ్లు, చిక్కీలను పరిశీలిస్తున్న ఎంఇఓ శ్రీధర్



రికార్డులను తనిఖీ చేస్తున్న ఎంఇఓ శ్రీధర్

టూల్ 2: ఎఫ్ఏ 3 (టిఎఆర్ ఎల్ మిడ్లిన్ ఎగ్జామ్స్)వాటికి సంబంధించిన ఏ స్థాయిలో ఉన్నారో నిర్ధారణ చేసి వాటిని టూల్ 2 రాసి మార్కులను ఓఎంఆర్ నందు విభాగం ఈ లో టూల్ 2 కింద నమోదు చేయాలని ఎఫ్ ఎ 2 పరీక్ష సమయంలో ఇచ్చిన ప్రశ్నాపత్రాలు నందు శాంపుల్ మూడు ,నాలుగు ను ఉపయోగించాలని ఒక విద్యార్థికి మూడవ శాంపిల్ ఇస్తే, మరొక విద్యార్థికి నాలుగవ శాంపిల్ ఇవ్వాలి. ఇలా 3,4 శాంపిల్ లో ఉన్న వాటికి రాయించాలన్నారు. టూల్ 3బీ ప్రాజెక్టు పని ఈ విభాగంలో పిల్లలు రాసి వచ్చిన మార్కులను ఓఎంఆర్ లో విభాగం ఈ నందు టూల్ 3 కింద నమోదు చేయాలి. అలాగే ప్రధానోపాధ్యాయులు గుడ్లు, చిక్కిలు మీరు ఎన్ని తీసుకున్నారో గుడ్లు చిక్కిలను అంతే తీసుకున్నట్లుగానే నమోదు చేయాలని డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం రుచి చూసారు.

## యూటీఫ్ ఆధ్వర్యంలో అంధ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

**రోళ్ల (తెలుగోడు), జనవరి 5 :**
మడకశిర పట్టణంలోని మండల పరిషత్ ప్రాథమికొన్నత పాఠశాలలో యూటీఫ్ మడకశిర మండల గౌరవాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి ఈ. నరసింహమూర్తి వై.జోగప్ప ఆధ్వర్యంలో బ్రెయిలీ లిపి సృష్టికర్త లూయి బ్రెయిలీ జన్మదిన సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శ్రీ సత్య సాయి జిల్లా యూటీఫ్ గౌరవ అధ్యక్షులు కే. భూతన్న జిల్లా కార్యదర్శి డి. నరసింహప్ప మాట్లాడుతూ ప్రపంచ అంధులకు జ్ఞానక వాటాలను అందించిన మహనీయుడు అమావాస్య చీకట్లో అంధకారము లో గడుపుతున్న అంధుల పాలిట పున్నమి వెలుగులు నింపిన వ్యక్తి లూయీ బ్రెయిలీ తాను స్వయంగా వివక్షతను ఎదుర్కొంటూ ప్రపంచంలో కోటానుకోట్ల అంధుల వివక్ష అనే కూపం నుంచి తాను కనుగొన్న లిపి ద్వారా ఎందరినో బయటకు వేస్తూ, వారికి ఆత్మగౌరవం జీవనోపాధికి తాను కనుగొన్న లిపి ఆయుధంగా ఉపయోగపడిందన్నారు. తదనంతరం అంధ ఉపాధ్యాయులైన బి. నంజప్ప, సల్మా, మంజునాథ్, శివన్నలను పూలమాలలు శాలువాలతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఖుఫీ నాయకులు అనిల్ కుమార్, టీ. మూడ్ల గిరియప్ప, కే.టి. హనుమంతరాయ ,సి.పి. రవీంద్ర దేవరాజు, నవీన్, రామాంజనేయులు బి.ఎస్. రామకృష్ణ, అశోక్, సూర్య ప్రకాష్ పాల్గొన్నారు.



ఆంధ ఉపాధ్యాయులకు సన్మానించిన యుటిఎఫ్ నాయకులు

## రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్‌పై రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు ఖండన

### రాష్ట కుంచిటిగ వక్కలిగ కార్పొరేషన్ ఛైర్మన్ లక్ష్మీనారాయణ..

**రోళ్ల (తెలుగోడు), జనవరి 5 :**
రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు(సాగునీటి ప్రాజెక్టు) పనులను తామే నిలిపివేశామని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను రాష్ట కుంచిటిగ వక్కలిగ కార్పొరేషన్ ఛైర్మన్ లక్ష్మీనారాయణ తీవ్రంగా ఖండిచారు. మడకశిర పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కుంచిటిగ వక్కలిగ కార్పొరేషన్ ఛైర్మన్ లక్ష్మ నారాయణ విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ ప్రయోజనాల కోసమే ఈ పనులు ఆపినట్లు రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు వాస్తవాలకు దూరమని పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలను పూర్తిగా అసంబద్ధమైనవిగా అభివర్ణించినారు. నారా చంద్రబాబు నాయుడు పేరును కేంద్రంగా చేసుకుని తెలంగాణలో అధికార, విపక్ష పార్టీలన్నీ రాజకీయ ప్రయోజనాల కోసం ఈ అంశాన్ని వాడుకుంటున్నాయని ఛైర్మన్ ఆరోపించారు. రాష్ట్ర ప్రజా ప్రయోజనాలకన్నా రాజకీయ లబ్ధి కొరకే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. జగన్ హయాంలో ఎటువంటి అనుమతులు లేకుండా రాయలసీమ లిఫ్ట్ ప్రాజెక్టులను నాటి వైసీపీ ప్రభుత్వం కమిషన్ లకోసం చేపట్టిందని వివరించినారు. సీమకు రోజుకు మూడు టీఎంసీల నీరు అంటూ భారీ ప్రకటనలతో అనుమతులు లేకుండా మాజీ సీఎం జగన్ పనులు చేపట్టారని చెప్పుకొచ్చినారు. మాజీ సీఎం జగన్ ప్రచారంతో రాయలసీమ లిఫ్ట్ పై తెలంగాణ ప్రభుత్వం కోర్టులో కేసులు వేసిందని ఛైర్మన్ పేర్కొన్నారు. కాగా, కేంద్ర ప్రభుత్వంతో పాటు ఎన్జీటి సహా పలు స్థాయిలో తెలంగాణ ప్రభుత్వ ఫిర్యాదు చేసిందని గుర్తు చేసారు. తెలంగాణ ప్రభుత్వ ఫిర్యాదులతో విచారించి అనుమతులు లేని కారణంగా పనుల నిలిపివేసారని వివరించింది. 2020 లోనే ఈ మేరకు ఎన్జీటి, కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చినట్లు వెల్లడించినారు. 2024లో చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి రాకముందే కేంద్రం ప్రాజెక్టు పనులు నిలిపివేసిందని ఆయన గుర్తు చేసారు. దీన్ని రేవంత్ రెడ్డి అసెంబ్లీలో నిజాలు చెప్పకుండా నారా చంద్రబాబు నాయుడు ని సెంటర్ గా తెలంగాణలోని అధికార విపక్షలు రాజకీయాలు నడుపుతూ లబ్ధి పొందే





విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర వక్కలిగా కార్పొరేషన్ ఛైర్మన్ లక్ష్మీనారాయణ

ప్రయత్నం చేస్తున్నాయని ఛైర్మన్ పేర్కొన్నారు. అంతే కాకుండా హంద్రీనీవా కాలువ రాయలసీమ లోని ఉమ్మడి జిల్లాలు అయిన కర్నూలు, అనంతపురం, కడప, చిత్తూరు లోని కుప్పం ప్రాంతానికి కృష్ణ జలాలను తీసుకురావడం, ముఖ్యంగా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఈ ప్రాజెక్ట్ పూర్తి కావడం ఒక చారిత్రక ఘట్టం అన్నారు. దీని ద్వారా 6300 ఎకరాల ఆయకట్టుకు త్రాగునీరు, సాగు నీరు అందుతుంది. దశాబ్దల నీటి కరువు తీరింది.. అలాగే తెలుగు గంగ ప్రాజెక్ట్ ద్వారా రాయలసీమ లోని కర్నూలు, చిత్తూరు, కడప, నెల్లూరు జిల్లాల కు 5.75 లక్షల ఎకరాలకు సాగు నీరు ,చెన్నై కి నగరానికి దాదాపు 15 టీ.యం.సి ల అందుతుందన్నారు. నీటి హక్కులు,రాయలసీమ సాగునీటి ప్రయోజనాలపై ఎలాంటి రాజీ పడే ప్రసక్తే లేదనీ తెలిపారు.

రాయలసీమ ప్రాంతానికి సంబంధించిన సాగునీటి అవసరాలు, ఆంధ్రప్రదేశ్‌కు ఉన్న నీటి హక్కుల విషయంలో ఎలాంటి రాజీ ఉండబోదని రాష్ట కుంచిటిగ వక్కలిగ కార్పొరేషన్ ఛైర్మన్ లక్ష్మ నారాయణ స్పష్టం చేసారు. సీమ ప్రజల ప్రయోజనాల పరిరక్షణే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొంటూ, ఈ అంశంపై అవసరమైన అన్ని చర్యలు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకొంటుందని రాష్ట కుంచిటిగ వక్కలిగ కార్పొరేషన్ ఛైర్మన్ ఎన్ .లక్ష్మ నారాయణ పేర్కొన్నారు.

## ఎం. రాయపురం పంచాయతీకి కొత్తట్రాక్టర్ ట్రాలీ అందజేత

**రోళ్ల (తెలుగోడు), జనవరి 5 :**
ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారి ఆదేశాల మేరకు మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు ఆధ్వర్యంలో గుండుమల తిప్పేస్వామి ఆశీస్సులతో ఎం. రాయపురం పంచాయతీకి స్వచ్ఛభారత్ కింద కొత్తట్రాక్టర్ ట్రాలీని సోమవారం మండల ప్రధాన కార్యదర్శి ఉగ్రేగౌడ్ పంచాయతీకి అందించారు. స్వచ్ఛభారత్ కి చెత్తాచెదారం ఆ ట్రాలీలో వేసుకొని వర్మీ కంపోస్ట్ దగ్గరికి తీసుకోవడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. దాదాపు రెండు లక్షల రూపాయల ఖరీదైన ట్రాలీని పంచాయతీ కార్యదర్శి శ్రీనాథ్ కు అందించారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు నారాయణప్ప, రంగనాథప్ప తదితరులు పాల్గొన్నారు.



పంచాయతీకి ట్రాలీని అందిస్తున్న మండల ప్రధాన కార్యదర్శి ఉగ్రేగౌడ



అన్నదానం చేస్తున్న దృశ్యం

## ఆసుపత్రి వద్ద పేదలకు అన్నదానం

**అనంతపురం రూరల్ (తెలుగోడు), జనవరి 5:**

నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం ఆధ్వర్యంలో చైర్పర్సన్ శ్రీమతి.డాక్టర్ .ఎస్. నిర్మలమురళి అనంతపురంలోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద పేదలకు అన్నదానం చేశారు. సుబ్బిరెడ్డి వర్ధంతి సందర్భంగా ట్రస్టు సభ్యులు శ్రీమతి లీలావతి వారి కుమార్తెలు శ్రీమతి మౌనిక, రాధిక కుటుంబ సభ్యుల సహకారంతో ప్రభుత్వ ఆసుపత్రి వద్ద అన్నదాన కార్యక్రమం చేశామన్నారు. ఈ సందర్భంగా నిర్మలమురళి మాట్లాడుతూ అనారోగ్య సమస్యలతో సుదూర ప్రాంతాల నుంచి వస్తున్న ప్రజల ఆకలి తీర్చడం సంతోషంగా ఉందన్నారు. అవసరంలోనూ ఆపదలోనూ ఉన్నవారికి సహాయం చేయాలని కోరారు. దాదాపు 150 మందికి అన్నదానం చేసామన్నారు. పేదల ఆకలి తీర్చడం అదృష్టంగా భావించి వీలున్న ప్రతి ఒక్కరు అన్నదానం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు ఓబులపతి, నబిరసూల్, చంద్రశేఖర్, రవికుమార్, కృష్ణారెడ్డి, లక్ష్మనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# గుంతకల్లు రోడ్డు పనుల్లో తీవ్ర జాప్యం

### రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యలు.. సతమతమవుతున్న ప్రజానీకం. .

**గుత్తి (తెలుగోడు), జనవరి 5:**

గుత్తి మండల కేంద్రంలో శిధిలావస్థకు చేరుకున్న గుంతకల్లు రోడ్డుకు కూటమి ప్రభుత్వం కొత్త రోడ్డును మంజూరు చేసింది. నెలరోజుల క్రితం ప్రారంభమైన రోడ్డు నిర్మాణ పనుల్లో తీవ్ర జాప్యం చోటు చేసుకుంటోంది. దీంతో గుత్తిలో నిత్యం ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయి. ఒకవైపు కాంట్రాక్టర్లు నిర్మించిన నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు లోపించడంతో ఒకవైపు ఇప్పటికే నిర్మించిన రోడ్డు నెర్రలు బారింది. దీంతో ఆ రోడ్డుపై పెద్ద వాహనాలను అనుమతించడానికి స్థానిక ఆర్ అండ్ బి అధికారులు అనుమతించడం లేదు. అంతేకాక గతంలో ఉన్న రోడ్డును ప్రస్తుత ప్రభుత్వం 4 అడుగుల మీద విస్తరించాలని నిర్ణయించింది అందులో భాగంగానే ఒకవైపు 20 అడుగుల మేర వెడల్పుతో రోడ్డు నిర్మాణం పనులు పూర్తి చేసింది. స్థానిక గాంధీ బొమ్మ దగ్గర నుండి పట్టణ శివారులోని సిఎస్ఐఆర్డీ ఎంబీఏ కళాశాల వరకు రోడ్డు నిర్మాణం పనులు చేపట్టింది. తిరుమల పనుల్లో భాగంగా రోడ్డు ను సంబంధిత కాంట్రాక్టర్ తవ్వారు అయితే రెండో వైపు రోడ్డు నిర్మించకపోవడంతో ఒకవైపున మాత్రమే వాహనాల రాకపోకలు కొనసాగుతున్నాయి. నూతనంగా నిర్మించిన రోడ్డుపై ఎదురుగా వాహనాలు రావడానికి స్థలం సరిపోడం లేదన్న ఉద్దేశంతోటి స్థానిక వాహన చోదకులు ప్రభుత్వ అధికారులు కాంట్రాక్టర్ రోడ్డు ఏర్పాటు చేయడానికి తవ్విన పాత రోడ్డులోని వాహనాల రాకపోకలు కొనసాగిస్తున్నారు. అధికారులు చవటంతో పాటు గతంలో శిథిలావస్థకు చేరిన కొన్ని గుంతలు ఇప్పటికీ వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగిస్తున్నాయి. దీంతో గుత్తి పట్టణం మీదుగా ఇతర ప్రాంతాలకు వెళ్లే వేలాది వాహనాలు పట్టణంలోని ప్రధాన కూడళ్ల వద్ద స్తంభించిపోతున్నాయి. గుత్తి పట్టణ మీదుగా బళ్ళారి కర్ణాటక హుబ్లీ తోపాటు



ఒకవైపు పూర్తికాక మరోవైపు రోడ్డు ఏర్పాటుకు తగిన రోడ్డు



గుంతలు పడిన రోడ్లో నిలిచిపోయిన మురికి నీరు

తాడిపత్రి కడప చెన్నై వంటి పట్టణాలకు వేల సంఖ్యలో వాహనాలు రాకపోకలు కొనసాగుతుంటాయి. వీటితో పాటుగా పెద్ద పెద్ద వాహనాల సైతం అత్యంత బరువైన లోడ్లు నింపుకొని వెళుతున్నాయి. దీంతో ఒక్కసారి గాంధీ చౌక్ వద్ద వాహనాలు నలుపు తిరిగే సమయంలో పెద్ద వాహనాలు అక్కడికక్కడే నిలిచిపోతున్నాయి. దీంతో గాంధీ చౌక్ వద్ద నుండి అటు బస్టాండ్ వైపు ఇటు కొండారెడ్డి కట్టెల డిపో వరకు ప్రతినిత్యం వాహనాల రాకపోకలు నిలిచిపోతూనే ఉన్నాయి. పనులు చేయించుకున్న కాంట్రాక్టర్ 12 సకాలంలో పూర్తి చేయకపోవడంతో సమస్యలు తలెత్తుతున్నాయి అభిప్రాయాలు బలంగా వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత కాంట్రాక్టర్లు నేషనల్ అధికారులు



గుంతకల్లు రోడ్‌లో స్తంభించిన వాహనాల రాకపోకలు

నిర్ధాంతరంగా ఆగిపోయిన రోడ్డు నిర్మాణ పనులను సకాలంలో పూర్తి చేసేందుకు సత్వర చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



అనంతపురం రోడ్‌లో నిలిచిపోయిన వాహనాలు

# మెడికల్ కళాశాలలు నిర్మాణం జరగకూడదన్నదే జగన్ ఉద్దేశ్యం

### అందుకే పీపీపీని వ్యతిరేకిస్తున్నారు.. సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ 41మంది లబ్ధిదారులకు రూ.27లక్షల చెక్కుల అందజేత ఎమ్మెల్యే పరిటాల సునీత..

**ఆత్మకూరు (తెలుగోడు), జనవరి 5:**

రాష్ట్రంలో మెడికల్ కళాశాలలు నిర్మించకూడదన్నదే జగన్ రెడ్డి ఉద్దేశ్యమని.. అందుకే పీపీపీ విధానాన్ని వ్యతిరేస్తున్నారని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో ఆమె సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. రాప్తాడు, ఆత్మకూరు, అనంతపురము రూరల్ మండలాలకు చెందిన 41మంది లబ్ధిదారులకు, 27 లక్షల రూపాయల విలువైన చెక్కులను అందజేశారు. ఈకార్యక్రమంలో ఆయా మండలాలు, గ్రామాల ముఖ్య నాయకులు పాల్గొన్నారు. కష్టకాలంలో ఆదుకున్నారని ఎమ్మెల్యే సునీతతో పాటు ప్రభుత్వానికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సునీత



సీఎం ఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పరిటాల సునీత



సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పరిటాల సునీత

మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18నెలల్లో 857మందికి ముఖ్యమంత్రి సహాయనిధి, ఎల్.ఓ.సి, చంద్రన్న భీమా ద్వారా రూ.7.50కోట్లు సాయం అందించామని ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. ఈ 18నెలల కాలంలో సీఎంఆర్ఎఫ్, ఎల్.ఓ.సి, చంద్రన్న బీమా ద్వారా 857మందికి రూ.7.50కోట్లు మంజూరైనట్టు చెప్పారు. ఇందులో రాప్తాడు నియోజకవర్గంలో 594మందికి రూ.5.08కోట్లు మంజూరు చేసినట్టు చెప్పారు. ధర్మవరం నియోజకవర్గంలో 246మందికి రూ.1.70 కోట్ల రూపాయల చెక్కులు అందజేశామన్నారు. ఎల్ఓసీ ద్వారా 8మందికి రూ.30లక్షలు, ప్రమాద బీమా ద్వారా మరో 9మందికి రూ.42లక్షల సాయం అందిందన్నారు. అన్ని వర్గాలకు వైద్యం అందుబాటులో ఉండాలి.. ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు రాకూడదన్న ఉద్దేశ్యంతో పీపీపీ మోడల్లో మెడికల్ కళాశాలల నిర్మాణం చేపడితే.. దాన్ని కుట్రపూరితంగా అడ్డుకుంటున్నారన్నారు. ఎవరైనా టెండర్లు వేసేందుకు వస్తే భవిష్యత్ లో అరెస్ట్ చేయిస్తానని చెప్పడం చూస్తుంటే రాష్ట్రంలో ప్రజలకు మంచి జరగడం జగన్ కు ఇష్టం లేనట్టు ఉందని ఎమ్మెల్యే సునీత విమర్శలు చేశారు.

### అమరావతి టూ బెంగళూరు

# గ్రీన్ ఫీల్డ్ హైవే 544 నిర్మాణం పనులు ప్రారంభం

**పుట్టపర్తి (తెలుగోడు), జనవరి 5:**

ప్రపంచ రికార్డు సాధించేలా బెంగళూరు టు విజయవాడ ఆర్థిక కారిడార్ 544 జీ గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనులను చేపట్టి మరోసారి ప్రపంచ గిన్నిస్ రికార్డు సొంతం చేసుకొనే ప్రయత్నంలో బాగంగా పుణె కు చెందిన రాజ్ పత్ ఇన్ ప్రా కాన్ సంస్థ శ్రీకారం చుట్టారు. ఇప్పటికే దేశంలో మూడు జాతీయ రహదారి పనుల నిర్మాణాన్ని చేపట్టి గిన్నిస్ రికార్డు సొంతం చేసుకున్న ఈ సంస్థ నాలుగవ సారి ప్రపంచ గిన్నిస్ వరల్డ్ రికార్డు ను సొంతం చేసుకొనే ప్రయత్నంలో భాగంగా సత్య సాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గం సాదార్ల పల్లి సమీపంలో సోమవారం రాజ్ పత్ ఇన్ ప్రా కాన్ సంస్థ సిఎండి జగదీష్ కదర్ కుటుంబ సభ్యులు, సత్యసాయి మేనేజింగ్ ట్రస్ట్ ఆర్జే రత్నాకర్, పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి ,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, ఎన్ హెచ్ ఏ ఐ రీజినల్ డైరెక్టర్ ఆర్కే సింగ్, రాజ్ పత్ సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ శివనాథ్ డన్కిన్ ,తృప్తి నాయక్ తోపాటు రాజ్ పత్ ఇన్ ప్రా కాన్ సంస్థ అధికారులు, హైవే ఉన్నతాధికారులతో కలసి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఈ గ్రీన్ ఫీల్డ్ హైవే రోడ్డు నిర్మాణ పనుల ప్రారంభోత్సవాన్ని చేపట్టింది.

ముఖ్య అతిథులుగా పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి సత్యసాయి మేనేజింగ్, ఆర్జే రత్నాకర్ ,రాజ్ పత్ ఇన్ ప్రా కాన్ సంస్థ సిఎండి జగదీష్ కదర్ మోహన్ కథర్ ఆర్యన్ కదర్, ప్రియా కదర్ తోపాటు హైవే అధికారులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా పేద పండితుల మంత్రోశ్చరణల మధ్య స సంస్థ సిఎండి జగదీష్ కదర్ కుటుంబ సభ్యులు, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ,ఆర్ జె రత్నాకర్,లు ప్రత్యేక పూజలు నిర్వహించి పనులు ప్రారంభించారు. ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తి సత్యసాయి జిల్లాలో పుట్టపర్తి మండలంలోని సాధార్లపల్లి జాతీయ రహదారిపై నిరంతరాయంగా రోడ్డు పనుల నిర్మాణాన్ని చేపట్టే విధంగా సోమవారం ప్రారంభోత్సవ పనులను వారు అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించారు. సత్యసాయి బాబా ఆశీస్సులతో పుట్టపర్తి నియోజవర్గం లో ఈ రికార్డు పనులు ప్రారంభం కావడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు.సత్యసాయి బాబా 100 వ శత జయంతి వేడుకల సందర్భంగా ఈ గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనులు ఇక్కడ చేపట్టడం ఎంతో అభినందనీయం అన్నారు.ఈ నిర్మాణ పనులు 6లైన్లతో ఇరువైపుల 56 కి.మీ రహదారి పనులు సుమారు 153 కి మీ. ఈనెల 11 లోపు పూర్తి చేసేలా రికార్డు స్థాయిలో పనులు చేపట్టాలని సంస్థ భావించడం



ఎంతో అభినందనీయం అన్నారు. గతంలో ఈ సంస్థ ఆధ్వర్యంలో దేశంలో మూడు జాతీయ రహదారి పనులు చేపట్టి గిన్నిస్ రికార్డు సొంతం చేసుకుందని గుర్తు చేశారు. అదే రికార్డును బద్దలు కొట్టడానికి పుట్టపర్తి నియోజకవర్గంలో రాజ్ పత్ ఇన్ ప్రా కాన్ సంస్థ ఈ గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేసి ప్రజలకు మంచి రవాణా సౌకర్యాన్ని కల్పించి మరెన్నో పనులు చేపట్టాలని కోరారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, రాజ్ పత్ ఇన్ ప్రా కాన్ సంస్థ ఆధ్వర్యంలో సత్యసాయి జిల్లా పుట్టపర్తి నియోజవర్గం లో రికార్డు పనులు చేపట్టడం ఎంతో అభినందనీయం అన్నారు. ఈ సంస్థ ఆధ్వర్యంలో సత్యసాయి బాబా 100 వ జయంతి వేడుకల్లో వివిధ అభివృద్ధి పనుల్లో భాగస్వాములు కావడం మళ్లీ ఈరోజు ప్రపంచం గిన్నిస్ ప్రపంచ గిన్నిస్ రికార్డు సాధించేలా బెంగళూరు టు విజయవాడ ఆర్థిక కారిడార్ జాతీయ రహదారి నిర్మాణ పనులు చేపట్టడం అత్యంత గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్ పత్ ఇన్ ప్రా కాన్ సంస్థ అధికారులు , జాతీయ రహదారుల కేంద్ర అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు కూటమి పార్టీల నాయకులు సామకోటి ఆదినారాయణ, ఓడి చెరువు మండల కన్వీనర్ శెట్టి వారి జయచంద్ర, ఆమడ గూరు మండల కన్వీనర్ గోపాల్ రెడ్డి,రాజారెడ్డి ,గంగాధర్ ,జాకీర్ , రామాంజనేయులు ,శ్రీనివాస్ నాయక్,ఇతర నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# యాడికిలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయండి

### అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రాహేర్‌కు వినతి పత్రం.. ఎమ్మార్పీఎస్ నాయకులు..

**యాడికి (తెలుగోడు), జనవరి 5:**

యాడికిలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఏర్పాటు చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు కోరారు. ఈ మేరకు ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం నిర్వహించిన అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రాహేర్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ యాడికి మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్మించుకోవాలన్నది ప్రజల కల అన్నారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా ఆ కల కలాగానే మిగిలిపోయిందన్నారు. యాడికి మండల వ్యాప్తంగా 8 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, 7 ప్రైవేటు పాఠశాలలు ప్రభుత్వ ఆదర్శ పాఠశాల, కస్తూర్బా పాఠశాల మొత్తం 17 పాఠశాలలు ఉన్నాయన్నారు. ఈ పాఠశాలల నుంచి సంవత్సరానికి 800 నుండి 1000 మంది విద్యార్థులు పదో తరగతి ఉత్తీర్ణులై బయటకు వస్తున్నారన్నారు. మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల లేకపోవడంతో ఆర్థిక ఇబ్బందులతో ప్రైవేటు కళాశాలలో చదివిందలేక



అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రాహేర్‌కు వినతి పత్రం ఇస్తున్న ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బాలు

చాలామంది చదువుమానుకుంటున్నారన్నారు. విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని యాడికిలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని కోరారు.



అసిస్టెంట్ కలెక్టర్‌కు సమస్యను వివరిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకుడు బాలు

యాడికి మండల కేంద్రంలో అనుకూలమైన బస్టాండ్ లేక ప్రజలు ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారన్నారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి రోజు వందల మంది ప్రయాణీకులు ఇక్కడకి వస్తుంటారన్నారు. ప్రయాణికులకు మరుగుదొడ్లు ఇతర వసతులతో విశాలమైన బస్టాండ్ నిర్మించాలని కోరారు. బాలికల వసతి గృహంలో గత మూడు నెలలుగా నైట్ వాచ్‌మస్ లేక బాలికలు ఇబ్బంది. పడుతున్నారని, తక్షణమే బాలికల వసతి గృహంలో నైట్ వాచ్‌మన్‌ను నియామించి బాలికలకు రక్షణ కల్పించాలని కోరారు.

యాడికి మండల కేంద్రంలో బీఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల నిర్మించాలని గతంలో భూమి పూజ నిర్మాణ దశకు వచ్చి ఆగిపోయిందన్నారు. తక్షణమే బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల ఏర్పాటు చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పాత కుంట్ల బాలు. అశోక్, సాగర్, మనోజ్ పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధే దేశాభివృద్ధి

### పల్లెలే దేశానికి పట్టుకొమ్మలు.. వికసిత్ భారత్ జి రామ్ జి గ్రామ సభలు.. ఎంపీడీవో లక్ష్మనారాయణ.. టీడీపీ జిల్లా నాయకులు మల్లికార్జున..

**బెళుగుప్ప (తెలుగోడు), జనవరి 5:**

గ్రామాల అభివృద్ధితోనే దేశాభివృద్ధి జరుగుతుందని అందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాయని వాటిని సద్వినియోగం చేసుకుని అభివృద్ధి సాధించాలని ఎంపిడిఓ లక్ష్మనారాయణ, టీడీపీ జిల్లా నాయకులు మల్లికార్జున పేర్కొన్నారు. ప్రజల అభివృద్ధిని ఆకాంక్షస్తూ ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న పథకాలు వాటి అమలు కోసం ప్రజలతో చర్చించటంలో బాగంగా సోమవారం మండలంలోని వివిధ గ్రామపంచాయతీల్లో అధికారులు గ్రామసభలను నిర్వహించారు. బెళుగుప్ప పంచాయతీ కార్యాలయ ఆవరణలో పంచాయతీ కార్యదర్శి మంజునాథ ఆధ్వర్యంలో ఏర్పాటైన గ్రామసభలో టీడీపీ జిల్లా నాయకులు మల్లికార్జున మాట్లాడుతూ గ్రామాల్లో చెత్త సేకరణ స్వచ్ఛరథం నిర్వాహణ, ఘన వ్యర్థాల సంపద సృష్టి కేంద్రం పూర్తిస్థాయి వినియోగం, ప్రత్యేక పరిశుద్ధ్య కార్యక్రమాల నిర్వాహణ, గ్రామ పంచాయతీలను చెత్త




నరసాపురం గ్రామ సభలో పాల్గొన్న టిడిపి నాయకులు తూమాటి ప్రసాద్




బెళుగుప్ప గ్రామసభలో పాల్గొన్న టీడీపీ నాయకులు మల్లికార్జున

రహిత పంచాయతీలుగా ప్రకటించుకోవటం, బహిరంగ మల విసర్జన రహిత ఆదర్శ గ్రామంగా ప్రకటన, ధృవీకరణ ప్రక్రియ, డ్రోన్ సర్వే ఆస్థి హక్కుల పత్రాల జారీ, గ్రామపంచాయతీలకు రావాల్సిన పన్నులు ఇతర బకాయిల వసూళ్ళు, వికసిత్ భారత్ జి రామ్ జి పథకం ద్వార గ్రామాల్లో ఉపాధి అవకాశాలు జీవనోపాధి మెరుగుపరచటం అంశాలను వివరిస్తూ ప్రజలతో చర్చించారు.

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని వికసిత్ భారత్ జి రామ్ జి పథకంగా ప్రకటించిన ప్రభుత్వం 100 రోజుల పని దినాలను 125 రోజులకు పెంచుతూ ప్రస్తుతం ఉన్నటువంటి జాబ్ కార్డులను యాక్టివేట్ చేసి కొత్త జాబ్ కార్డులను మంజూరు చేస్తుందని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వ్యాపారులు తమ షాపులకు లైసెన్సులు, ప్రజలు ఇంటి పన్నులను చెల్లించి అభివృద్ధిలో బాగాస్వాములు కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మనారాయణ, డిప్యూటీ ఎంపీడీవో ఏకాంబరేశ్వరయ్య, ఇంచార్జ్ ఈవోఆర్డి గోపాల్, ఏపీవో మురళి, టీడీపీ నాయకులు రాధాకృష్ణ మల్లికార్జున, నరసాపురం ప్రసాద్,వెంకటాద్రి పల్లి సునీల్,దుద్దేకుంట తిమ్మప్ప,ఈసీ రామకృష్ణ, పంచాయతీ సర్పంచ్ లు, పంచాయతీ కార్యదర్శులు మంజునాథ్, ఉమాదేవి, పరమేష్, సత్యసింహ, గీత, మల్లికార్జున, రామమూర్తి, రఘు, ఉమశంకర్, టి ఎ అవినాష్, జయలక్ష్మ, నాగేంద్ర, సుధాకర్, ఈశ్వరమ్మ, సచివాలయాల ఉద్యోగులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి

**తహసీల్దార్‌కి వినతి పత్రం..**
**పెద్దపప్పూరు మండల ఎమ్మార్పీఎస్ నాయకుడు పెద్దిరాజు..**

పెద్దపప్పూరు, **(తెలుగోడు), జనవరి 5 :** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని పెద్దపప్పూరు మండల ఎమ్మార్పీఎస్ నాయకుడు పెద్దిరాజు కోరారు. ఈ మేరకు డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం పిల్లల విద్య కోసం తల్లిదండ్రులు ప్రైవేట్ విద్యరంగం మాయలో పడుతున్నారన్నారు. ఈ దౌర్భాగ్యం పోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థి ప్రైవేట్ పాఠశాలలో చదివిన విద్యార్థితో సమానంగా ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడంలో పోటీ పడలేని పరిస్థితి వుందనే అపోహతో పిల్లలు, తల్లిదండ్రుల్లో ఉందన్నారు. ఈ విషయాన్ని దృష్టి లో పెట్టుకొని ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు విద్యార్థులు నుండి వేలకు వేలు ఫీజులు వసూల్ చేసున్నాయన్నారు ప్రతి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులందరికీ 90 శాతం హాజరు కలిగి ఉండాలని, అదేవిధంగా పాఠశాలలో ప్రతి విద్యార్థి ఆధార్ అనుసంధానంతో పేస్ డిజిటల్ హాజరు పట్టిక, పాఠశాలలో డిజిటల్ స్క్రీన్ బోర్డులు వుండే విధంగా చర్య తీసుకోవాలన్నారు. ప్రతి సంవత్సరం విద్యార్థులకు 80 శాతం హాజరు పట్టిక లేకుంటే తరగతులు మారడానికి లేదా ఫైనల్ పరీక్షలకు అనుమతి లేకుండా కఠినంగా వ్యహరిండంచడం వల్ల తల్లిదండ్రులు పిల్లలును శ్రద్ధ తో పాఠశాలకు పంపుతారన్నారు. ప్రభుత్వం పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నిర్వహించిన పరీక్ష మార్కులను ప్రోగ్రాస్ కార్డు ద్వారా వారి తల్లిదండ్రులకు తెలియజేయాలన్నారు. ప్రతి పాఠశాలలో ఉన్న విద్యర్థులకు 6తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు సమాజంలో ప్రజలు తప్పు చేస్తే ఎలాంటి శిక్షలు, చట్టాలు ఎన్ని సంవత్సరాలు జైలు పడుతుంది అన్ని విషయలు, లా అండ్ ఆర్డర్ గురించి, ప్రస్తుత సమాజంలో ఉన్న కులం, మతం పేరుతో వ్యక్తులు మధ్య వ్యత్యాసాలు చూడకుండా విద్యతో పాటు పాఠశాలలో బోధించవలసిన అవసరం చాలా ఉందన్నారు. ప్రభుత్వం పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు తమ పిల్లలకు ఎందుకు చేర్పించడం లేదన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య చెప్పడం లేదా అని ప్రశ్నించారు. తమ మీద తమ బోధన మీద నమ్మకం లేదా అన్నారు. ప్రైవేట్ యాజమాన్యం పాఠశాలల్లో పనిచేస్తున్న అధ్యాపకులు తమ పిల్లలను వారు అదే పాఠశాలలో చేర్పించడం గమనించవలసిన విషయం అన్నారు.

అధ్యాపకులు ఉద్యోగం సాధించే విషయంలో కష్టపడుతున్నారు తప్ప, విద్య భోదించే విషయంలో ఎలాంటి కష్టం పడడం లేదని అర్థం అవుతోందన్నారు. ప్రభుత్వ అధ్యాపకులు ప్రైవేటు యాజమాన్యం విద్యను ప్రోత్సాహస్తే, సామాన్యలు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో ఎలా చేర్పిస్తారన్నారు. ప్రతి సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలో సగటు విద్యార్థుల సంఖ్య తగ్గడానికి గల లోపాలను గుర్తించి ప్రభుత్వలు చర్యలు తీసుకోవాలన్నారు.


డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకుడు పెద్దిరాజు



ఆర్డీవోకు వినతి పత్రం అందిస్తున్న విలేజ్ సర్వేయర్లు

# విలేజ్ సర్వేయర్ల సమస్యలు పరిష్కరించాలి

**ఆర్డీవోకు వినతిపత్రం..**
**సత్యసాయి జిల్లా కార్యవర్గం అధ్యక్షుడు కార్తీక్.**

**అగళి (తెలుగోడు), జనవరి 5 :** విలేజ్ సర్వేయర్ల సమస్యలు పరిష్కరించాలని సత్యసాయి జిల్లా కార్యవర్గం అధ్యక్షుడు కార్తీక్ కోరారు. ఈ మేరకు మడకశిర, పెనుగొండ డివిజన్ ఆర్డీవో ఆనంద్ కుమార్‌ను సోమవారం జిల్లా విలేజ్ సర్వేయర్ యూనియన్ తరపున మర్యాదపూర్వకంగా కలిశారు. రెవెన్యూ క్లినిక్ సదస్సులో విలేజ్ సర్వేయర్ల సమస్యలనై పత్రాన్ని ఆర్డీవోకు అందించారు. దీనికి ఆర్డీవో సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కార్తీక్ వెంట వెల్ఫేర్ కార్యదర్శి చేతన్, పృథ్వి,రవి, డివిజన్ లోని గ్రామ సర్వేయర్లు పాల్గొన్నారు.


ఆర్డీవోకు వినతి పత్రం అందిస్తున్న విలేజ్ సర్వేయర్లు

# మంత్రి నారా లోకేష్‌ను కలిసిన స్టార్ అథ్లెట్ జ్యోతి యర్రాజీ

***రూ.30.35 లక్షల ఆర్థిక సాయం అందజేత..***

**ఉండవల్లి (తెలుగోడు), జనవరి 5 :** ఇటీవల దక్షణ కొరియాలోని గుమి వేదికగా జరిగిన ఆసియా అథ్లెటిక్స్ చాంపియన్ షిప్ లో స్వర్ణ పతకం గెలిచిన విశాఖకు చెందిన స్టార్ అథ్లెట్, అర్జున అవార్డు గ్రహీత జ్యోతి యర్రాజీ కుటుంబ సభ్యులతో కలిసి ఉండవల్లి నివాసంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ను కలిశారు. ఆసియా అథ్లెటిక్స్ చాంపియన్ షిప్ లో మహిళల 100 మీటర్ల హర్డిల్స్ లో 12.96 సెకన్లలోనే లక్ష్యాన్ని చేరి సరికొత్త చాంఫియన్ షిప్ రికార్డు నెలకొల్పిన జ్యోతి యర్రాజీని ఈ సందర్భంగా మంత్రి లోకేష్ అభినందించారు. అంతర్జాతీయ వేదికపై భారత కీర్తిప్రతిష్టలను పెంచారని ప్రశంచారు. జ్యోతి యర్రాజీ కుటుంబ యోగ క్షమాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. వచ్చే ఒలంపిక్స్ లో మెడల్ సాధించడమే లక్ష్యంగా పెట్టుకోవాలని, ఇందుకు అన్ని విధాల తాము అండగా నిలుస్తామని ఈ సందర్భంగా మంత్రి హామీ ఇచ్చారు. కసి, పట్టుదలే వల్ల ఈ స్థాయికి వచ్చారని, భవిష్యత్ లో దేశం మొత్తం తన వెంట నిలుస్తుందని భరోసా ఇచ్చారు. వచ్చే ఏషియన్ గేమ్స్, కామన్ వెల్త్ గేమ్స్ సన్నద్ధత కోసం జ్యోతి యర్రాజీకి రూ.30.35 లక్షల ఆర్థిక సాయాన్ని మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు పాల్గొన్నారు.



# అర్జీలకు సకాలంలో పరిష్కారం చూపాలి

**అర్జీదారులతో కిటకిటలాడిన కొత్త కలెక్టరేట్..**
**కలెక్టరేట్ ప్రాంగణంలో అర్జీదారులకు తాగునీరు, నీడ సౌకర్యాలు..**
**281 అర్జీలు స్వీకరణ..**
**త్వరితగతిన పరిష్కారం..**
**అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్..**

**మదనపల్లె (తెలుగోడు), జనవరి 5 :** కొత్తగా ఏర్పాటైన అన్నమయ్య మదనపల్లె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని పీజీఆర్ఎస్ హాలులోసోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) నిర్వహించారు. జిల్లా ఏర్పడిన తర్వాత మొట్టమొదటిసారిగా నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) నిర్వహించగా జిల్లాలోని ఆయా మండలాల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్‌తో పాటు జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, మదనపల్లి సబ్ కలెక్టర్ చల్లాకళ్యాణి, జిల్లా రెవెన్యూ అధికారి మధుసూదన్ రావు, సర్వే ఏడి భరత్ కుమార్, ఆయా శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొని అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పీజిఆర్ఎస్ అర్జీలకు సకాలంలో, నాణ్యతతో పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పిజిఆర్ఎస్ అర్జీలకు సంబంధించి ఉన్నతాధికారులతో సమీక్ష చేస్తున్నారన్నారు. జిల్లా అధికారులు అర్జీలను సకాలంలో పరిష్కరించాలని, ఆయా శాఖల పరిధిలో పిజిఆర్ఎస్ గ్రీవెన్స్‌పై ఆడిట్ నిర్వహించాలన్నారు. అర్జీదారులతో నేరుగా మాట్లాడాలని, పెండింగ్ ఆడిట్ పూర్తి చేయాలన్నారు. జిల్లా అధికారులు వారి పరిధిలో ఎలాంటి పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు అర్జీలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. డివిజన్, నియోజకవర్గ, మండల స్థాయి ప్రత్యేక అధికారులు వారికి కేటాయించిన మండలాలను, గ్రామాలను పర్యటించి అక్కడి సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు కృషి చేయాలని తెలిపారు. అధికారులకు జిల్లా, మండల, గ్రామ స్థాయిలలో సమస్యలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. జిల్లాలోని ఆయా శాఖల అధికారులు వారికి కేటాయించిన లక్ష్యలను చేరుకునే విధంగా అధికారులు క్రమశిక్షణతో పని చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా ప్రజల నుండి 281అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. అన్నమయ్య మదనపల్లె జిల్లాలోని 25 మండలాల నుండి వచ్చిన అర్జీదారులకు.. కలెక్టరేట్‌లో త్రాగునీరు, నీడ సౌకర్యాలను కల్పించారు. ఎన్నో వ్యయ ప్రయాసలతో, సుదూర ప్రాంతాల నుంచి జిల్లా కేంద్రం మదనపల్లికి వచ్చిన అర్జీదారులకు జిల్లా కలెక్టర్ త్రాగునీరు, నీడ సౌకర్యాలను కల్పించారు. అర్జీదారులు ఈ సౌకర్యాలను వినియోగించుకొని ఆనందం వ్యక్తం చేశారు.


మదనపల్లె జిల్లా కేంద్రంలో మొదటిసారిగా ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ నిషాంత్‌కుమార్

**ప్రజల నుండి అందిన కొన్ని విజ్ఞప్తులు..**

బి.కొత్త కోటకు చెందిన పి.అమ్మజాన్ భర్త మహబూబ్ ఖాన్ గతంలో మరణించారు. తాను నిరుపేదనని ఏ ఆధారము లేదని జీవనం కష్టంగా ఉన్నదని వితంతు పెన్షన్ ఇప్పించాలని ~ జిల్లా కలెక్టర్‌కు విన్నవించుకున్నారు. మదనపల్లిలోని రంగారెడ్డి కాలనీకి చెందిన ఏ రెడ్డమ్మ భర్త నారాయణ ఆర్టీసీలో డ్రైవర్‌గా పనిచేస్తూ గుండెపోటుతో మరణించాడు. తనకు ఇద్దరు పిల్లలు ఉన్నారని, వారిని పోషించు కోవడం కష్టంగా ఉందని, తన కుమారుఉ హేమంత్ కుమార్‌కు ఉద్యోగం పెంచవలసిందిగా జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. పిటిఎం మండలం కందుకూరు గ్రామానికి చెందిన రైతులు ఎస్ సాబ్‌జాన్, ఈరప్ప, వెంకటరత్నం, వెంకటరమణ తదితరులు 2014లో హంద్రీనీవా కాలవ కోసం తమ భూములు తీసుకున్నారని ఇంతవరకు మాకు ఎలాంటి నష్టపరిహారం అందలేదని పలుమార్లు అధికారులకు అర్జీలను ఇచ్చినా ఫలితం లేక పోయిందని రైతులు కలెక్టర్ ఎదుట వాపోయారు. 2020 ఆగస్టు 25 మాకు బిల్లు పాస్ చేసారని అధికారులు చెప్తున్నారు. మాకు నష్టపరిహారం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌కు విన్నవించు కున్నారు. పిటీఎం మండలం కందుకూరు గ్రామం కు చెందిన పీ.కే సోమశేఖర్ మాకు సర్వేనెంబర్ 1132లో 5.46 సెంట్లు భూమి ని సాగు చేస్తూ జీవనం కొనసాగిస్తున్నామని గతంలో మేము భూమి కొనుగోలు చేసినప్పుడు దారి సమస్య లేదని ప్రస్తుతం అటువైపు భూములు ఉన్న స్వరూప్ రాజ్, జగదీష్, మహబూబ్ పీర్ తదితర వారందరికీ దారి సమస్య ఉందని తమరు ఈ విషయమై దాని సమస్య లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ కు విన్నవించు కున్నారు. అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్‌కు వివిధ రకాల అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా, మండల స్థాయి అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




అర్జీలు స్వీకరిస్తున్న జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, కిటకిటలాడిన కొత్త కలెక్టరేట్ కార్యాలయం

# త్యాగంతో కూడుకున్నదే నిజమైన సేవ

**మాజీ మంత్రి టీజీ వెంకటేష్ ..**

**ఆదోని (తెలుగోడు), జనవరి 5 :** సేవ చేయడం అనేది సామాన్యమైన విషయం కాదని, అది త్యాగంతో కూడుకున్నదని మాజీ మంత్రి టీజీ వెంకటేష్ అన్నారు. డాక్టర్ అరుణ్ కుందవరం కౌన్సిల్ ఆఫ్ ఆల్టర్నేటివ్ సిస్టమ్ ఆఫ్ మెడిసిన్స్ ఢిల్లీ వారి నుంచి హానరరీ డాక్టరేట్ ఇన్ ఇంటిగ్రేటెడ్ మెడిసిన్ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా కర్నూలు కలెక్టర్ కార్యాలయం రెవెన్యూ భవన్‌లో సోమవారం జరిగిన అభినందన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీజీ వెంకటేష్ హాజరయ్యారు. ముఖ్య అతిథులుగా గుంటూరు సిఎన్సిటివర్సిటీ ప్రెసిడెంట్ డాక్టర్ ఏ జె సి శోభన్ బాబు, జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు సురేందర్, ఎస్టీ బీసీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి సునీత రోజ్ , గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ చక్రవర్తి, లిటిల్ ఫ్లాక్ ట్రస్ట్ ఫౌండర్ , డైరెక్టర్ జిబి ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు . ఈ కార్యక్రమాన్ని టీజీ వెంకటేష్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు . అనంతరం ఆయన మాట్లాడుతూ అవార్డు గ్రహీత డాక్టర్ అరుణ్ కుందవరం ఎంతోకాలంగా తనకు పరిచయం అన్నారు. తన తల్లికి అనారోగ్యంగా ఉన్నప్పుడు అరుణ్ వైద్యం చేశారన్నారు. డాక్టర్ అరుణ్ కుందవరం సంపాదన కన్నా సేవా గుణాన్ని అలవరచుకున్న వ్యక్తి అని కొనియాడారు. స్వార్థం లేకుండా ఫలితం ఆశించకుండా నిస్వార్థంగా చేసేది నిజమైన సేవ అని తెలియజేశారు. ఆయనను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ తమ సంపాదనలో కొంతవరకైనా ఇతరులకు సహాయ పడాలనే ఆలోచనతో ముందుకు వెళ్లాలన్నారు. మన పొరుగు వారికి ఎప్పుడైతే మనం సహాయం చేస్తామో అప్పుడే దేశం బాగుపడుతుందన్నారు. చాలామంది పొరుగు వారికి సహాయం చేయరు కానీ దేశం గురించి దేశ సేవ గురించి మాట్లాడటం ఇది ఎంత మాత్రమూ సరైనది కాదు అని తెలిపారు .

డాక్టర్ అరుణ్ కుందవరం తన పరిశోధనలకు గాను ఢిల్లీలో అందుకున్న ఈ అవార్డును తన ప్రాంతంలో తన సొంత ప్రజల మధ్యలో తన కుటుంబయ సభ్యులతో కలిసి అందుకోవాలని ఆశించడం చాలా గొప్ప విషయం అన్నారు ఇలాంటి అరుదైన అవార్డును కైవసం చేసుకున్న డాక్టర్ అరుణ్ కుందవరం మన కర్నూలు పట్టణ నివాసి అవడం మన ప్రాంతానికి ఎంతో గర్వకారణం అని తెలియజేశారు భవిష్యత్తులో డాక్టర్ అరుణ్ తన సేవలను మరింత విస్తృత పరచాలన్నారు.

డాక్టర్ అరుణ్ కుందవరం మాట్లాడుతూ ఆలోపతి ఆయుర్వేదం హెూమియో గురించి చాలామందికి సరైన అవగాహన లేదని అన్నారు. ఏ మెడిసిన్‌ను తక్కువగా చూడకూడదని అవసరాన్ని బట్టి ఉపయోగించాలని తెలిపారు అత్యవసర పరిస్థితులలో ఆలోపత్తి మాత్రమే పని చేస్తుందని అన్నారు జబ్బును బట్టి మనం వైద్యం చేయించుకోవాలన్నారు. హెూమియోపతిలో ఎలాంటి దుష్పరిణామాలు ఉండవు అని తెలిపారు . ఎలాంటి ఆపరేషన్లు సర్జరీలు లేకుండా పూర్తిగా నయం చేయడం హెూమియోపతిలో జరుగుతుందన్నారు . ఇంటిగ్రిటీ మెడిసిన్ పరిశోధనలకు గాను తనకు ఈ అవార్డు వచ్చిందని ఢిల్లీలో ఈ అవార్డు అందుకోవడం జరిగింది కానీ తన ప్రాంతంలో తన సొంత ప్రజల మధ్యలో కుటుంబ సభ్యుల సమక్షంలో మరి ముఖ్యంగా టీజీ వెంకటేష్ చేతుల మీదుగా అవార్డు అందుకోవాలని ఆశించినట్లుగా తెలియజేశారు . టీజీ వెంకటేష్ తనకు రోల్ మోడల్ అని, తాను ఆయనకు పెద్ద అభిమానిని అని అన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి టీజీ వెంకటేష్

శోభన్ బాబు మాట్లాడుతూ డాక్టర్ అరుణ్ చక్కటి హెూమియో మందులు పంపిణీ చేస్తున్నారని ఆయన కన్న తల్లిదండ్రులు ఎంతో అదృష్టవంతులని కొనియాడారు . ఎస్ టి బి సి కళాశాల ప్రిన్సిపాల్ సునీత రోజ్ డాక్టర్ అందుకున్న నేషనల్ మరియు ఇంటర్నేషనల్ అవార్డుల గురించి డాక్టర్ రచించిన పుస్తకాలను గురించి పరిచయం చేశారు. లిటిల్ ఫ్లోక్ ట్రస్ట్ సెక్రటరీ నీలిమ మాట్లాడుతూ డాక్టర్ అరుణ్ పేదల పట్ల ఎంతో జాలి ప్రేమ ఉన్నాయని నిస్వార్థంగా పేదలకు సేవ చేసే గొప్ప మనసు గలవాడని కొనియాడారు . గతంలో చాలా ప్రాంతాల్లో పోలీస్ డిపార్ట్మెంట్ వారికి పారిశుద్ధ్య కార్మికులకు హెచ్ఐవి వ్యాధితో బాధపడుతున్న పిల్లలకు, వృద్ధులు, అనాధలకు ఆయన ఉచితంగా హెూమియో మందులు పంపిణీ చేయడం జరిగిందనితెలిపారు

ఈ సందర్భంగా 18 సీజనల్ వ్యాధులు రాకుండా నివారణగా ఉచిత హెూమియో మందులు పంపిణీ చేశారు.






అవార్డు అందుకుంటున్న డాక్టర్ అరుణ్ కుందవరం , హెూమియో మందులు పంపిణీ చేస్తున్న దృశ్యం

# మాల మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శిగా తక్కల సురేష్ ఏకగ్రీవ ఎంపిక

**యాడికి (తెలుగోడు) జనవరి 5 :** మాల మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శిగా తక్కల సురేష్ ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. యాడికి మండలంలో తక్కల.సురేష్ మాల మహానాడు అధ్యక్షులుగా 20 సంవత్సరాల నుండి సంఘం అభివృద్ధికి సేవలు చేసినందుకు గుర్తించి గుంటూరుతో జరిగిన సమావేశంలో తర్కల సురేష్ అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ సంఘం అభివృద్ధి కి ఆహర్నిషలు పాటుపడుతానన్నారు. జిల్లాలోని మాలల అభివృద్ధి, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎఅన్నారు. మాలల శ్మశానవాటిక చిన్నగా ఉండడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయని, అధికారుల దృష్టికి ఈ సమస్యను తీసుకువెళ్లి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు చిన్న నాగప్ప. రాష్ట్ర అధ్యక్షులు చిన్న వెంకటేశు లు.అగ్గిరాముడు రామంజనేయులు విజయ్ కుమార్. ఓబయ్య, బాలన్న, మునిస్వామి, చంద్ర మోహన్. ప్రసాద్, అతితరులు పాల్గొన్నారు.



# బార్ కౌన్సిల్ ఎన్నికల్లో ఆలూరు రామిరెడ్డి నామినేషన్ దాఖలు

అనంతపురం రూరల్ **(తెలుగోడు), జనవరి 5 :** రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికల నేపథ్యంలో, సీనియర్ న్యాయవాది, ప్రస్తుత బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సభ్యులు, ఆలూరు రామిరెడ్డి గారు ఈ రోజు ఏపీ బార్ కౌన్సిల్ కార్యదర్శి శ్రీమతి పద్మలత గారి వద్ద, తన నామినేషన్ పత్రాన్ని అధికారికంగా దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆలూరు రామిరెడ్డి నామినేషన్‌కు మద్దతుగా అనంతపురం న్యాయవాదులు జి. నరసింహులు యాదవ్, రాచమల్లు హరినాథ్ రెడ్డి, ఉమాపతి, జూటూరు సుధాకర్ రెడ్డి, రాజశేఖర్ యాదవ్, జి. లక్ష్మనారాయణ రెడ్డి, నరసింహా రెడ్డి, జి నాగరాజబాబు, శ్రీనివాస రెడ్డి, గౌని నాగన్న, పి. చెన్నా రెడ్డి, విద్యాపతి, నారప రెడ్డి ,హైకోర్టు న్యాయవాదులు అశ్వర్థనారాయణ, కరిబసయ్య, మధుకర్ రెడ్డి, భరత్ కుమార్ రెడ్డి తదితరులు మద్దతు ప్రకటించారు.



# లోఓల్టేజీ సమస్య లేకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా

**మంత్రివర్యులు గొట్టిపాటి రవికుమార్..**

మచిలీపట్నం **(తెలుగోడు), జనవరి 5 :** రాష్ట్రంలో లోఓల్టేజీ సమస్య లేకుండా నాణ్యమైన విద్యుత్తును పెద్ద ఎత్తున అందించేందుకు, రైతులకు ఉదయం పూటనే సౌర శక్తితో 9 గంటల విద్యుత్తును సరఫరా చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర ఇంధన శాఖ మంత్రివర్యులు గొట్టిపాటి రవికుమార్ వెల్లడించారు సోమవారం ఉదయం నియోజకవర్గ కేంద్రమైన గన్నవరంలో గన్నవరం విమానాశ్రయ పరిధిలో ఏపీ ట్రాన్స్కో నిధులతో నిధులు 30.65 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించిన 132/33_.వి విద్యుత్ ఉప కేంద్రాన్ని రాష్ట్ర మంత్రివర్యులు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే విజయనంద్ , ప్రభుత్వ విప్ గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు, సి పి డిసి ఎల్. సి ఎం డి పుల్లారెడ్డి, ఏపీ ట్రాన్స్కో జే యం డి సూర్య సాయి ప్రవీణ్ చంద్, కృష్ణాజిల్లా సంయుక్త కలెక్టర్ ఎం నవీన్ లతో కలిసి శిలాఫలకం ఆవిష్కరించి ప్రారంభించారు.

అనంతరం ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు కంట్రోల్ గదిని ప్రారంభించారు. తదుపరి మంత్రివర్యులు స్విచ్ ఆన్ చేసి సబ్ స్టేషన్కు విద్యుత్ సరఫరా జరిగేలా చేశారు. తదనంతరం మంత్రివర్యులు కంట్రోల్ విభాగంతో పాటు ఆక్సిలరీ, కమ్యూనికేషన్ గదులు పరిశీలించారు. తదుపరి విద్యుత్ ఉపకేంద్రం ప్రాంగణంలో మంత్రివర్యులతోపాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ప్రభుత్వ విప్, సిఎండి, జెఎండి, సంయుక్త కలెక్టర్ మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం విద్యుత్ శాఖ రూపొందించిన డైరీలను క్యాలెండర్లను మంత్రి ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా మంత్రివర్యులు మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ఈ విద్యుత్ సబ్ష్టేషన్ ఉపగేంద్రం ఏర్పాటుతో చుట్టుపక్కల ఉన్న రైతులకు, విమానాశ్రయానికి లో వోల్టేజ్ సమస్య తీరుతుందన్నారు.


ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రజలపై ఎలాంటి విద్యుత్ చార్జీల వారము మోకకుండా , రాష్ట్రంలో ఎక్కడా కూడా లో వోల్టేజ్ సమస్య లేకుండా విద్యుత్ ఉపకేంద్రాలు, విద్యుత్ లైన్లు పెద్ద ఎత్తున నిర్మించే దిశగా పనిచేస్తున్నామన్నారు. ఇదివరకు లైన్ లాస్ 16 నుంచి 18 శాతం ఉండేదని దాన్ని నేడు 11 శాతానికి తగ్గించామన్నారు. రానున్న రోజుల్లో ఇంకా తగ్గించేందుకు కృషి చేస్తామన్నారు

ప్రభుత్వం ఎటువంటి పరిస్థితుల్లోనూ విద్యుత్ చార్జీలు పెంచదంటూ ప్రజలపై భారం మోపే పరిస్థితి లేదని స్పష్టం చేశారు. కొత్తగా విమానాశ్రయాలు వ్యాపార సంస్థలు నిర్మాణం జరుగుతున్నందున రోజురోజుకు విద్యుత్ వినియోగం పెరుగుతోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేసిందని 75 వేల వ్యవసాయ బోర్లకు విద్యుత్ కనెక్షన్లు ఇచ్చామన్నారు.



# స్విమ్మింగ్ షూట్ కోస నీళ్లలోనే

రాజాసాబ్ సినిమాపై మాళవికా మోహనన్
సినీ ప్రియులకు పెద్ద పండగ సంక్రాంతి ఈ యేడాది 'ది రాజాసాబ్'తో మొదలుకానుంది. మారుతి దర్శకత్వంలో ప్రభాస్ హీరోగా తెరకెక్కిన ఈ సినిమా సంక్రాంతి కానుకగా జనవరి 9న విడుదల కానుంది. ఇప్పటికే పాటలు, ప్రచార చిత్రాలు ఆసక్తిని రెట్టింపు చేయగా తాజాగా మాళవికా మోహనన్ కొన్ని విషయాలు పంచుకున్నారు. 'నటీనటుల మధ్య సన్నివేశాలు బాగా రావాలంటే కెమిస్ట్రీ ముఖ్యం. ఈ చిత్రంలో ప్రభాస్‌కు, నాకు మధ్య చాలా సన్నివేశాలు ఉన్నాయి. ఇందులో నాది నిడివి ఎక్కువ ఉన్న పాత్ర. నా సోలో సీన్ ఒకదాన్ని మూడు రోజులు పెద్ద స్విమ్మింగ్‌పూల్‌లో షూట్ చేశారు. ఆ మూడు రోజులు దాదాపు రోజుకు 10 గంటలు నీళ్లలోనే ఉండాల్సి వచ్చింది. నామీద మొసలి దాడి చేస్తున్నట్లు నటించాల్సిన సీన్. ఒకవైపు చలికి చర్మం మొత్తం మొద్దుబారిపోతున్న ఫీలింగ్ కలిగేది. అదే సమయంలో మొసలి దాడి చేస్తున్నట్లు ఎక్స్‌ప్రెషన్స్ పెట్టాలన్నారు. ఆ నీళ్లు కూడా దారుణంగా ఉన్నాయి. అందరూ అందులోకి దిగి షూట్ చేస్తున్నారు. పెయింట్, కెమికల్స్, వాడిపారేసిన వస్తువులు అన్నీ అందులో ఉన్నాయి. ఆ నీటిలోనే 3 రోజులు షూట్ చేశాం. అదొక వింత అనుభవం' అని మాళవికా మోహనన్ అన్నారు. ఇకపోతే హారర్ ఫాంటసీ కామెడీ చిత్రంగా 'రాజాసాబ్' రానుంది. ఇండియన్ స్క్రీన్‌పై ఇప్పటివరకూ ఇలాంటి కథ రాలేదని దర్శకుడు మారుతి తెలిపారు. 15 ఏళ్ల తర్వాత ఆడియన్స్ వింటేజ్ ప్రభాస్‌ను చూస్తారని చెప్పారు. ఇందులో ప్రభాస్ సరసన నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిద్ది కుమార్ కనిపించనున్నారు. సంజయ్‌దత్, బొమన్ ఇరాని, జరీనా వహాబ్ తదితరులు కీలక పాత్రలు పోషించారు.



## విదేశాల్లో ద రాజాసాబ్ మేనియా

విడుదలకు ముందే భారీగా టిక్కెట్ల అమ్మకాలు
ప్రభాస్ హీరోగా,దర్శకుడు మారుతి దర్శకత్వంలో తెరకెక్కిన భారీ చిత్రం 'ది రాజాసాబ్' ఇప్పటికే బాక్సాఫీస్ వద్ద సంచలనాలకి సంబంధించిన సంకేతాలు ఇస్తోంది. సంక్రాంతి కానుకగా జనవరి 9న ప్రపంచవ్యాప్తంగా విడుదలకు సిద్ధమవుతున్న ఈ మూవీకి విదేశీ మార్కెట్లలో అడ్వాన్స్ బుకింగ్‌లు బలంగా ప్రారంభమయ్యాయి. ప్రభాస్ క్రేజ్‌కు మరోసారి నిదర్శనంగా, ఉత్తర అమెరికాలో ఇప్పటివరకు 17,500కు పైగా టిక్కెట్లు అమ్ముడయ్యాయి. అలాగే యూకే మార్కెట్‌లో కూడా 17,500కు పైగా ప్రీ-సేల్స్ నమోదు కావడం విశేషం. 2026 జనవరి 8న ప్రారంభమయ్యే ప్రీమియర్ షోలకే ఇంత భారీ స్పందన రావడం, సినిమా ఓవర్సీస్‌లో బలమైన ఓపెనింగ్ రాబోతుందనే సంకేతాలను ఇస్తోంది. దర్శకుడు మారుతి ఈ సినిమాను దాదాపు మూడేళ్ల పాటు శ్రమించి తెరకెక్కించినట్టు సమాచారం.




## మన శంకర్‌ప్రసాద్‌గారు ట్రైలర్ విడుదల




చిరంజీవి హీరోగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'మన శంకరవరప్రసాద్ గారు'. జనవరి 12న ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమైంది. తాజాగా దీని ట్రైలర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో దర్శకుడు మాట్లాడుతూ.. మొదట ఈ ట్రైలర్‌ను రామ్ చరణ్ చూశారని.. చూడగానే అద్భుతంగా ఉందని ప్రశంసించారని చెప్పారు. వెంకటేశ్ అతిథి పాత్రలో కనిపించనున్న ఈ సినిమాలో చిరు సరసన నయనతార అలరించనున్నారు. అనిల్ రావిపూడి దర్శకత్వంలో రూపొందుతున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ 'మన శంకరవరప్రసాద్‌గారు'. వెంకటేశ్ కీలక పాత్ర పోషిస్తున్నారు. సంక్రాంతి కానుకగా జనవరి 12న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా ఆదివారం తిరుపతిలో నిర్వహించిన కార్యక్రమంలో చిత్ర ట్రైలర్‌ను విడుదల చేశారు. అనిల్ రావిపూడి మార్క్ కామెడీ టచ్‌తో పాటు, చిరు అభిమానులు మెచ్చేలా యాక్షన్ హంగులను సినిమాకు జోడించినట్లు ప్రచార చిత్రం చూస్తే అర్థమవుతోంది÷న్ స్క్రీన్స్, గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థలపై సాహు గారపాటి, సుస్మిత కొణిదెల సంయుక్తంగా నిర్మించిన చిత్రమిది. భీమ్స్ సిసిరోలియో అందించిన పాటలు ఇప్పటికే అలరిస్తున్నాయి.



## ఎన్టీఆర్ లెవల్‌కు తగ్గట్లుగా ప్రశాంత్ నీల్ ప్లాన్

జూనియర్ ఎన్టీఆర్ ప్రస్తుతం కన్నడ స్టార్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో నటిస్తున్న విషయం తెలిసిందే. 'కేజీఎఫ్', 'సలార్' వంటి బ్లాక్‌బస్టర్ల తర్వాత ప్రశాంత్ నీల్.. ఎన్టీఆర్ హీరోగా సినిమా చేస్తున్నాడు అనగానే అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. అందుకే ఈ మూవీకి సంబంధించిన చిన్న అప్‌డేట్ బయటకు వచ్చినా క్షణాల్లోనే వైరల్ అవుతోంది. ఈ సినిమాను పూర్తిగా ఇంటర్నేషనల్ లెవల్లో తెరకెక్కించాలని ప్రశాంత్ నీల్ గట్టిగా నిర్ణయించుకున్నారట. తన అభిమాన నటుడు అయిన ఎన్టీఆర్‌కు కెరీర్‌లో మరిచిపోలేని బ్లాక్‌బస్టర్ ఇవ్వాలనే లక్ష్యంతో ఆయన ఎక్కడా క్వాలిటీ విషయంలో కాంప్రమైజ్ కావడం లేదని ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. చిన్న చిన్న డిటైలింగ్ వరకు కూడా పర్ఫెక్షన్ కావాలనే ఆలోచనతో ప్రతి సీన్‌ను తెరకెక్కిస్తున్నారట. ఈ చిత్రాన్ని నిర్మిస్తున్న మైత్రి మూవీ మేకర్స్ సంస్థ కూడా దీనిని అత్యంత ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్‌గా తీసుకుంది. ఇటీవల నిర్మాత రవి చేసిన కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ కావడం కూడా ఈ సినిమాపై క్రేజ్ ఏ స్థాయిలో ఉందో చెప్పే ఉదాహరణగా మారింది. ఇటీవల హైదరాబాద్‌లో వేసిన భారీ సెట్‌లో ఈ సినిమా కొత్త షెడ్యూల్ మొదలైంది. ఈ షెడ్యూల్‌లో ప్రధాన పాత్రల మధ్య కీలకమైన సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారట. అంతేకాదు, ఎన్టీఆర్‌తో ఒక పవర్‌ఫుల్ యాక్షన్ సీక్వెన్స్‌ను కూడా ఈ షెడ్యూల్‌లోనే తెరకెక్కించనున్నట్లు సమాచారం. హైదరాబాద్ షెడ్యూల్ పూర్తయ్యాక ఎన్టీఆర్ మరోసారి విదేశాలకు వెళ్లనున్నారని తెలుస్తోంది. అక్కడ జరిగే షెడ్యూల్‌తో సినిమా టాకీ పార్ట్ దాదాపుగా పూర్తవుతుందని టాక్. గ్రాండ్ స్కేల్‌లో, భారీ యాక్షన్ ఎపిసోడ్‌లతో ఈ మూవీని ప్రేక్షకులకు ఓ విజువల్ ఫీస్ట్‌లా అందించేందుకు టీమ్ ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే ఈ సినిమాకు 'డ్రాగన్' అనే టైటిల్‌ను ఫిక్స్ చేయనున్నారని వార్తలు వినిపిస్తున్నాయి. ఇంటర్నేషనల్ లెవల్లో సెట్ అయ్యే కథకు ఈ టైటిల్ పర్ఫెక్ట్‌గా ఉంటుందని మేకర్స్ భావిస్తున్నారట. అధికారిక ప్రకటన మాత్రం ఇంకా రావాల్సి ఉంది. ప్రశాంత్ నీల్ గత సినిమాల్లో హీరో ఎలివేషన్స్, మాస్ యాక్షన్‌కు పెద్ద పీట వేసిన విషయం తెలిసిందే.

## అట్లీతో ముగింపు దశలో బన్నీ మూవీ

లోకేశ్ కనగరాజ్‌తో మరో మూవీకి బన్నీ ప్లాన్
టాలీవుడ్ స్టార్ హీరో అల్లు అర్జున్ ప్రస్తుతం దర్శకుడు అట్లీతో చేస్తున్న భారీ సైన్స్ ఫిక్షన్ ప్రాజెక్ట్‌తో దేశవ్యాప్తంగా వార్తల్లో నిలుస్తున్నారు. భారీ బడ్జెట్, అంతర్జాతీయ స్థాయి విజువల్స్, హాలీవుడ్ టెక్నాలజీతో రూపొందుతున్న ఈ సినిమా ఇప్పటికే సగానికి పైగా షూటింగ్ పూర్తి చేసుకుంది. ఈ ఏడాది దసరా కానుకగా సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలనే లక్ష్యంతో మేకర్స్ వేగంగా పనులు పూర్తి చేస్తున్నారు. బన్నీ మాస్ ఇమేజ్‌ను పూర్తిగా కొత్త కోణంలో చూపించబోతున్న ఈ కథ, అట్లీ మార్క్ ఎమోషన్‌తో పాటు గ్రాండ్ యాక్షన్‌ను కలబోస్తుందని టాక్ వినిపిస్తోంది. ఈ సినిమా పూర్తయ్యాక అల్లు అర్జున్ తదుపరి అడుగు ఏమిటన్నదే ఇప్పుడు ఇండస్ట్రీలో ప్రధాన చర్చగా మారింది. తాజా సమాచారం ప్రకారం, యూత్‌కి, మాస్‌కి కనెక్ట్ అయ్యే రియలిస్టిక్ గ్యాంగ్‌స్టర్ కథలతో గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు లోకేశ్ కనగరాజ్‌తో బన్నీ సినిమా దాదాపు ఫిక్స్ అయినట్లు తెలుస్తోంది. అట్లీ మూవీ షూటింగ్ ఆగస్టు నాటికి ముగిస్తే, ఆ వెంటనే లోకేశ్ ప్రాజెక్ట్‌పై బన్నీ ఫోకస్ పెడతారని ప్రచారం జరుగుతోంది. ఈ సినిమాను ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మించే అవకాశాలున్నాయని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఇదిలా ఉండగా, అట్లీ?అల్లు అర్జున్ సినిమా డిజిటల్ హక్కులపై కూడా భారీ చర్చ నడుస్తోంది. ఈ చిత్ర ఓటీటీ రైట్స్ కోసం ప్రముఖ డిజిటల్ దిగ్గజం నెట్‌ఫ్లిక్స్ భారీ ఆఫర్ పెట్టినట్లు సమాచారం. ఈ డీల్ విలువ వందల కోట్లలో ఉండొచ్చన్న ప్రచారం ఇండస్ట్రీని ఆశ్చర్యానికి గురి చేస్తోంది. రిలీజ్‌కు ముందే ఇలాంటి రేంజ్ బిజినెస్ జరగడం బన్నీ మార్కెట్ స్టామినాకు నిదర్శనంగా చెప్పుకుంటున్నారు.మరోవైపు, తన తాజా చిత్రం 'కూలీ'పై వచ్చిన విమర్శలపై దర్శకుడు లోకేశ్ కనగరాజ్ ఇటీవల స్పందించారు. ప్రేక్షకుల నుంచి వచ్చిన ఫీడ్‌బ్యాక్‌ను సీరియస్‌గా తీసుకున్నానని, ఎక్కడ తడబడ్డామో విశ్లేషించుకున్నానని తెలిపారు. తదుపరి సినిమాల్లో మరింత బలమైన కంటెంట్‌తో ముందుకు వస్తానని స్పష్టం చేశారు. దీంతో అల్లు అర్జున్‌తో ఆయన చేయబోయే సినిమా మరింత పవర్‌ఫుల్‌గా ఉండబోతోందన్న అంచనాలు మరింత పెరిగాయి. మొత్తానికి అట్లీతో ఒక గ్రాండ్ సైన్స్ ఫిక్షన్ విజన్, లోకేశ్ కనగరాజ్‌తో ఒక రఫ్ అండ్ రియల్ ప్రాజెక్ట్ ఈ రెండు కాంబినేషన్లతో అల్లు అర్జున్ పాన్ ఇండియా స్థాయిలో మరోసారి సత్తా చాటేందుకు సిద్ధమవుతున్నారని సినీ వర్గాలు విశ్లేషిస్తున్నాయి



Publisher and Owned by S.BABAJAN, Main Road, Nallamada, ANANTHAPUR, Andhrapradesh-515501. Printed At SUNDAY PRINTING PRESS, SVN Coliny, Gunturu... EDITOR- B.SHANKAR PRASAAD .. PRGI No- APTEL/25/A2739, Cell- 9963496956, 7382712780.